307154

వినోదానికి కథలు, సీరియల్స్
విజ్ఞానానికి వివిధ శీర్షికలతో
రంగుల బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింప చేసే....
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 246 — సదయం * — హైదరాబాదు శుక్రవారం 7-12-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు (విజయవాడ్వారా వర్తాక్షి 25 పైసలు అదనం)

సిందబాద్ సాహసయాత్రలు
చిత్రవిచిత్రమైన అనుభవాలు
ఏమా అనుభవాలు? ఏమా సాహసయాత్ర?
వెంటనే కొని చదవండి..
కూలల మనోరంజని బాలరంజని

12మందికాల్చివేతకు 'పీపుల్స్‌వార్' నిరసన

12నతెలంగాణా బంద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 6: వరంగల్ జిల్లా నర్మెట్టలో పన్నెండుగురు నక్సలైట్ సానుభూతిపరులను పోలీసులు కాల్చివేసినందుకు నిరసనగా ఈనెల 12న పీపుల్స్‌వార్ గ్రూప్ తెలంగాణా బంద్‌కు పిలుపునిచ్చింది. కాల్పులు జరిపిన పోలీసులను కఠినంగా శిక్షించాలని పీపుల్స్‌వార్‌గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

పీపుల్స్‌వార్‌గ్రూప్ రాష్ట్రకమిటీ కార్యదర్శి గణపతి. ఈమేరకు ఇవాళ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసి, రైల్వేశాఖాధికారులు విజ్ఞతతో వ్యవహరించి 12వ తేదినాడు సర్వీసులను రద్దు చేయాలనీ, లేకపోతే ఎదురయ్యే పరిణామాలకు ఆయా శాఖాధికారులే బాధ్యులవాల్సివస్తుందని గణపతి హెచ్చరించారు. నర్మెట్ట కాల్పులకు నిరసనగా తాము తలపెట్టిన బంద్‌ను బల ప్రయోగం ద్వారా విఫలం చేయబూనితే, ముందు జాగ్రత్త చర్యలక్రింద జరెస్టులకు పూనుకుంటే కూడా తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి పదవి చేపట్టిననాటి నుండి జూటాకపు ఎన్‌కౌంటర్లను ఆపుతానంటూ, ప్రజాస్వామ్యహక్కులను పరిరక్షిస్తానంటూ చెన్నారెడ్డి ప్రజలను మోసగించారని ఆయన విమర్శించారు. మోసపూరిత ప్రకటనలు ఒకవైపు చేస్తూనే ఇంకోవైపు నుంచి చెన్నారెడ్డి పోలీసుల భుజం తడుతూ మదనపల్లి, తిప్పాపూర్, నెల్లుట్ల, అనంతపూర్‌లలో జూటాకపు ఎన్‌కౌంటర్ల పేరిట పదిమందిని కాల్చి చంపించారని ఆయన పేర్కొన్నారు. కరెంట్‌కోతకు వ్యతిరేకంగా రాస్తారోకో చేస్తున్న రైతాంగంపై కాల్పులు జరిపి నిజామాబాద్ జిల్లా పడ్కల్ గ్రామంలో ఇద్దరిని పొట్టన పెట్టుకున్నారని, బహిరంగసభలో అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి ప్రజలను సభలకు రాకుండే పేలసంఖ్యలో పోలీసులను దింపి అరెస్టులు, లారీ చార్జీలు జరిపించారని శ్రీ గణపతి పేర్కొన్నారు. కల్లోలిత ప్రాంతాల చట్టాన్ని ఎత్తివేసినట్లు ప్రకటించి తెలంగాణాను పోలీసు శిబిరంగా మార్చివేసిన ఘనత శ్రీ చెన్నారెడ్డిదేనని, తెలంగాణా జిల్లాలలో ఘోస్సాయములకు వ్యతిరేకంగా, సారానిషేధం కోసం, గిట్టుబాటుధరలకోసం, రిజర్వేషన్లకోసం, పోరాడుతున్న పేదవర్గాల ప్రజలపై దాడులుచేసి, ప్రజలను చిత్రహింసలపాలు చేస్తున్న ఘనతకూడ ఆయనదే దక్కుతుందని శ్రీ గణపతి తెలిపారు.

చెన్నారెడ్డి కొనసాగిస్తున్న నిర్బంధకాండలో భాగంగానే వరంగల్ జిల్లా రాడికల్ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ కళ్యాణం చంద్రమౌళిని అరెస్ట్ చేయడం జరిగిందని, అరెస్టయిన శ్రీ చంద్రమౌళి విడుదలకు శాంతియుతంగా ధర్నా చేస్తున్న 5 వేల మంది ప్రజలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 12 మందిని పొట్టనపెట్టుకుని 20 మందిని తీవ్రంగా గాయపరిచారని ఆయన వివరించారు. తమ పాలిస్తున్న వర్గాలను సమర్థించుకునేందుకు ప్రజలపోలీసులపై కాల్పులు జరిపారని కట్టుకథలు ప్రచారం చేసే యత్నంలో ప్రస్తుతం ప్రభుత్వ యంత్రాంగం తలమునకలైవుందని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రజలచేతుల్లో నిజంగానే ఆయుధాలు వుండివుంటే ఒక్క పోలీసుకూడా బతికి బయటపడివుండేవాడుకాదని, ఆత్మరక్షణకోసం కాల్పులు జరిపామని పోలీసులు చెప్పే కాకమ్మ కథలను నమ్మే దుస్థితిలో ప్రజలులేరని ఆయన అన్నారు.

ప్రజల సంఘటిత శక్తిని విచ్ఛిన్నం చేయడానికి చెన్నారెడ్డి ప్రభుత్వం పూనుకున్నదని చెప్పడానికి నర్మెట్ట మారణకాండే ప్రబలనిదర్శనమని శ్రీ గణపతి పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి సంఘటితమవుతున్న ప్రజలను అణచివేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న హింసాత్మక కార్యకలాపాలకు ప్రతిగా సంభవించే పరిణామాలకుకూడా ప్రభుత్వమే జవాబుదారీ కావలసివస్తుందని ఆయన అన్నారు.

నర్మెట్ట పోలీసుకాల్పులను నిరసనగా 12న తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయవలసిందిగా ఆయన ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. శాంతియుతంగా జరుగతలచిన బంద్‌ను బలప్రయోగంతో విఫలం చేసేందుకు ప్రయత్నిస్తే సహించేదేలేదని ఆయన పోలీసులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రామమూర్తికి బెదిరింపు

మద్రాసు, డిసెంబర్ 6: తమిళనాడు కాంగ్రెస్(ఐ) కమిటీ అధ్యక్షుడు శ్రీ వరుపాడి కె.రామమూర్తికి ఎల్.టి. టి.ఇ. నుంచి బెదిరింపు లేఖ వచ్చింది.

ఎల్.టి.టి.ఇ.కి వ్యతిరేకంగా తన వైఖరికి మార్చుకోకపోతే చంపేస్తామని బెదిరిస్తూ తమిళంలో రాసిన ఒక లేఖ తనకు అందినట్లు శ్రీ రామమూర్తి తెలిపారు. ఈ లేఖకు సంబంధించి వెంటనే తగినచర్య తీసుకోవాలని కాంగ్రెస్(ఐ) ప్రధానకార్యదర్శి ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ లేఖ ప్రతిని ప్రధానికి పంపించినట్లు ఆయన తెలిపారు.

స్థానిక పోలీసులు శ్రీరామమూర్తి నివాసం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎల్.టి.టి.ఇ. గురించి సమాచారం అందిస్తున్న పార్టీకార్యకర్త పరశురామన్‌నుకూడా 10 రోజులలోగా అంత మొందిస్తామని లేఖలో బెదిరింపు వచ్చినట్లు ఆయన తెలిపారు.

నక్సల్స్‌స్థావరాలకు అదనపు బలగాలు

సబ్ ఠీక్ హైనా!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 6: శాంతిభద్రతల పరిస్థితిని పరరక్షించడంలో రాష్ట్రప్రభుత్వం వైఫల్యం చెందలేదని ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేడిక్కడ స్పష్టం చేశారు. శాంతిభద్రతలు పరిరక్షణలో విఫలమైనందుకు రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు చేసిన డిమాండ్‌ను ముఖ్యమంత్రి త్రోసిపుచ్చారు.

నక్సలైట్ అత్యాచారాలను అదుపు చేయడానికి నక్సల్ బెడద ప్రాంతాలకు అదనపు బలగాలను పంపుతున్నట్లు డాక్టర్ చెన్నారెడ్డి గురువారం రామగుండంలో నవివాలయంలో విలేకరులతో గోష్ఠిలో మాట్లాడుతూ స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా నెర్మెట్టలో నిన్న పోలీసు కాల్పుల్లో మృతి చెందినవారు ముగ్గురు మాత్రమేనని, మరో ఏడుగురు గాయపడ్డారని ముఖ్యమంత్రి వివరించారు.

నెర్మెట్టలో 300 మంది పోలీసు స్టేషన్‌పై దాడి చేశారని, ఆ దాడిలో ముగ్గురు కానిస్టేబుళ్ళుకూడా గాయపడ్డారని, ఈ సంఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరుగుతుందని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు. పీపుల్స్ వార్ గ్రూప్‌కు చెందిన చంద్రమౌళి అరెస్టుపై ప్రజలు కోపోద్రిక్తులైనారని ఆయన అన్నారు. ఈ సంఘటనతో పోలీసు హెడ్ కానిస్టేబుల్‌ను కిడ్నాప్ చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. కిడ్నాప్ చేయడం పిరికిలక్షణం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

నెర్మెట్ట సంఘటనలో డి.జి.పి.తో సహా పోలీసు సిబ్బంది యావత్తూ అప్రమత్తమయిందని ముఖ్యమంత్రి తెల్పారు.

నగరంలో కత్తిపోట్లకు మతకలహాల కారణం కాదని ఆయన అన్నారు. పాత కక్షలవల్ల జరిగిన సంఘటనలని ముఖ్యమంత్రి చెప్పారు.

పోలీసు కానిస్టేబుళ్లకు నెలకు 2 వేల మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతోందనీ, వారిని నక్సల్ బెడద వున్న ప్రాంతాలకు పంపుతామని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

నక్సలైట్ల పట్ల లోగడ తాము ప్రకటించిన మూరు సూత్రాల పథకంలో మార్పులేదని ముఖ్యమంత్రి విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులు చెప్పారు. నక్సల్ సమస్య పరిష్కారానికి డి.జి.పి.కి అదనపు అధికారాలు ఇస్తారా అని ప్రశ్నించగా, వారికి ఇప్పటికే తగిన అధికారాలు ఉన్నాయనీ, అదనపు అధికారాలు అవసరమైతే ఇస్తామని డాక్టర్ చెన్నారెడ్డి బదులు చెప్పారు.

అసెంబ్లీలో 10న గోవాముఖ్యమంత్రి బలనిరూపణ

పానాజి, డిసెంబర్ 6: సోమవారం శాసనసభ విశ్వాసాన్ని పొంది బలనిరూపణ చేసుకోవలసిందిగా గవర్నరు గోవా ముఖ్యమంత్రి డా.బార్బోసాను కోరారు.

తనకు మద్దతును తెల్పుతూ కాంగ్రెస్(ఐ) ఒక లేఖను గవర్నర్‌కు పంపడంతో గవర్నర్ తనను అసెంబ్లీ విశ్వాసాన్ని పొందవలసిందిగా కోరారని డా. బార్బోసా విలేఖరులతో అన్నారు. తనకు 24 మంది శాసనసభ్యుల మద్దతువుందన్నారు.

అంతకుముందు మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎం.జి.పి.) నాయకులు, మాజీఉపముఖ్యమంత్రి శ్రీ రమాకాంత్ ఖలీప్ గురువారం రాజ్‌భవన్‌లో గవర్నరు శ్రీ ఖుర్షీద్ ఆలంఖాన్‌ను కలుసుకొని గోవాలో నూతనప్రభుత్వాన్ని తాము ఏర్పాటు చేస్తానని, అందుకు అవసరమైన మెజారిటీ బలం తనకుందని తెలియజేశారు.

ముఖ్యమంత్రి డా.బార్బోసా మంత్రివర్గంలోని గోవన్స్ పీపుల్స్ పార్టీ (జి.పి.పి.) కి చెందిన ఆరుగురు మంత్రులలో ముగ్గురు యిప్పుడు శ్రీ ఖలీప్ వర్గంలో చేరారు.

40 మంది సభ్యులు గల శాసనసభలో 19 మంది ఎమ్మెల్యేల మద్దతు తనకు వుందని, ముఖ్యమంత్రి డా.బార్బోసాకు విధేయులైన ముగ్గురు మంత్రులుకూడా తనను బలపరుస్తున్నారని శ్రీ ఖలీప్ విలేఖరులతో చెప్పారు. ఈ ముగ్గురు మంత్రులు గురువారం ఉదయం రాజీనామా చేశారు.

గురువారం ఉదయం శ్రీ ఖలీప్ నాయకత్వంలో చేరిన ముగ్గురు మంత్రులు విలేఖరులతో మాట్లాడుతూ తాము ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (పి.డి.ఎఫ్) బానర్ కింద శ్రీ ఖలీప్‌తో సహకరిస్తామని అందుకు శ్రీ ఖలీప్ అంగీకరించారని తెలిపారు.

3బస్సులు, జనగామ ఎక్స్ఛేంజి దగ్ధం

హన్మకొండ, డిసెంబర్ 6:(నవవార్త) నర్మెట్టలో బుధవారం జరిగిన సంఘటనలకు ఆగ్రహించిన నక్సలైట్లు అదేరోజు రాత్రి జనగాం పట్టణంలో విధ్వంసానికి పూనుకున్నారు. జనగాంలో రైల్వేస్టేషన్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లను ధ్వంసం చేసిన అనంతరం వారు బస్ డిపోమీద దాడిచేసి దానికి నిప్పుపెట్టారు

డిపో వెనుక నుండి గోడలు దూకి వారు డిపోలో ప్రవేశించారు. బస్సులలో పడుకొని నిద్రపోతున్న ఆర్.టి.సి. సిబ్బందిని తుపాకులు చూపి నక్సలైట్లు బయటకు పంపివేశారని పోలీసు వర్గాలు తెలిపాయి. అనంతరం వారు డీజిల్ ట్యాంకులు బద్దలుకొట్టి బస్సుల మీద చల్లి వాటికి నిప్పుపెట్టారు.

ఒక నక్సలైటు డీజిల్ పంపుకు నిప్పుపెట్టడానికికూడా ప్రయత్నించాడని తెలుస్తోంది. సరిగా అదే సమయానికి డి.ఎం.జి. అక్కడకు చేరుకోవడంతో ఘోర ప్రమాదం తప్పినట్లు పోలీసువర్గాలు తెలిపాయి.

డీజిల్ ట్యాంకు మీదకు ఒక నక్సలైటు బాంబు విసరడానికి ప్రయత్నించాడు. సమయానికి ఆర్.టి.సి. ఉద్యోగి ఒకరు చెయ్యిపట్టుకొని బాంబు విసరకుండా నిరోధించారు.

ఆ స్థితిలో కాల్పులు జరపకుండా డి.ఎం.జి. నిగ్రహం పాటించారని తెలుస్తోంది. రక్తపాతానికి తానిష్టపడనని కాల్పులు సాగించవద్దని పోలీసు అధికారి చెప్పడంతో పోలీసులు కాల్పులు జరపలేదని అభిజ్ఞవర్గాలు తెలిపాయి. తీవ్రవాదులు వచ్చినదారినే తమ పని పూర్తి చేసుకొని పోలీసుల సమక్షంలో వెనుకకు వెళ్లిపోయారు.

ఈ విధ్వంసంలో రు. 10 లక్షల మేరకు ఆస్తినష్టం సంభవించి ఉండుందని అంచనా వేస్తున్నారు. దీనిలో 3 బస్సులు పూర్తిగా దగ్ధం కాగా మరో మూడు బస్సులు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. జనగాం అంతటా పరిస్థితి భయంభయంగానూ, ఉద్రిక్తతగానూ ఉంది.

శ్రీ చంద్రమౌళిని విడుదల చేయాలని కోరుతూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో, కిడ్నాప్ చేసుకపోయిన 17 మందిలో, యిద్దరిని నక్సలైట్‌లు చంపివేశారు.

పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సలైట్‌లు మంగళవారం సాయంత్రం కిడ్నాప్ చేసుకపోయిన మనాల గ్రామసర్పంచ్ శ్రీ పి. జగన్‌రావును నిన్న తెల్లవారుజామున కాల్చిచంపారు. చంద్రపుల్లారెడ్డిదగ్గం నక్సలైట్లు హన్మకొండలో కిడ్నాప్ చేసుకపోయిన అటవీశాఖాధికారి శ్రీ వి. శ్రీహరి శవం గోవిందరావుపేట గ్రామంలో కనిపించింది.

అయితే నర్మెట్ట మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ రాజారెడ్డిని మాత్రము, నక్సలైట్‌లు వదిలిపెట్టారు. పోతే నక్సలైట్‌లు బందీలుగా పట్టుకున్న మిగతా 14 మందికి ఏమిగతిపట్టిందీ తెలియడంలేదు.

ఇది యిలావుండగా శ్రీ చంద్రమౌళికి బెయిల్ మంజూరు అయింది.

అయోధ్య సత్యాగ్రహం శాంతియుతం

అయోధ్య, డిసెంబర్ 6: స్థానిక రామ్‌ఘాట్ వద్ద దేవరహా దౌనిలో సుమారు 2000 మంది కరసేవకులు సత్యాగ్రహం ప్రారంభించారు. గురువారం మధ్యాహ్నం ఈ సత్యాగ్రహం ప్రారంభమైంది ఈ సత్యాగ్రహ బృందంలో 350 మంది మహిళలుకూడా ఉన్నారు.

సత్యాగ్రహం ముందుగా అనుకున్న ప్రకారం ఉదయం 10 గంటలకే ప్రారంభం కావలసి ఉంది. మంచి ముహూర్తం కోసం చూడడం వల్ల సత్యాగ్రహ కార్యక్రమం ఆలస్యమైందని విశ్వ హిందూ పరిషత్ నాయకుడు ఓంకార్ భావే చెప్పారు. కరసేవకులను ఎక్కడ అరెస్ట్ చేయాలనే విషయమై చర్చలు ఆఖరి నిముషంలో విఫలమైనందున కూడా సత్యాగ్రహం ఆలస్యం అయిందని పరిషత్ వర్గాలు వివరించాయి.

గత అర్ధరాత్రి వరకు ఈ విషయమై జరిగిన చర్చలలో ఫైజాబాద్ కమిషనర్ మధుకర్ గుప్తా, ఇ.జి.ఎస్.ఎస్.పి. సిన్హా, ఉత్తరప్రదేశ్ భజరంగ దళ్ నాయకుడు వినయ్‌కతియార్ పరిషత్ సంయుక్త ప్రధానకార్యదర్శి శ్రీ గిరిరాజ్ కిషోర్ ఈ చర్చలలో పాల్గొన్నారు. హనుమాన్‌ఘరిచద్దగల అమవదేవాలయం వద్ద అరెస్టు జరపాలని ముందుగా నిర్ణయించారు. అయితే కరసేవకులు తమను జన్మభూమి దేవాలయం వరకు వెళ్లడానికి అనుమతించాలని పట్టుబట్టారు.

వందమంది బృందం చొప్పున కరసేవకులు వెళ్లడానికి అనుమతిస్తారని శ్రీ భావే వివరించారు. మొదటి కరసేవకులు మీర్జాపూర్, సోనాభద్రకు చెందినవారు. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్‌ల నుండి వచ్చిన 350 మంది మహిళలు గురువారం స్వచ్ఛందంగా అరెస్ట్ అయ్యారు. కరసేవకులలో సంఘ వ్యతిరేకశక్తులు చొచ్చుకురాకుండా చూడడానికి కరసేవకులందరికీ గుర్తింపు కార్డులు కూడా జారీ చేశారు.

సత్యాగ్రహం ప్రశాంతంగానే జరుగుతుందని శ్రీ భావే ప్రకటించారు. అంతేకాక రెచ్చగొట్టే నినాదాలు చేయవద్దని, హింసాకాండకు పాల్పడవద్దనికూడా కరసేవకులను ఆదేశించినట్లు ఆయన వివరించారు. దేవాలయ ప్రాంగణంలోనూ, చుట్టుప్రక్కల 5 కంపెనీల సెంట్రల్ రిజర్వ్ పోలీసులను, ఉత్తరప్రదేశ్ పోలీసులను మోహరించారు.

అయోధ్యలో పరిస్థితి పూర్తిగా ప్రశాంతంగా ఉందని అధికారులు చెప్పారు. అయోధ్యకు వెళ్లే భారీ వాహనాల రాకపోకలను నిలిపివేశారు నగరంలో ఎక్కడనుండి అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు సమాచారం అందలేదు.

350 మంది మహిళా కరసేవకుల అరెస్టు

కరసేవ రెండవ దశగా సత్యాగ్రహం జరిపిన తరువాత 350 మందికి పైగా మహిళా కరసేవకులు అరెస్టయ్యారు. వీరు ఢిల్లీ, రాజస్థాన్, బీహారుల నుండి వచ్చినవారు. రాజస్థాన్ నుండి వచ్చిన వారే 151 మంది మహిళలున్నారు.

శివసేనకార్యకర్తల అరెస్ట్

శివసేనకు చెందిన సుమారు 100 మంది కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

అయోధ్యలోని రామజన్మభూమి-బాబరీ మసీదు వివాదాస్పదస్థలం భక్తుల క్యూ నుండి బయటకు వచ్చి తాము కరసేవ జరపనున్నట్లు వారు ప్రకటించడంతో వారిని అరెస్ట్ చేయవలసి వచ్చింది.

సాక్ష్యాధారాలుచూపండి

న్యూఢిల్లీ: అయోధ్యలోని వివాదాస్పద మందిరం తమది అని చెప్పడానికి ప్రాథమిక సాక్ష్యాధారాలు చూపవలసిందిగా బాబరీ మసీదు ఉద్యమ సమన్వయ సంఘం (బి.ఎం.ఎం.సి.సి) గురువారం విశ్వహిందూపరిషత్‌ను కోరింది. విశ్వహిందూ పరిషత్ నాయకులు పలుసందర్భాలలో పలువిధాలు ప్రకటనలు చేస్తున్నందున విశ్వ హిందూపరిషత్ తన వాదనలను లిఖిత పూర్వకంగా చెప్పాలని సయ్యద్ షాబుద్దీన్ హోంశాఖ సహాయమంత్రి సుబోధ్‌కాంత్‌సహాయ్‌కు వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు.

మసీదు ముస్లింలకు చెందినదే అని నిరూపించడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వద్ద తగినన్ని సాక్ష్యాధారాలున్నాయని ఆయన పేర్కొన్నారు.

బాంగ్లాపార్లమెంట్ రద్దు

ఢాకా, డిసెంబర్ 6: బంగ్లాదేశ్ అధ్యక్షుడు హెచ్.ఎం.ఎర్షాద్ నేషనల్ పార్లమెంటును రద్దు చేశారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన శ్రీ షహాబుద్దీన్ చేత ఉపాధ్యక్ష పదవీప్రమాణ స్వీకారం చేయించి, ఆ తరువాత అధ్యక్షుడు జనరల్ ఎర్షాద్ తమ పదవికి రాజీనామా చేశారని ఆయన పత్రికా వ్యవహారాల సలహాదారు శ్రీ తోయబ్‌ఖాన్ చెప్పారు.

ఇక శ్రీ షహాబుద్దీన్ తాత్కాలిక అధ్యక్షుడగ వ్యవహరించి, 90 రోజులలోపల జరుగనున్న కొత్త ఎన్నికలకు ఆధ్వర్యం వహించవచ్చు. [ప్రతిపక్షాల నాయకులకు యిచ్చిన మాటమేరకు ఆయన అధికారాన్ని ఆపద్ధర్మ ఉపాధ్యక్షుడు శ్రీ షహాబుద్దీన్ అహ్మద్‌కు అప్పగించారు. ప్రతిపక్షాల ఉన్నత నాయకులు శ్రీ అహ్మద్‌ను ఆపదవికి నామినేట్ చేశారు.

జనరల్ ఎర్షాద్ 90 రోజులలోగా సాధారణ ఎన్నికలకు పిలుపునిచ్చినట్లు డి.పి.ఎ పేర్కొంది.

నలుగురిసజీవదహనం

చిక్‌మగళూర్, డిసెంబర్ 6: బీరర్‌లోని శివపుర గ్రామం వద్ద సంభవించిన ఒక అగ్ని ప్రమాదంలో ఇద్దరు పిల్లలతో సహా నలుగురు సజీవదహనమయ్యారు.

ఒక గడ్డివాముకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ప్రక్కనే ఉన్న గుడిసెకు వ్యాపించడంతో గుడిసెలో నిద్రిస్తున్న నలుగురు సజీవదహనమయ్యారు. ఈ సంఘటనలో మరో రెండు పూరి గుడిసెలు, ఒక సారాయి దుకాణం కూడా దగ్ధమయ్యాయి.

'దేశం'పై చెన్నాకక్షసాధింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 6: రాష్ట్రంలో ఒకవైపు హత్యలు, దొంగతనాలు, దారిదోపిడీలు నిరాటంకంగా జరుగుతుంటే మరోవైపు నక్సలైట్ల కార్యకలాపాలు యథేచ్ఛగా కొనసాగుతుంటే వీటిని అరికట్టలేని శాంతిభద్రతలను పరిరక్షించలేని డాక్టర్ చెన్నారెడ్డి అసమర్థ ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులపై పనిగట్టుకుని కక్షసాధింపు చర్యలకు పూనుకుంటున్నారని తెలుగుదేశం పార్టీకి చెందిన ముగ్గురు నాయకులు ఆరోపించారు.

గురువారం తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు, కార్యదర్శి శ్రీ పి.ఇంద్రారెడ్డి, అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎం.రఘుమారెడ్డి ప్రభృతులు పత్రికావిలేకరులతో మాట్లాడుతూ రాజకీయ సంకుచిత స్వలాభంకోసం పోలీసుయంత్రాంగాన్ని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వాడుకుంటున్నారని, కాంగ్రెస్ కుట్ర, ఒక పద్ధతి ప్రకారం పి.బి.సి.ఐ.డిని వినియోగించుకుని నాచారంలో దొంగతనం కేసును అంటూ బనాయించి అమాయకులైన వారిని వేధించడం, అరెస్టు చేయడం లాంటి చర్యలకు పూనుకుంటున్నారని ఆరోపించారు.

న్యాయంకోసం పాటుపడుతున్న న్యాయవాదులపైకూడా సి.బి.సి.ఐ.డి వారు దాడిచేస్తున్నారని తప్పుడు సాక్ష్యాలు చెప్పమని కొందరిని పనికట్టుకుని బెదిరించి పోలీసులాకప్‌లో పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని, ఇటువంటి చర్యలకు డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం స్వస్తి చెప్పకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసివస్తుందని వారు హెచ్చరించారు.

నాచారం దొంగతనం కేసుకు సంబంధించి సి.బి.సి.ఐ.డి అధికారులు మెహదీపట్నంలో ఉన్న న్యాయవాది పట్టాభి ఇంటిపై దాడిచేసి అతనిని అరెస్టు చేయడానికి ప్రయత్నించారని, నాచారం స్టూడియోస్‌లో లైట్‌బాయ్‌గా పనిచేసిన ధర్మారెడ్డి అనే బాలుడిని తప్పుడు సాక్ష్యాలు చెప్పకపోతే చంపుతామని బెదిరిస్తున్నారని, ధర్మారెడ్డి తల్లితండ్రులను పోలీసు లాకప్‌లో పెట్టి వేధిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.

పోలీసు యంత్రాంగాన్ని నాచారం స్టూడియోస్‌లో దొంగతనం జరిగిందని తప్పుడు కేసులలో వినియోగించే కంటే శాంతిభద్రతలను సరిరక్షించడానికి వినియోగించుకోవడం సముచితంగా వుంటుందని వారు ముఖ్యమంత్రికి సలహా ఇచ్చారు.

పోలీసుశాఖలో నీతి నిజాయితీగల అధికారులను ప్రక్కకు నెట్టి, అసమర్థ, అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులను అందలం ఎక్కించడం వల్ల రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అదుపు తప్పిందని వారు అన్నారు.

ప్రభుత్వ అధికారులు నక్సలైట్లచేత హత్య కావింపబడటం, జిల్లాలలో నిరాటంకంగా హత్యలు, నిన్నమొన్నటి వరకు జంటనగరాలలో కర్ఫ్యూ అమలులో ఉన్నా హత్యాకాండ జరగడం చూస్తుంటే అసలు రాష్ట్రంలో శాంతిభద్రతలు అంటూ లేని పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు.

నాచారం స్టూడియోస్‌లో అక్రమంగా దొంగతనం కేసును బనాయించిన పి.బి.సి.ఐ.డి అధికారులు నాచారంలో పనిచేసిన ధర్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి అనే ఇద్దరిని ఈ స్టూడియోస్‌లో దొంగతనంగా డబ్బును తీసుకుపోయామని తప్పుడు సాక్ష్యం చెప్పవలసిందిగా వేధిస్తున్నారనీ, పోలీసులాకప్‌లో పెట్టి కొడుతున్నారని ధర్మారెడ్డి తల్లితండ్రులను అరెస్ట్ చేశారని వారు తెలిపారు.

నాచారం స్టూడియోస్‌లో లైట్‌బాయ్‌గా పనిచేసిన ధర్మారెడ్డి తనను పోలీసులు ఏ విధంగా వేధిస్తున్నది, తన తల్లితండ్రులను అరెస్టు చేసిన సంఘటనలను పత్రికా విలేకరులకు వివరించారు.

నెహ్రూ జూలాజికల్ పార్కులో గతవారం ఆఫ్రికా సింహం 'బగ్గి'కన్న నాలుగు పిల్లలు ఒక దానిపై ఒకటి పడి ఆడుకుంటున్న దృశ్యం

అంబేద్కర్ కలలు నిజంచేస్తాం!

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: సమాజంలోని వెనుకబడిన, బలహీనవర్గాలలో నందోళోలు అనుమానాలు తొలగించడం దేశం ముందు ఉన్న అతిపెద్ద సవాల్ అని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. ముఖ్యంగా షెడ్యూల్డ్‌కులాల, షెడ్యూల్డ్ తెగల వారు గౌరవంగా బతికేలా చూడాలని డాక్టర్ అంబేద్కర్ 35వ వర్ధంతి సందర్భంగా పార్లమెంట్ హౌస్‌లో గురువారం ప్రసంగిస్తూ చెప్పారు.

డాక్టర్ అంబేద్కర్ శత జయంత్యుత్సవ సంవత్సరంలో ఈ పనిచేయడం ఆయనకు ఘనంగా నివాళులర్పించడం కాగలదని ప్రధాని అన్నారు. అయితే ఈ సమావేశంలో "మండల్ కమిషన్ సిఫారిసు అమలు జరపండి" "చంద్రశేఖర్ గో బ్యాక్" అనే నినాదాలతో దద్దరిల్లింది.

శ్రీ చంద్రశేఖర్ సమావేశ స్థలి వదలివెళ్లిన వెంటనే మాజీ ప్రధాని శ్రీ వి.పి.సింగ్ శ్రీయుతులు రామ్‌విలాస్‌పాశ్వాన్, మదుదండావతే, అజిత్‌సింగ్‌లు అక్కడికి చేరుకున్నారు. వారిరాకతో నినాదాలు మిన్నుముట్టాయి. అనంతరం అక్కడ సమావేశమైన వారినుద్దేశించి వారు ప్రసంగించారు.

పౌరులందరూ సమానంగా ఉండాలన్న కొత్త దృక్పథంతో తన జీవితకాలం పని చేశారని తన ప్రసంగంలో శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. డాక్టర్ అంబేద్కర్ కల నిజం చేయడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు.

దేశానికి అధిక సౌభాగ్యం అందిస్తున్న ఒక పెద్దవర్గం ప్రజలు నాల్గు దశాబ్దాల స్వాతంత్ర్యానంతరం ఏ విధమైన సౌకర్యాలు పొందకపోవడం విచారకరమని ప్రధాని అన్నారు. ఈ వర్గాలవారు చేస్తున్న పని కేవలం కొందరికోసం కాక మరింత మెరుగైన రేపును అందించడానికి జరుపుతున్న కృషిగా గుర్తించాలని ఆయన చెప్పారు.

విస్తృతంగా ఉన్న మానవశక్తి దేశానికి పెద్ద ఆస్తి అని అంటూ దేశ నిర్మాణంలో దీనిని ఉపయోగించడానికి సకలశక్తులు కేంద్రకరించాలని ఆయన చెప్పారు.

తన సమావేశంలో నినాదాలిచ్చిన వారి గురించి వ్యాఖ్యానిస్తూ మనది ప్రజాస్వామ్యమని ఇక్కడ అందరికీ తమ అభిప్రాయాలు వ్యక్తం చేసుకొనే స్వేచ్ఛ ఉందనీ ఆయన అన్నారు. అయితే అగ్రహం వ్యక్తం చేసే అది వ్యక్తుల మీదకాక వ్యవస్థల మీద చేయవలసి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

షెడ్యూల్డ్‌కులాల, తరగతుల వారికి కల్పించే రిజర్వేషన్‌ను చట్టబద్ధం చేయడానికి పార్లమెంట్‌లో బిల్లు తీసుకురావాలని మ

రాజంపేటపునరావాసపనులకుప్రత్యేకఅధికారి

రాజంపేట, డిశంబరు 6: రాజంపేట రెవెన్యూ డివిజన్‌లోని సోమశిల ప్రాజెక్టుక్రింద ముంపుకు గురైన గ్రామాల ప్రజలు బంటిమిట్ట-బాకారాపేటల మధ్య పునరావాసం ఏర్పరచుకుంటున్న గ్రామాలలో ఒక అధికారిని నియమిస్తున్నట్లు బంటిమిట్ట మండలంలోని పునరావాస ప్రాంతమైన కొత్త మాధవరం గ్రామంలో జరిగిన ప్రజాసదస్సులో జిల్లా కలెక్టర్ శ్రీ అశ్వనీకుమార్ ఫరీదా తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎటువంటి ఆదేశాలు ఇవ్వకపోయినా పునరావాస ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటి తహసిల్దార్‌గా పనిచేస్తున్న ఖాదర్‌బాషాను నోడల్ అధికారిగా నియమించాలని నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

సోమశిల ప్రాజెక్టు అధికారులు నెల్లూరు, రాజంపేట, ఆత్మకూర్ ప్రాంతాలలో వున్నారని ఫలితంగా పునరావాస ప్రజల సమస్యలు త్వరితగతిన తీర్చలేకపోవడం జరిగిందంటూ, అధికారులు ఇక్కడ గ్రామాలకు సంబంధించిన పనుల మంజూరుకు ప్రాధాన్యత ఇచ్చి యుద్ధ ప్రాతిపదికపై పనులు జరిగేటట్లు చూడాలని జిల్లా అధికారులను కలెక్టర్ కోరారు. పునరావాస గ్రామాలకు సంబంధించి అభివృద్ధి పనులకు ఎస్టిమేట్లు వేయించి నిధులు లేనిచో ప్రభుత్వదృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు.

సోమశిల ప్రాజెక్టుక్రింద సుమారు 22 గ్రామాలు ముంపుకు గురయ్యాయని పదివేల కుటుంబాలు ప్రాజెక్టు ముంపుకు గురికావడం జరిగిందన్నారు. వీరందరికి 561 ఎకరాలు ప్రభుత్వ బంజరు భూమి ఇవ్వడం జరిగిందన్నారు. ముంపుకు గురైన ప్రభుత్వ ఆస్తులకు 44 లక్షలు నష్టపరిహారం రావడం జరిగిందని, ఈ నిధులు జిల్లా ప్రజాపరిషత్ జిల్లా అభివృద్ధి అధికారి అధీనంలో వుంచామన్నారు. ఇచ్చట గ్రామాలు ప్రభుత్వం తయారు చేసిన లేఅవుట్‌లో వుండకపోవడంతో సరైన సౌకర్యాలు ప్రజలు నోచుకోలేకపోతున్నారని బంటిమిట్ట మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ లంకా మల్లేశ్వరరెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు.



జాతిసమైక్యతకు పిలుపునిస్తూ, నెల్లూరునుండి ఎన్.ఎస్.యు.ఐ సభ్యులబృందం సైకిళ్లమీద ఢిల్లీవరకూ యాత్రజరిపి, 17 రోజుల తరువాత గత నెల 30వ తేదీన ఢిల్లీలో శ్రీ రాజీవ్‌గాంధీని కలుసుకున్నారు. ఈ బృందానికి శ్రీ పి.సుధాకర్ నాయకత్వం వహించారు.

"మంత్రిపదవులొద్దు,రాయలసీమనుఆదుకోండి" ప్రకాశంజిల్లా

కర్నూలు, డిశంబరు 6: (నవవార్త) కరువు కాటకాలతో తరచు కన్నీళ్ళకు గురయ్యే రాయలసీమ ప్రాంతానికి రాష్ట్రప్రభుత్వం అన్యాయం చేస్తూ పక్షపాతంగా వ్యవహరిస్తుందని శాసనసభ్యులు సోమవారంనాడు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో దుయ్యబట్టారు. జనచైతన్యయాత్రకోసం వచ్చిన రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి.హనుమంతరావుతో అవరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యలను పరిష్కరిస్తూ రాయలసీమ పురోభివృద్ధికి కృషిచేయాలని వారు విజ్ఞప్తి చేశారు. మంత్రి పదవులివ్వకపోయినా ప్రాంతాభివృద్ధికి తోడ్పడాలన్నారు.

రిజర్వాయర్లులేకుంటే ఎన్.ఆర్.బి.సి వేస్ట్

పాణ్యం ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రసంగిస్తూ తమకు మంత్రి పదవులివ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో శ్రీశైలం కుడిగట్టుకాలువకు గోరుకల్లు 'డాకు' రిజర్వాయర్లు నిర్మించాలని ఆయన పి.సి.సి.ఐ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు రిజర్వాయర్లు నిర్మించకుండా ఎన్.ఆర్.బి.సి కాలువ త్రవ్వి ప్రయోజనమేమని ఆయన ముక్కుసూటిగా ప్రశ్నించారు. 1981లో కాలువ మంజూరైనప్పటికి కాలువ నిర్మాణం మందకొడిగా జరుగుతుందన్నారు. ఈ కాలువ ఏగతిలో వుందో చూడాలని కోరారు. అవును, గోరుకల్లు రిజర్వాయర్లకు ప్రవంచబ్యాంకు నిధులు సమకూర్చనందున రాష్ట్ర ప్రభుత్వం ఈ రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టాలని శ్రీ రాంభూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. నిధులిప్పించేందుకు కృషి చేయాలని హనుమంతరావుకు ఆయన విజ్ఞప్తి చేశారు. "మంత్రి పదవులొద్దు రాయలసీమ అభివృద్ధి కోరుకుంటున్నాం" అని ఆయన అన్నారు.

రెండు రిజర్వాయర్లు [illegible] శ్రీశైలం కుడి[illegible]లు నిరుపయోగమన్నారు.

కోస్తాకు700క[illegible]అభివృద్ధి
సీమకు75కోట్ల[illegible]

[illegible]బరు 6: (నవ[illegible] వివిధశా[illegible]డోను శాసనసభసభ్యుడు శ్రీకోనం ప్రత్యే[illegible] కృష్ణమూర్తి ప్రసంగిస్తూ ప్రసంగం ప్రగతిని అందజేస్తున్న ఏడుమండల కోట్ల కమిషనర్ యలను అన్ని రంగాల్లో అభివృద్ధి క్షించారు. చిన కోస్తా ప్రాంతానికి కేటాయింపో అధికా[illegible]న్లు తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రాజన్ ప్లీలో రాయలసీమ ఎమ్మెల్యేలంక్కమాల ముక్తకంఠంతో కంఠశోష వచ్చేలా పట్టుబడితే తరుచూజ్ఞాపానికి గురయ్యే సీమట్లు చె[illegible] కేవలం 75 కోట్ల రూపాయలు రోడ్లకోసం కేటాయించడం లోగల డొన్నత్యాన్నిజ్ఞ కృష్ణమూర్తి ప్రశ్నించారు. ఇటువంటి పక్షపాత ధోరణులు విడనాడాలని రాయలసీమ ఎమ్మెల్యేగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రగడతో ముగిసిన జిల్లా కాంగ్రెస్ సమావేశం

అనంతపురం, డిశంబరు 6: పిసిసి అధ్యక్షులు శ్రీ వి.హనుమంతరావు జిల్లాపర్యటనలో భాగంగా లలితకళా పరిషత్‌లో జరిగిన సమావేశం ముష్టిఘాతాలతోనూ, సభ్యుల అరుపులు, కేకలు, అల్లర్లతోనూ చివరకు ముగిసింది.

సభకు హాజరైన అశేష జనసందోహంతో ప్రాంగణం కిక్కిరిసిపోయింది. మంత్రి శ్రీ జె.సి.దివాకరరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. అవకాశం దొరికిందని పలువురు నాయకులు వైకుంఠదళకుండా సుదీర్ఘ ఉపన్యాసాలతో ప్రేక్షకుల్ని విసిగించగా, సహనం నశించిన ప్రేక్షకులు గొడవచేశారు. పిసిసి అధ్యక్షులు హనుమంతరావు, యువజన కాంగ్రెస్‌నాయకులు ప్రభాకరచౌదరి మాట్లాడాలని ప్రేక్షకులు నినాదాలు చేశారు.

పరిపాలనావిధానంపై మాట్లాడే అవకాశం పోతుందనీ, ప్రేక్షకులు ప్రశాంతంగా వుండాలనీ నల్లమూడి శాసనసభ్యులు శ్రీ లింగం వీరప్ప విజ్ఞప్తిచేసినా ఎవరూ పట్టించుకోలేదు.

కార్యకర్తలు ఇలా గొడవచేయటం సమంజసంకాదనీ, పార్టీ పరువుప్రతిష్టలు దెబ్బతింటాయనీ,ఇవి పత్రికలలో వస్తే జిల్లాకే అప్రతిష్ఠని పిసిసినేత హనుమంతరావు పేర్కొన్నా, ఎవరూ ఆయన మాట ఖాతరు చేయలేదు.

సమావేశంలో జిల్లామంత్రి శ్రీమతి శమంతకమణి, శాసనసభ్యుడు శ్రీ ఎం.రఘువీరారెడ్డి కూడా ప్రసంగించారు.

ఐ.ఎన్.టి.యు.సి సమావేశం

ఐ.ఎన్.టి.యు.సి కార్యవర్గ సమావేశం ఈనెల 9వ తేదీన ఎన్.జి.ఒ హోంలో జరుగుతుందని అధ్యక్షులు శ్రీ సి.ఖలీబుల్లాఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో సంఘం అభివృద్ధిని గూర్చి, నిర్వహించిన కార్యక్రమాలగూర్చి చర్చిస్తారని, సభ్యులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

రేణుకనుచెరచిచంపిన కిరాతకులను శిక్షించండి

సూర్యాపేట, డిశంబరు 6: పెన్‌పహాడ్ మండలంలోని అనాజిపురం గ్రామంలో ఈనెల 8వ తేదీన శ్రీమతి మట్టపెల్లి రేణుకపై అత్యాచారం జరిపి ఆమెను చంపిన దోషులను వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని, దోషులైన స్థానిక కాంగ్రెస్(ఐ) పార్టీకి చెందిన మట్టపెల్లి హనుమయ్య, మట్టపెల్లి పెదగురవయ్య, మట్టపెల్లి చినగురవయ్య, కొమరయ్యలను వెంటనే అరెస్ట్ చేయాలని 500 మంది మహిళలు అనాజిపురం గ్రామంలో జిల్లా మహిళా సంఘ కార్యదర్శి శ్రీమతి ఆర్.గోవిందమ్మ నాయకత్వంలో నిరసన ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనానంతరం శ్రీమతి గోవిందమ్మ మాట్లాడుతూ ఒక అభంశుభం తెలియని శ్రీమతి రేణుకను కిరాతకులు ఘోరంగా హత్య చేశారని అంతటితో ఆగక ఇటీవల కాలంలో అనాజిపురం గ్రామంలో స్వేచ్ఛగా గొడ్డళ్లు పట్టుకుని తిరుగుతూ స్త్రీలను బెదిరిస్తూ రేణుకకు పట్టిన గతే, మరికొందరికి కూడా పట్టుతుందని, హెచ్చరికలు చేస్తున్నారని, అయినా పోలీసులు దుండగులను అరెస్ట్ చేయలేదని, పైగా పెన్‌పహాడ్ ఎస్.ఐ గ్రామ మహిళలను నీచంగా దూషిస్తూ మాట్లాడాడని, ఈ నేరాన్ని నిరవధాధులపైకి నెట్టడానికి ప్రయత్నించాడని సూర్యాపేట డివిజన్ మహిళా సంఘం తరపున పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసి విచారించగా ఆయన నిర్లక్ష్యంగా మాట్లాడాడని, దీనినిబట్టి పోలీసులు కాంగ్రెస్(ఐ) నాయకులతో కుమ్మక్కై హత్య చేసిన దుండగులపై కేసు లేకుండా చేసేందుకు కుట్ర జరుగుతున్నదని కనుక మహిళలు, ప్రజలు పెద్దఎత్తున ఈ కిరాతక చర్యను ఖండించాలని, పోలీసు ఉన్నతాధికారులు కల్పించుకుని సి.బి.సి.ఐ.డి.ని విచారణ జరిపించాలని, నేరస్తులను శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా మహిళా సంఘ నాయకురాలు శ్రీమతి మర్రి రామలమ్మ మాట్లాడుతూ చెన్నారెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత స్త్రీలను మానభంగం చేసి హత్య చేయడం నర్వసామాన్యమైందని కాంగ్రెస్(ఐ) గూండాలు మానభంగాలు హత్యలు యథేచ్ఛగా సాగిస్తున్నా పోలీసులు పట్టించుకోవడంలేదని, దుర్మార్గులు చేసిన ఆ హత్యలకు వత్తాసుగా ఉంటున్నారని, ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకునే నాథుడులేడని ఇలాంటి నేపథ్యంలో అనాజిపురంలో ఈ దారుణ సంఘటన జరిగిందని కనుక ప్రజలు, మహిళలు సంఘటితమై ఈ దురంతాలకు అడ్డుకట్ట వేయాలని మహిళలకు ఉద్బోధించారు. ఇంకా ఈ సభలో బి.పద్మ, బి.విజయమ్మ, సి.పి.ఎం నాయకుడు శ్రీ దనియాకుల గురవయ్యలు ప్రసంగించారు. శ్రీమతి లక్కపాక పాపమ్మ సభకు అధ్యక్షత వహించారు.

అన్నలదృష్టికి ఇక అక్రమవ్యాపారులపై

తాడ్వాయి, డిశంబరు 6: పీపుల్స్‌వార్ కార్యాకర్తలు చేపట్టిన సారా,కల్లు, ధరల తగ్గింపు చర్యలో అనుకున్న విజయం సాధించగానే, ఇప్పుడు వారి దృష్టి వివిధ రంగాలలో అమలులో వున్న ధరలను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. కటింగ్ సిలూన్‌లు, టైలరింగ్ మాంసం దుకాణాల వ్యాపారులతో అధికధరలు వసూలు చేస్తున్న వారిని,తీవ్రవాదులు హెచ్చరిస్తున్నట్లు తెలిసింది. పట్టణ ప్రాంతాలలో వున్న ధరలను తగ్గించేందుకు డిమాండ్ చేస్తూ గ్రామ ప్రాంతాలలో అమాయక ప్రజలు ఎక్కువ అక్రమ వ్యాపారుల బారినుండి నష్టపోకుండా చూస్తున్నట్లు తెలుస్తోంది.

కలెక్టర్, ఎస్.పి విబేధాలమధ్య నలుగుతున్న కరీంనగర్

కరీంనగర్, డిశంబరు 6: (నవవార్త) కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీ ప్రభాకర్, డి.ఫామన్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్, శ్రీ ఈశ్ కుమార్ మధ్య వచ్చిన విబేధాల కారణంగా జిల్లాలో రెవెన్యూ, పోలీసుశాఖల మధ్య సమన్వయం లోపించింది. ఇటీవల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఈశ్ కుమార్ జిల్లా కలెక్టర్‌తో తనకు విబేధాలులేవని పత్రికాముఖంగా ప్రకటించినప్పటికి వీరిమధ్య సయోధ్యలేదనేది తెలుస్తోంది.

ఫాస్నాబాద్‌లో పీపుల్స్‌వార్ గ్రూప్‌కు చెందిన నక్సలైట్లు తాము నిర్మించిన స్తూపకావిష్కరణకు ప్రభుత్వం ఎటువంటి ఆటంకం కలుగచేయకుండా ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులను కిడ్నాప్ చేయడంతో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని మరీ దగ్గరుండి స్తూపకావిష్కరణకు సహకరించాడనే అక్కసుతో పోలీసు సూపరింటెండెంట్ జిల్లా కలెక్టర్‌కు వ్యతిరేకంగా ఒక రిపోర్టు తయారు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేసినట్లు తెలిసింది.

నక్సలైట్ల సమస్య పరిష్కరించడానికి పోలీసులు చేస్తున్న కృషికి రెవెన్యూ యంత్రాంగం సహకరించడంలో తనే ఆరోపణ గతంనుండి వుంది. కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి చెన్నారెడ్డి పోలీసులు తీసుకుంటున్న చర్యలను సమర్థించడంతో కరీంనగర్ జిల్లాలో పోలీసులు అనేక గ్రామాలలో దాడులు జరిపి యువకులను నిర్బందంలోకి తీసుకుంటున్నారు. పోలీసులు ఈ చర్యలమూలంగా మళ్ళీ ఛిక్కణాన ఏమి జరుగుతుందో అరెస్టయిన తమ సహచరులను విడిపించుకోవడానికి నక్సలైట్లు మళ్ళీ ఎవరినో కిడ్నాప్ చేస్తారోనని అధికారులు, నాయకులు పట్టణాల్లో మకాం చేస్తున్నారు, దీనితో పల్లె ప్రజల జనజీవనంలో కల్లోలం చెలరేగుతుంది.

మున్సిపల్ కౌన్సిలరులఅలక

అదోని, డిశంబరు 6: ఆదోని మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం 4 గంటలకు (ప్రారంభంకావాలి) ఉండగా కౌన్సిలరు శ్రీ దేశాయి క్రిష్ణమూర్తి కౌన్సిలు హాలు ద్వారానికి అడ్డంగా పడకవేసి కౌన్సిలర్లను, అధికారులను లోపలికిపోనీయక అడ్డగించడం జరిగింది. గత 3 నెలలు నుండి తన వార్డులో వీధిలైట్లులేవని, ఏ అభివృద్ధి కార్యక్రమం జరుగలేదని అందుకు నిరసనగా ధర్నా చేశారు. నచ్చచెప్పిన మీదట సమావేశం ప్రారంభమైంది.

తొలిపాలిగా వైస్‌చైర్మన్ శ్రీ టి.కె నరాజ్ చైర్మన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. చైర్మన్ ఇన్‌ఛార్జిగా శ్రీ నరాజ్ వ్యవహరించుటకు కోర్టు తీర్పు వచ్చిందా అని టి.డి.పి. కౌన్సిలరు శ్రీ గోవిందరాజులు అడిగినపుడు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ తెల్పిన చైర్మన్ దేవదాస్ ఎన్నిక కొట్టివేసినట్లు అభిప్రాయాన్ని కమిషనర్ శ్రీ ఆంజనేయులు తెలిపారు. సమస్యలు పరిష్కరించలేదని అసంతృప్తిని ప్రకటించడానికి ద్వారానికి అడ్డంగా పడుకోవాలా? తమ వార్డులలో లైట్లు వెలగడంలేదని, అభివృద్ధి కార్యక్రమలు శూన్యమని కౌన్సిలరు శ్రీ పి. అతావుల్లా అన్నారు.

పనులకు సంబంధించిన బిండ్లు ఆన్సీ ఎక్కడాను తీసుకొనకపోతేలేదు, కోటేశ్వర్ పనులుకూడా చేస్తేలేదని, అంతాలన్ని నాయిదా వేయాలని కౌన్సిలర్లు శ్రీ [illegible], శ్రీ రేణన్న, శ్రీ రాదప్ప, శ్రీ బి.నాగేంద్ర పట్టుబట్టారు.

రిటైరు అయినవారికి ఇవ్వవలసిన పైకం ఇవ్వలేదని, ఒక టీచరు చనిపోతే ఆర్థికసహాయం అందించలేదని, ఇలాంటి పెండింగు కేసులు గత 5 సంవత్సరాల నుంచి ఉన్నాయని, అధికారులు తమ కిష్టమొచ్చిన పారికే డబ్బు చెల్లిస్తున్నారని శ్రీ బి. రామాంజనేయులు, శ్రీ రాధాకృష్ణ, శ్రీ రాదప్ప, శ్రీ శేషులు ఆరోపించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు కౌన్సిలరు శ్రీ పాషాపాలి జవాబు చెప్పుతున్నందుకు కొందరు అభ్యంతరం తెలిపారు.

అజెండాలోని 17 అంశాలు సభ్యులు పాస్ చేయాలన్న సూచనకు చైర్మన్ ఇన్‌ఛార్జి శ్రీ దేవరాజ్ తన సమ్మతిని ప్రకటించారు.

సమావేశానంతరం శ్రీ దేవరాజ్ విలేఖరులతో మాట్లాడుతూ మంజూరైన 36 పబ్లిక్ కొళాయిలలో 29 వేయడం జరిగిందని, మిగిలినవాటిలో 2 వేయుటకు నిర్ణయించినట్లు, మరో 5 పబ్లిక్ కొళాయిలు కాంట్రాక్టు కమిటీకి పంపిన తర్వాత వేయుటకు నిర్ణయిస్తామని తెలిపారు.

చైతన్య సమాజానికి పురుషులకుమూలం సమానపోదా

పిల్లల పెంపకంలో ఆడామగా బేధాలులేకుండా సమాన ప్రతిపత్తి కల్పిస్తూ వారిని పెంచినప్పుడే సమాజంలో స్త్రీ పురుషులకు సమాన హోదా అనేది చేకూరుతుందని స్త్రీ శిశుసంక్షేమ మంత్రి శ్రీమతి శమంతకమణి, అనంతపురంలోని అంబేద్కర్‌భవన్‌లో ఏర్పాటు చేసిన బాలిక [illegible] కార్యక్రమంలో ప్రసంగిస్తూ అన్నారు. [illegible] కార్యక్రమాన్ని అంతర్జాతీయ స్త్రీ శిశు సంవత్సరం పూర్వకంగా ఏర్పాటు చేశారు. స్త్రీ శిశు సంక్షేమ కార్యక్రమ ఉద్దేశ్యం ప్రజలలోనెలకొనివున్న ఆడా మగ బేధాభిప్రాయాలను తొలగిస్తూ, పురుషులకంటే స్త్రీలు ఏమాత్రం తీసిపోరనే నిజాన్ని తెలియచేయడమేనని మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలు పెంచుతూ, వారికి విద్యాబుద్ధులు నేర్పించే ప్రవర్తన తల్లిదండ్రులు అలవర్చుకోవాలని సందేశమిచ్చారు. 50 శాతం వున్న మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిన ప్పుడే సమాజం ముందుకు పోతున్నట్లని బాలిక సేవాపథకంలో ఆరు నుండి 16 సంవత్సరాల మధ్యవయస్సు బాలికలను ఎంపికచేసి, వారికి విద్య నేర్పుతారని తెలిపారు. జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ కె. రోశయ్య,ఖాదీబోర్డు సభ్యుడు శ్రీ బి.సి. రామన్న, మాజీ సబ్‌జడ్జి శ్రీమతి బద్రమ్మ, రాజన్, శ్రీమతి సి.సి. మణిలమ్మ, మాజీ మంత్రి శ్రీమతి రుక్మిణీదేవి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 500 మంది బాలికలు, 250 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామభూమి-బాబరీమసీదు శాంతియుత పరిష్కారనిర్ణయానికి హర్షం

అనంతపురం, డిశంబరు 6: విశ్వహిందూపరిషత్, ఆల్ ఇండియా బాబ్రీ మసీదు యాక్షన్ కమిటీ రామజన్మభూమి-బాబ్రీ మసీదు వ్యవహారాన్ని శాంతియూర్వకంగా పరిష్కరించుకోవాలని నిర్ణయించడం పట్ల జిల్లా పౌర సంఘం అధ్యక్షులు శ్రీ పి. నారాయప్ప హర్షం వ్యక్తం చేశారు. వారి సూచనల మేరకు ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

యు.బి.ఎస్. ఆధ్వర్యంలో టీకాలు

కదిరి, డిశంబరు 6: కదిరి పురపాలకసంఘంలో మౌలిక సేవాపథకం (యు.బి.ఎస్.) క్రింద చిన్నపిల్లలకు రెండురోజులు డి.పి.టి, పోలియో, బి.సి.జి., మీజల్స్, టీకాలను ఉచితంగా వేశారు. కదిరి మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎన్.ఎం.ముజవర్ ఆలి ఈ కార్యక్రమాలను పరిశీలించారు. దాదాపు 500మంది పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేశారు.

కదిరి పట్టణ మౌలిక సేవాపథకం కార్యకర్తలు శ్రీమతి జి.సావిత్రి, శ్రీమతి వెంకటలక్ష్మి ఈ కార్యక్రమాన్ని పేదప్రజల మధ్యకు తీసుకొనివెళ్ళి ప్రచారంచేసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం సిబ్బందితో పాటు కదిరి ఇన్‌చార్జి మునిసిపల్ కమిషనర్ శ్రీ బి.హొన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు. (కం)

ఆదోనికిరోజ్‌గార్ నిధులపంట

ఆదోని, డిశంబరు 6: ఆదోని మున్సిపాలిటీ జవహర్ రోజ్‌గార్ నిధులక్రింది 25 శాతంకంటే రు.3.68 లక్షల సబ్సిడీక్రింద మంజూరైనట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీ ఆంజనేయులు తెలిపారు. మిగిలిన 75 శాతం బ్యాంకులు రుణంక్రింద ఇస్తారు. అందుకుగాను 2271 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎస్.టి.లనుండి 90, బి.సి.లవి 604, ఎస్.సి.లవి 339, ఓ.సి.లవి 961, స్త్రీలనుండి 293 వచ్చాయని ఆయన చెప్పారు. దరఖాస్తుపారాలుత్వరలోనే బ్యాంకు మేనేజర్లకు పంపడం జరుగుతుందని, డిసెంబర్ మొదటి వారంలో బ్యాంకర్లు అభ్యర్థుల ఇంటర్వ్యూలకు తారీకులను నిర్ణయిస్తారని, బ్యాంకు మేనేజర్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ఇంటర్వ్యూ నిర్వహించే సభ్యులని మున్సిపల్ కమిషనర్ శ్రీ ఆంజనేయులు తెలిపారు. (కం)

మెదడువాపురాకుండా ఉచితంగా మందులపంపిణీ

అనంతపురం, డిశంబరు 6: జిల్లాలో మెదడువాపు వ్యాధి విస్తృతంగా ప్రబలినట్లు తెలుస్తోంది. పట్టణంలోకూడా ఈ వ్యాధి వచ్చే అవకాశాలు వున్నాయనీ, వ్యాధి రాకుండా బెలడోనా-200 ఎంతో శక్తివంతంగా పనిచేస్తుందని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, కమీషనర్ ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని మాతాశిశుసంరక్షణ కేంద్రాలలోనూ, పాఠశాలలోనూ ఈ మందుని ఉచితంగా పంపిణీ చేస్తున్నారనీ, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనీ వారు విజ్ఞప్తి చేశారు.

పోలీసు విధులలోరాజకీయబెడదతగ్గాలి

జమ్మలమడుగు, డిశంబరు 6: గ్రామాలలో గాని, పట్టణాలలో గాని పోలీసు తమ విద్యుక్తధర్మాన్ని బాధ్యతాయుతంగా, నైతికంగా చట్టాలమేరకు నెరవేర్చాలంటే నేడు అతిగావున్న రాజకీయపత్తేల జోక్యం బాగా తగ్గాలి అంటూ కడపజిల్లా ఎస్.పి.కెప్టెన్ కె.విజయేందర్ రెడ్డి గత బుధవారం జమ్మలమడుగు పట్టణానికి అధికారయుక్తంగా వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

రాష్ట్రంలో మారుమూల గ్రామాల నుండి పెద్ద పెద్దపట్టణాల వరకు నేర ప్రవృత్తి పెరుగుటకు రాజకీయపత్తేల జోక్యమే ఒక కారణమని అయితే ప్రజలు చైతన్యవంతులు అయి రాజ్యాంగపరంగా తమకు సంక్రమించిన హక్కులను తెలుకొనకపోవటం మరో ముఖ్య కారణం అన్నారు. ప్రతిపౌరుడు తన హక్కులతోపాటు సమాజంలో ఒక మంచి పౌరునిగా తాను పాటించవలసిన విధులను కూడా గుర్తించుకుంటే అనలు నేరాలు అంటూ జరగవు. అంతేగాకుండా ప్రజలు పోలీసు బలగాలపై ఆధారపడవలసిన పనివుండదు. చట్టపరమైన విధులను నేరవేర్చుటకు మాత్రమే పోలీసుశాఖకు అధికారం వున్నదని, ఈ చట్టాలను అమలుపరిచే అధికారం, వాటిని పాటించమని పోలీసులను శాసించే అధికారం "న్యాయపతి అధికారం" (మెజిస్ట్రేయిల్ పవర్)గల తాసిల్దారులు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు, కలెక్టర్లు మాత్రమే అన్నారని,వారి పరిధిలో సామాజిక పరిరక్షణకు, పౌరహక్కులను కాపాడుటకు విస్తృతమైన చట్టాలు వున్నాయని న్యాయవాదులే వారిని [illegible] గాహనచేసుకొని సామాన్య [illegible] చట్టాలమేరకే తమకొని దుష్టులను శిక్షించాలని నేడు అలా ఉద్భవించిన వినియోగదారుల హక్కుల సంఘం ప్రతిజిల్లాలో పనిచేయుచున్నదని ఆయన అన్నారు.

-కడప ఎన్.పి.

దత్తాత్రేయ విగ్రహావిష్కరణం

అనంతపురం, డిశంబరు 6: పాతపూరిలోని దత్తాత్రేయ తిలయంలో ఉత్సవ విగ్రహాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీ డి. ఒబులప్ప ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ నిర్మాణానికి 7 వేల రూపాయల వ్యయం అయ్యాయి. దత్త జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ జరిపారు. శ్రీ వీరభద్రాచారి ఈ విగ్రహానికి రూపకల్పన చేశారు.

మహబూబాబాద్ మజ్దూర్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా రామారావు

మహబూబాబాద్, డిశంబరు 6: ఎ.పి.ఎస్.ఆర్.టి.సి మహబూబాబాద్ డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ గౌరవ అధ్యక్షునిగా పట్టణ కాంగ్రెస్(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ పెనుగొండ రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు డిపో సెక్రటరీ శ్రీ ఎం.ఉస్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థి దశనుండి శ్రీ రామారావు



రాజకీయాల్లో పాల్గొంటూ పార్టీకి ఎనలేని సేవచేసి మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీతో మన్ననలను పొందారు. కార్మిక నాయకునిగా ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని శ్రీ ఉప్పలయ్య ఆకాంక్షను వ్యక్తం చేశారు.

వచ్చే సంవత్సరం జనవరి మొదటి వారంలో జరిగే ఆర్.టి.సి ఉద్యోగుల యూనియన్ ఎన్నికలలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని నరంగిలో డివిజన్‌లోని పలు డిపోలకు సంబంధించిన నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకత్వాన్ని గెలిపించాలని శ్రీ రామారావు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

దినఫలం

శుక్రవారం
7-12-1990
గంటల పంచాగము

శ్రీ ప్రమోద నామ సం. మార్గశిర మాసం, బ. షష్ఠి : గురువారం.

1990వ సంవత్సరము డిసెంబరు 7, శుక్రవారం, శుక్ర : బ. షష్ఠి : రా. 8-14, ఆశ్లేష : వ. 2-03, వర్జ్యం: రా. 1-56 మొదలు 3-31 వరకు.

1990వ సంవత్సరము డిసెంబరు 8, శనివారం, శని : బ. సప్తమి : సా. 7-36, మఘ : వ. 1-51, వర్జ్యం: రా. 10-02 మొదలు 11-40 వరకు.

మేషం : వ్యాపార రీత్యా లోటు లేదు. చాలాకాలంగా జరుగని ఒకానొక వ్యవహారం ఈనాడు సానుకూలంకానున్నది. యత్న కార్యసిద్ధి, ద్రవ్యాదాయం లేకపోలేదు.

వృషభం : పత్రికా రంగాన ప్రసిద్ధియున్నది. పాత్రికేయులకు సదవకాశాలున్నాయి. అపూర్వ వస్తు సేకరణకు అస్కారమున్నది. చలన చిత్రరంగాన సదవకాశాలున్నాయి, గ్రహించాలి.

మిథునం : అధికారమందు వృద్ధి. ఆదాయమున్నది. వ్యాపారం సాంగంగా జరుగనున్నది. ఆలోచన ప్రకారమే సర్వం సానుకూలంకానున్నది, వ్యయమున్నది గ్రహించాలి.

కర్కాటకం : నూతన వ్యవహారాలు లాభదాయకమవుతుంది. ధన వ్యయం అయినా ఒకానొక వ్యవహారం సానుకూలంకాగలదు, గ్రహించాలి.

సింహం : వ్యవహార రీత్యా సదవకాశాలున్నాయి. వ్యాపారమందు అనుకూలించుమార్గాలున్నాయి. సభా మర్యాదయున్నది. కళారంగాన సదవకాశాలున్నాయని గ్రహించాలి.

కన్య : సభాగౌరవమున్నది. ఆదాయమందు అభివృద్ధి చేకూరుటగమనింపదగిన అంశం. ప్రభుత్వపరంగా రావలసిన డబ్బు అందుతుంది.

తుల : లావాదేవీలందు, వృత్తియందు, ఉద్యోగమందు మీకు అనుకూలతయున్నది. విద్యావంతుల సహాయం లేకపోలేదు. పరిస్థితులు అనుకూలించగలవు.

వృశ్చికం : వ్యవహారరీత్యా అనుకూలం. చలనచిత్ర రంగాన ప్రసిద్ధుల సాయమున్నది. ముందుకు సాగగ

స్వాతంత్ర్యయోధుల సమావేశం

హైదరాబాద్, డిశంబరు 6: ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్యసమరయోధులసంక్షేమసంస్థ కార్యవర్గ సభ్యుల సమావేశంనింబోలిఅడ్డలో సంస్థ కార్యాలయంలో నవంబర్ 30న జరిగినది. సంస్థ అధ్యక్షులు శ్రీ కె.ప్రేమరాజ యాదవ్ అధ్యక్షతవహించారు.

చర్చలలో శ్రీ అడుసుమిల్లి క్రిష్ణ మూర్తి శ్రీ జయచంద్రజైన్, శ్రీ డి. రామస్వామి ప్రభృతులు పాల్గొన్నారు.అనంతరం వివిధాంశములపై తీర్మానమును ఏకగ్రీవంగా ఆమోదించారు.

జంటనగరాలలో పోలీసు అధికారులను ప్రభుత్వం తరచు ఒకచోటు నుండి ఇంకొకచోటికి మార్చుచుండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. తమ కష్టనిష్ఠూరాలను చెప్పుకొన్న ప్రజల విజ్ఞాపనపత్రాలను చదివేటంత సమయం కూడా ఇవ్వకుండా అధికారులను మార్చుటం ప్రభుత్వ అసమర్థతకు, సమస్యలపట్ల నిర్లక్ష్యానికి గుర్తుగా కనబడుతున్నది. ఇటీవల మూడు నాలుగు మాసాలకాలంలో ముగ్గురు కమీషనర్ల బదిలీ ఈ అసమర్థతనే రుజువుచేస్తున్నది. ఇది ప్రజాక్షేమం కోసం కాక ప్రభుత్వం తమ రాజకీయప్రయోజనం కోసం చేస్తున్నట్లుగా ప్రజలు భావిస్తున్నారు. కనుక ఇలాంటి చర్యలను వెంటనే మానుకొని ప్రజాక్షేమంపైపు వారి సమస్యలపైపు దృష్టిమళ్ళించి తగి నచర్యలు తీసుకోవలసిందిగా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

గత సంవత్సరకాలంలో జంటనగరాలలో మునిసిపల్ పారిశుధ్య విభాగం సంపూర్ణంగా తన కార్యక్రమాలను నిలుపుజేసుకున్నట్లు అనిపిస్తుంది. మునిసిపల్ వెత్తాచెదారం, మురికి డ్రైనేజీలలో మిగులు ఎక్కడిదక్కడే పేరుకుపోయి గృహ ప్రదేశాలు, రోడ్లు, బజార్లు ఇతర పబ్లిక్ పరిసరాలన్ని కాలుష్యంతో నిండిపోయి అంటురోగాలు ప్రబలుతున్నవి. మునిసిపాలిటీ వారికి ఈ పారిశుధ్య కార్యనిర్వహణకు తగిన వాహనాలు, సిబ్బంది కొరతగా వున్నదని అందువల్ల వారు తమ అసమర్థతను తెలియజెస్తున్నట్లుగా వున్నది. ఈ అధ్వాన్నపుస్థితిని కార్పొరేషన్‌వారు, రాష్ట్ర ప్రభుత్వం గమనించి కూడా తమకు పట్టనట్లుగా ఊరకుండుట శోచనీయం. స్వాతంత్ర్య సమరయోధులసంఘం ఈ నిర్లక్ష్యధోరణికి తమ నిరసనను తెలియజేస్తున్నది. వెంటనే ప్రభుత్వం మునిసిపల్ కార్పొరేషన్‌ను మేల్కొని యుద్ధప్రాతిపదికపై ఈ కాలుష్యనివారణకు తగిన చర్యలను తీసుకోవలసినదని అలా తీసుకోనట్లైతే మహాత్మాగాంధీజీ వర్ధంతి దినమైన జనవరి 30 నుండిపన్నుల నిరాకరణోద్యమాన్ని చేపట్టాలని ప్రజలకు పిలుపునిస్తున్నది అని మరో తీర్మానంలో తెలిపారు.

పింఛను, పనివాళ్ళు, మెడికల్ బిల్లులు మున్నగు అంశాలపై తీర్మానాలు చేశారు.

పెన్నార్‌స్టీల్స్‌లిమిటెడ్

హైదరాబాద్, డిశంబరు 6: గత సెప్టెంబర్‌తో ముగిసిన 6నెలల కాలంలో పెన్నార్‌స్టీల్స్ లిమిటెడ్: నిర్వహణ, సాధించిన విజయాలు మెచ్చదగినవి. మొత్తం అమ్మకాల విలువ రు.933 లక్షలు, లాభం రు.224 లక్షలు. నగదు లాభం రు.104 లక్షలు. డిప్రిసియేషన్ రు.29లక్షలు పోను నికరలాభం పన్నుకుముందు రు.75లక్షలు, ఆ పిదప రు.51లక్షలు.

నాగార్జునఫైనాన్స్

సెక్యూరిటీలు ఎక్స్‌ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా మర్చంట్ బాంకింగ్ కార్యకలాపాలు సాగించేందుకు నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్:కు అనుమతినిచ్చింది. ఈ గుర్తింపు పొందిన తొలి కంపెనీ మన్నార్గుడిలో యిదే హైదరాబాద్‌లో వున్నందున చిన్న, మధ్యతరహా కంపెనీలకు సేవలు అందించడానికి వీలు కలుగుతుంది.

గత ఆరుమాసాలలో యీ కంపెనీ మంచి ఫలితాలు సాధించింది. పన్నులు చెల్లించాక లాభం రు.87లక్షలు. టర్నోవర్ రు.721 లక్షలు. మొత్తం వ్యాపారం లావాదేవీలు రు.100కోట్లు దాటింది. దేశంలోని ఆరు ప్రముఖ ఫైనాన్సు కంపెనీలలో ఇది ఒకటి అని [illegible]

ఇటీవల రైట్స్ ఇస్యూకి పరిమితి మించి వసూళ్లు జరిగాయి: మొత్తం మూలధనం రు.660 లక్షలకు అందుకున్నది. అద్దె కొనుగోలు, లీజింగ్ వ్యాపారాలేగాక ఇప్పుడు పోర్ట్‌ఫోలియో నిర్వహణ, కార్పొరేట్ సలహాసేవలు, రియల్ ఎస్టేట్ వంటి కార్యకలాపాలు కూడా సాగిస్తున్నది.

విద్యార్థులకుపోటీలు

విజయనగర్ జూనియర్ కళాశాల కాలేజ్ ఆఫ్ కామర్స్ విజయలక్ష్మీ ఎథిక్స్మాలు భారత వికాస పరిషత్‌లు సంయుక్తంగా స్వామి వివేకానంద 126వ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా డిసెంబరు 5న విజయనగర్ కాలనీలోని విజయనగర్ జూనియర్ కళాశాలలో జంట నగరాలలోని ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషలలో వ్యాసరచన వక్తృత్వపోటీలు, క్విజ్ పాటలపోటీలు నిర్వహించబడతాయి. ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులకు వరుసగా "వాతావరణ కాలుష్యము నివారణ చర్యలు", "భారత దేశమునకు భవ్యదేశముగా రూపొందించుట ఎట్లు" "సామాజిక న్యాయము ద్వారా దేశప్రగతి" అనే అంశములలో వ్యాసరచన, "యువతకు వివేకానందుడు ఇచ్చిన సందేశము" జాతీయ సమైక్యతకు మతము ప్రతిబంధకమా? "ప్రసారసాధనాలు స్వయంప్రతిపత్తి" అనే అంశములపై వక్తృత్వపోటీలు జరుగుతాయి. దేశభక్తి, దైవభక్తి, జానపదపాటలలో పోటీలు ఇంగ్లీషులో క్విజ్ పోటీలు నిర్వహించబడుతాయి.

దాశరథి వర్ధంతి

ఆంధ్రప్రదేశ్ యువ సంఘర్షణ సమితి ఆధ్వర్యములో ఆస్థాన ప్రముఖ కవి శ్రీదాశరథి వర్ధంతి సభ సికింద్రాబాద్‌లోని వెస్ట్‌మారడ్‌పల్లిలో గల మునిసిపల్ కమ్యూనిటీ హాల్‌లో జరిగినది.

ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు ప్రముఖులు హాజరై దాశరథికి నివాళులు అర్పించారు. సాహిత్యరంగానికి, చలనచిత్ర రంగానికి డాక్టరు దాశరథి చేసిన సేవలను వారు ప్రశంసించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య బి. ఎల్లా రెడ్డి, హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాయానికి చెందిన ఆచార్య యం.కె.మీనన్, న్యాయవాదులు శ్రీయుతులు టి. మోహన్‌రావు, శ్రీ అశోక్ చక్రవర్తి, శ్రీ కె. శ్రీహరి రచయిత శ్రీమతి డి. శోభకుమారి తదితరులు సభలో ప్రసంగించారు.

ఈ సందర్భముగా జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ యువ సంఘర్షణ సమితి అధ్యక్షులు శ్రీ చలువాది విజయానందరావు అధ్యక్షత వహించారు.

ఎంట్రిపాస్: ఏజంట్ల నిరసన

హైదరాబాద్, డిశంబరు 6: తెలుగునాడు మోటారువాహనాల ప్రతినిధులసంఘం కార్యదర్శి శ్రీ గులాం అహమద్ 'సలీం ఒక ప్రకటనలో కడాగా శాఖ జాయింట్ కమీషనర్, సంయుక్తరాష్ట్రదర్శి ఏజంట్లపట్ల చూపే వైఖరిని నిశితంగా విమర్శించారు. కార్యాలయంలో ఏజంట్ల ప్రవేశం నిరోధించడంపట్ల నిరసన తెలిపారు.

ఎంట్రిపాస్‌పద్ధతి అమలులోనుండగా హైకోర్టు నుండి 'స్టే' ఉత్తర్వు తెచ్చామని, అయినా అధికారులు ప్రవేశం యివ్వడంలేదని తెలిపారు. కడాగా మంత్రి కల్పించుకుని హైకోర్టుతీర్పు వచ్చే వరకు ఏజంట్లకు అవకాశం కల్పించవలసిందిగా కోరారు. లేదంటే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తామని ప్రకటించారు.

దళారీ విధానం రద్దుకై హమాలీల పోరాటం

హైదరాబాద్, డిశంబరు 6: భారతదేశంలోనే అతిపెద్దదైన రామగుండం భారత ఎరువుల కార్మాగారం (ఎఫ్.సి.ఐ.) లో గత పదేళ్ళుగా హమాలీలుగా పనిచేస్తూ సరియైన జీవన భృతి లేనందున గత నాలుగునెలల నుండి యాజమాన్యానికి కార్మికులకు మధ్య దళారీ విధానంపద్దని స్వయంగా యాజమాన్యమే వేతనాన్ని చెల్లించాలని పోరాడుతున్నామని ఎఫ్.సి.ఐ. హమాలీల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పారిసింగ్ తెలిపారు.

ఈ తరుణంలోనే గత ఎనిమిదేళ్ళుగా ఈ ప్రాంతంలో ఏకఛత్రాధిపత్యంగా భారత ట్రాన్సుపోర్టు కంట్రాక్టు సంస్థ తమ జీతాలను చెల్లించకుండా ఈనెల 9వ తేదీన పారిపోయాడని దీంతో యాజమాన్యం హమాలీలతో చర్చిస్తూ మధ్యదళారీ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పి తిరిగి ఈ నెల 22న పత్రికలలో ప్రకటనలు ఇస్తూ టెండర్లు పిలిచారని ఈ విధంగా యాజమాన్యం రెండు నాల్కల ధోరణి అవలంభిస్తుందని ఆయన అన్నారు.

ఏ కాంట్రాక్టరూ తమ హమాలీ సంఘాన్ని సంప్రతించాలి టెండరు తీసుకోవడం, తమతో సంప్రదించక కంట్రాక్టరుగాని, కార్మికులు గాని పనిచేయడానికి నిర్ణయం తీసుకున్న ఎడల తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

అంధుల పాఠశాలలో ఉద్యోగాలకు వెంటనే నియామకాలు చేయాలి

హైదరాబాద్, డిశంబరు 6: నగరంలోని దారుషఫాలాలోగల అందుల పాఠశాలలో ఏర్పడిన ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ యువ సంఘర్షణ సమితి ముఖ్యమంత్రి డాక్టరు శ్రీ యం. చెన్నారెడ్డి విజ్ఞప్తి చేసింది.

ఈ పాఠశాలలో గత దశాబ్దం కాలంలో వివిధ కారణాల వల్ల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది ఖాళీలు ఏర్పడ్డాయని, వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని యువ సంఘర్షణ కమిటీ అధ్యక్షులు శ్రీ చలువాది విజయనాందరావు తెలియజేశారు.

అంధుల పాఠశాలలో ఏర్పడిన ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని విద్యార్థులు అనేక ఆందోళనలు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు.

పాఠశాలలో ఏర్పడిన ఉపాధ్యాయ ఖాళీలవల్ల విద్యార్థులు విద్యా సంవత్సరము నష్టము జరుగుతున్నదని వారి ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వము తగిన చర్య తీసుకోవాలని కోరారు.

మీనా చర్యలు ఖండిస్తూ వాల్‌పోస్టర్లు

మెదక్, డిశంబరు 6: (నవవార్త) నిజామాబాద్‌జిల్లా ఎస్.పి.రఘుబీర్ ప్రసాద్ మీనా జిల్లాలోని గ్రామాలను దిగ్బంధనం చేసి ప్రజా ఆస్తులను ధ్వంసం చేస్తూ 'సాదా' పేరుతో గ్రామాలను దోచుకుంటూ బందిపోట్లను మరిపిస్తున్న ఎస్.పి. మీనా చర్యలను ఖండించాలని పీవుల్స్‌వార్ వాల్‌పోస్టర్లతో పేర్కొన్నది.

మెదక్‌జిల్లా మెదక్ మండల పరిధి జిల్లా సరిహద్దు గ్రామాలలో పీవుల్స్ వార్ నిజామాబాద్ జిల్లా కమిటీ పేర ముద్రించిన వాల్‌పోస్టర్లు విస్తృతంగా వెలిశాయి. వాటికి తోడు కరపత్రాల ప్రచారం కూడ సాగుతుంది.

వాల్‌పోస్టర్లలో బూటుకవు ఎదురు కాల్పులను నిరూపించే చిత్రపటాలతో కూడిన పెద్దపైజు వందల కొలది పోస్టర్లు గ్రామాలలో కనబడుతున్నాయి. ఒకే రోజు అర్ధరాత్రివేళలో గ్రామగ్రామాన ఇంటింటా కరపత్రాలు వెలిశాయి. గణేశ్ నాయకత్వంలోని సాయుధ రైతాంగగెరిల్లా దళం ఈ మేరకు బహిరంగ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూన్నారని స్పష్టంగా తెలిసింది. నక్సల్ వదలి వేసిన వాల్ పోస్టర్లకట్టలను పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. పీడితుల ఆకలిని ఖాకీల తుపాకులు తీర్చవని వాల్‌పోస్టర్లలో పేర్కొంది. నిర్బంధాలు, పారాబాలు ఆగవని వార్ పేర్కొంది. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలో భాగమే వెల్లుల, తిప్పాపూర్, మదనపల్లి ఎన్‌కౌంటర్లు పేరుతో జరిగిన హత్యయని వార్ అభివర్ణించింది.

ఆవందలాది మంది పోలీసులతో గ్రామాలను దిగ్బంధనం చేసి నాజీల కాన్‌సంట్రేషన్ క్యాంప్‌లను మరిపిస్తూ పట్టపగలు ప్రజల ముందు బాహాటంగా విప్లవ కార్యకర్తలను కాల్చివేస్తున్న ఎస్.పి. మీనా హంతక చర్యలను ఖండించాలని వార్ పిలుపునిచ్చింది. ప్రజా ప్రభుత్వంగా డబ్బా కొట్టుకుంటుండగా జిల్లాలో రోజుకోరకమైన హెచ్చరిక ప్రకటనలతో కాల్చివేత ఉత్తర్వు జారీ చేస్తూ బహిరంగసభలకు, సమావేశాలపై దాడి చేస్తూన్న ప్రభుత్వం ద్వంద రీతిని నిరసించండంటూ వార్ కోరింది. గ్రామాల్లో పోలీసులు దోచుకున్న సొమ్మును బలవంతపు చందాలుగా చిత్రీకరిస్తూ భూస్వాములు దాడిని రాడికల్స్‌పై ప్రజల దాడిగా అభివర్ణిస్తూ కేసులు బనాయిస్తూ లొంగుబాట్లంటున్న పోలీసు అధికారుల గోబెల్స్ ప్రచారాన్ని తిప్పికొట్టండని వార్ కోరింది. పోలీసు అధికారుల అండతో గుండా ముఠాలను ఏర్పాటు చేసి ప్రజలు, ప్రజాసంఘాల నాయకులపై దాడులు చేస్తున్న 'భూస్వామ్యాల్లార బిదార్దార్' అంటూ పీడిత ప్రజల పోరులో మీరు మట్టి కరువక తప్పదంటూ పోస్టర్లలో 'వార్' హెచ్చరించింది.

చంద్రబాబువిమర్శలు హాస్యాస్పదం

హైదరాబాద్, డిశంబరు 6: : మండలాలు రద్దుచేస్తే రక్తపాతం సృష్టిస్తాం అని శ్రీ చంద్రబాబునాయుడు చేసిన ప్రకటనను ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ డి. రమేష్‌రెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు.

బాధ్యతాయుతమైన శాసనసభ్యుడై వుండి ప్రజాస్వామ్యవిలువలకే గొడ్డలిపెట్టులాంటి దౌకబారు ప్రకటనలు చేస్తున్న శ్రీ చంద్రబాబునాయుడు ప్రజాజీవితానికి అనర్హుడని ఆయన విమర్శించారు.

అవినీతికే కొత్త అర్థం చెప్పిన చంద్రబాబునాయుడు తెలుగుదేశం పాలనలో పాల్పడిన అవినీతి, ప్రభుత్వ వ్యవహారాలలో చేసుకున్న జోక్యం ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అందరికీ తెలుసని ఆయన అన్నారు.

బాలసేవికాటీచర్లకు మరోసారి పరీక్షకు అనుమతి

హైదరాబాద్, డిశంబరు 6: : రాష్ట్రంలో వివిధ మేనేజిమెంట్లలో 5నెలల టీచర్స్ ట్రైనింగ్ (టి.ఎస్.ఎల్.పి) తప్పిన బాలసేవికా ట్రైండు టీచర్లకు మరోసారి పరీక్షకు అవకాశం కలిగించాలని సేవా విజ్ఞప్తిని ఆమోదించి ప్రభుత్వం 27న ఉత్తర్వు జారీచేసిందని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి శ్రీమతి మార్పు బాలకృష్ణమ్మ తెలియచేశారు.

500మంది బాలసేవికా పరీక్ష తప్పినందున మైన్స్‌కోటా పొందక, పొందనవారు ఇంక్రిమెంట్లు లేక ఉద్యోగభద్రత కూడా లేనివారు పై ఉత్తర్వులవల్ల లాభం పొందగలరని శ్రీమతి బాలకృష్ణమ్మ వివరించారు. అలాగే పేనల్ టీచర్లకు ఉద్యోగనియామకం చేయాలని విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వుపై పంచాయతీరాజ్ శాఖ దానిని ఎదిరించేస్తూ జి.ఓ. 28న జారీచేసిందని జిల్లా ప్రజాపరిషత్‌లు ప్రిపేర్‌చేసిన పేనల్ టీచర్లనందర్ని అపాయింటు చేయాలని ఉత్తర్వులు జారీచేసినట్లు శ్రీమతి బాలకృష్ణమ్మ మరో ప్రకటన ద్వారా తెలియజేశారు.

గిరిజన నృత్య అకాడమీ

హైదరాబాద్, డిశంబరు 6: : నానాటికి అంతరించిపోతున్న జానపద గిరిజన కళా రూపాలను పరిరక్షించి, వాటిని భావితరాల వారికి అందించే మహత్తర కృషిలో భాగంగా జంటనగరాలలోని 12 సం. నుండి 28 సం.ల మధ్య వయస్సుగల యువతి యువకులకు సాంప్రదాయసిద్ధమైన గిరిజన జానపద నృత్యరీతులలోనే కాకుండా సంగీతం, ఆహార్యం, దుస్తులు, ఆభరణాల తయారీ వంటి కళల్లో నిష్ణాతులైన వారితో శిక్షణ ఇప్పించే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ గిరిజన నృత్య అకాడమీ గత ఐదు ఏళ్ళుగా కొనసాగిస్తున్నది.

ఈ కార్యక్రమాన్ని మరింత ఉద్ధీపనతో పెద్ద ఎత్తున చేపట్టడానికి నిర్ణయించడమైనది. ఇందుకనుగుణంగా జంటనగరాలలోని ఎక్కువ కేంద్రాలలో ఈ ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించాలని తలపెట్టడం జరిగింది.

పొన్నాపురంకాలనీకి రోడ్డులేదు

నంద్యాల, డిశంబరు 6: నంద్యాల్లోని జె.వి.ఆర్.నగర్ నుండి పోన్నాపురం కాలనీకి ఏర్పాటు చేసిన రోడ్డుకు అడ్డంగా గుంటలు త్రవ్వి రాకపోకలకు ఆటంకం కల్గించినందువలన కాలనీవాసులు నంద్యాల పట్టణానికి వచ్చేందుకు, నిత్యావసర వస్తువులు తెచ్చుకొనేందుకు, రవాణా సౌకర్యం లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు అఖిల భారత వడ్డె సమాజం మాజీ అధ్యక్షుడు శ్రీ వి.ఎల్లప్ప ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యవసాయశాఖమంత్రి శ్రీ సమరసింహారెడ్డితో సమావేశమైన చైనా ఉన్నతస్థాయి వ్యవసాయ ప్రతినిధి బృందం.

నకిలీలపట్ల అప్రమత్తంగా ఉండమని రాడికల్స్ హెచ్చరిక

రామగుండం, డిశంబరు 6: కరీంనగర్‌జిల్లా గోదావరిఖనిలో గత నెలలో లాల్ బహదూర్‌నగర్‌లోని శ్రీ శ్రీనివాస థియేటర్‌ను కొంత మంది నకిలీలు రాడికల్స్ పేరుతో ధ్వంసం చేయడం జరిగిందని దీంతో సినిమా థియేటర్ ధ్వంసం పట్ల రాడికల్స్ ప్రమేయం ఉందని ప్రజలు, థియేటర్ యజమానులు సమ్మారని కాని వాస్తవానికి అట్టి ధ్వంసానికి తమకు ఎలాంటి సంబంధం లేదని గుర్తు తెలియని నకిలీలు రాడికల్స్‌పేరుతో చేసిన దుష్చర్యలని రాడికల్ యువజన సంఘం కోల్ బెల్ట్ ఏరియా కార్యదర్శి శ్రీ మనోహర్ తెలిపారు.

అంతే కాక లారీ యాజమాన్యాలను హెచ్చరిస్తూ తన పేరుతో వచ్చిన పత్రికా ప్రకటనకు తన ఎలాంటి సంబంధంలేదని, నకిలీలు తమ పేరుతో ఇచ్చిన ప్రకటన చూశాక బెంబేలెత్తిన లారీ యజమానులు తమ కష్టనష్టాలను తెలుపుతూ కరపత్రాలు చేశారు. అన్నలకు విజ్ఞప్తి పేరుతో వేసిన కరపత్రంలో తమ ఇబ్బందులను సమస్యలను తెలిపారు. తమ సమస్యలను తెలిసికోకుండా ఎవరో గిట్టనివారు చెప్పిన మాటలు నమ్మి రాడికల్స్ ఇలాంటి హెచ్చరికలు చేయడం భావ్యం కాదని తెలిపారు.

ఆ కరపత్రం తమ దృష్టికి వచ్చిందని, తాము ఏ పనిచేయాలన్న పూర్తిగా సమస్యను అధ్యయనం చేసి సరైన దృక్పథంతో పరిశీలించిన మీదటనే నిర్ణయాలు తీసుకుంటామని, ఒకరు చెప్పిన మాటలు నమ్మి నిర్ణయాలు తీసుకోవాలని, లారీ యజమానుల విషయంలో ఏవైన చర్యలు చేపడితే లారీ యజమానుల అసోషియేషన్‌కు ముందుగా లేఖ పంపిస్తామని వారికి ఉత్తరాలు అందకుండ వట్టి పత్రికా ప్రకటనలు వస్తే అవి నకిలీల చర్యగా భావించాలని ఆయన లారీ యజమానులకు తెలిపారు.

ఇలాగే ఎఫ్.సి.ఐ. సమీపంలోని ఎర్కలపల్లి గేటు సమీపంలోని గ్రామాలలో కొంత మంది యువకులు ఒక ముఠాగా ఏర్పడి రాడికల్స్ పేరుతో గ్రామాలలో దొంగతనాలు చేస్తూ మహిళల పుస్తెలతాళ్ళు కూడ దొంగిలిస్తూ ఇండ్లలో దొరబడి నానాభీబత్సం సృష్టిస్తున్నారు.

ప్రజలను నానా హింసలకు గురిచేస్తూ రాడికల్స్ పట్ల ప్రజలకున్న అభిమానాన్ని చెడగొట్టడానికి యత్నిస్తున్నారని, గోదావరిఖని ఓట్లణంలో కూడా కొంతమంది తమ పేరుతో పత్రికా ప్రకటనలివ్వడం వివిధ ధ్వంసాలకు పాల్పడడం లాంటి చర్యలు చేపడుతూ ప్రజలను ప్రక్కదారి పట్టిస్తున్నారని ఆయన తెలిపారు.

నకిలీలు ఇక మీదుట తమ ప్రవర్తనను మార్చుకొని సక్రమంగా మెగలని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రజా పంచాయితీలు పెట్టి వారిని పాతమార్గకతప్పదని శ్రీ మనోహర్ హెచ్చరిస్తూ నకిలీల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు.

అభివృద్ధిలేని జగిత్యాల

జగిత్యాల, డిశంబరు 6: :(నవవార్త) కరీంనగర్‌జిల్లా జగిత్యాల మున్సిపల్ పట్టణంలో అభివృద్ధి పనులన్ని కుంటుపడ్డాయని గత గురువారం జరిగిన జగిత్యాల మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో పులువురు కౌన్సిలర్లు విమర్శించారు.

సమావేశం ప్రారంభంకాగానే పనులు లేని పృథా చర్చలెందుకని కౌన్సిలర్ శ్రీ ఖాజబదురోద్దిన్ ఎజెండాకాపీని పంచివేశారు. ఏలోంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో తాము వార్డులలో ప్రజలకు ముఖం చూపలేకపోతున్నామని మహిళా కౌన్సిలర్లతో సహా అందరు కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. పనులు చేపట్టడంలో పక్షపాతంచూపిస్తున్నారని కొందరు కౌన్సిలర్లు ఆరోపించారు. మున్సిపల్ ఆర్థికవనరుల దృష్ట్యా పనులు చేపడుతునే ఉన్నామని చైర్మన్ శ్రీ పుప్పాల ఆశాలు కమీషనర్ శ్రీ ఖాజమొహిద్దిన్ చెప్పారు.

కాంట్రాక్టర్లకు సిమెంట్ ధరను పెంచే విషయమై గందరగోళం చెలరేగింది. పెరిగిన ధర కనుగుణంగా బిల్లు చెల్లించాలని కౌన్సిలర్ శ్రీ ఎలుగందుల కిషన్, శ్రీ సి.హెచ్. సూరయ్య శ్రీ దేవేందర్‌రెడ్డి కోరారు. మున్సిపాల్టీ సిమెంట్‌ను సరఫరా చేయాలని కూడా వారు కోరారు. ప్రస్తుతం కరీంనగర్ మున్సిపాల్టీ కాంట్రాక్టర్లకు సిమెంట్ సరఫరా చేస్తుందని అదే విధంగా జగిత్యాలలో కూడ సరఫరా చేయాలని శ్రీ రాజమల్లుగౌడ్ కోరారు. సిమెంట్ ధరను పెంచే డిమాండ్‌తో వైస్ చైర్మన్ శ్రీ కోటగిరి మురళి కూడ ఏకీభవించారు. మున్సిపాల్టీ సిమెంట్‌ను సరఫరా చేయడం కుదరదని చైర్మన్ శ్రీ ఆశాలు స్పష్టం చేశారు. కాంట్రాక్టర్ల నుండి స్వీకరించే ముడిపులు శాతాన్ని తగ్గించినైనా సిమెంట్ ధర పెరుగుదల ప్రకారం బిల్లు చెల్లించాలని శ్రీ బద్రాడ్డిన్ వ్యాఖ్యానించారు.

గాంధీనగర్ పాఠశాలస్థల ఆక్రమణ గూర్చి టి.పి.యస్. నిర్లక్ష్యం చేస్తున్నాడని కౌన్సిలర్ నక్కగంగారాం ఆరోపించారు. ఆక్రమణను తొలగించాలని శ్రీ దేవేందర్‌రెడ్డి శ్రీ రాజయ్య కోరారు.

గడియారం నలువైపుల మిగిలిన రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇప్పటికే పూర్తయినరోడ్లకు బిల్లు చెల్లించాలని శ్రీ ఎలుగందుల కిషన్ శ్రీ కోటగిరి మురళి కోరారు.

అన్‌స్టాండులలో మూత్రశాలల సమస్యను పరిష్కరించాలని శ్రీ ఉస్మాన్ కోరారు. (కం)

వసతులు కల్పించకుండా బకాయిలు వసూలు చేస్తున్నారు

జగిత్యాల, డిశంబరు 6: (నవవార్త) కరీంనగర్‌జిల్లా జగిత్యాల మండల నర్సింగపూర్ గ్రామంలోని జగిత్యాల అర్బన్ హౌసింగ్‌కాలనీ నివాసులు సుమారు వంద మంది మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ధర్నా జరిపారు.

గృహనిర్మాణసంస్థ వారు బకాయిలు తీర్చమని డిమాండ్ నోటీసులు పంపడంతో అసలు బకాయిలు రద్దు చేయాలని వారు కోరారు. కనీస సౌకర్యాలు విద్యుత్, మంచినీరు వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యల పరిష్కారంకొరకు గల అయిదు సంవత్సరాల నుండి అధికారులకు విన్నవిస్తున్నా ఫలితంలేదని వారు చెప్పారు. అన్నం లేక పస్తులుంటూ ఇబ్బందులను ఎదుర్కొంటున్న తాము బకాయిలు చెల్లించలేమని వారు వాపోయారు.

అంతరాం సర్పంచ్ శ్రీ యం. జీతేందర్‌రావు వారిని శాంతపరిచారు.

త్వరలో పాఠ్యపుస్తకాల మార్పు

హైదరాబాద్, డిశంబరు 6:: 1వ తరగతి నుండి 10వ తరగతికు గల తెలుగు వాచకాలను మార్పు చేసి వచ్చే విద్యా సంవత్సరము నుండి నూతన వాచకాలను ప్రవేశపెడుతున్నట్లు పాఠశాల విద్యా సంచాలకులతో జరిగిన చర్చల్లో అంగీకారము కుదిరిందని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు అధ్యక్షులు శ్రీ చంద్ర దామోదరనాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.వి. కోటేశ్వరరావు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

మాజీ ఎం.ఎల్.సి. శ్రీ ఎన్.టి.పి.వి. కూర్మాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ పియస్సార్ కృష్ణశాస్త్రి నాయకత్వంలో పండిత పరిషత్తు నాయకులకు పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ పి.వెంకారెడ్డితో పండితుల సమస్యలపై చర్చలు జరిగాయని అందులో గ్రేడు 1- భాషా పండితులకు డిసెంబరు 82 నుండి 15 సం.ల స్కేలు త్వరలో ఇచ్చుటకు అంగీకారం కుదిరిందని అట్లే 330 జి.వో. ప్రకారం గ్రేడు-1 స్కేలు తీసుకుంటున్న పండితులకు ఎఫ్. ఆర్ 22 బి ప్రకారం, పే ఫిక్సేషన్ చేయుటకై, కాంపోజిట్ కోర్సులో సంస్కృత భాషకు గరిష్ఠ మార్కులు 50 శాతం పెంచటానికి ప్రతి హైస్కూలులోను సంస్కృత పండితున్ని నియమించటానికి, అన్ని డిపార్టుమెంటు పరీక్షలు తెలుగులో నిర్వహించటానికి ఒప్పుకొన్నారని వారు తెలిపారు.

వర్చలలో పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పల్లా సత్యయ్య, హైదరాబాదు శాఖ అధ్యక్షులు శ్రీ తమటం లక్ష్మణగౌడు కూడా పాల్గొన్నారు.

"సత్యసాయి కళాక్షేత్ర" డిసెంబర్ 16న ప్రారంభం

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా దివ్య అవతార ప్రకటన స్వర్ణోత్సవాల సందర్భంగా డిసెంబర్ 16, సాయంత్రం చిక్కడపల్లి త్యాగరాయగాన సభ ఆడిటోరియంలో "సత్యసాయి కళాక్షేత్ర" అనే సాంస్కృతిక సంస్థను శ్రీ రామచంద్ర తుకారామ్ కాకడే ప్రారంభిస్తారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య చిరుదురాజు రామరాజు విచ్చేస్తారని, నాటి సమావేశమునకు శ్రీ తోలేటి వెంకట సుబ్బారావు అధ్యక్షత వహిస్తారని సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ గోవిందరాజు రాము మోహనరావు తెలియజేశారు.

సమావేశానంతరము సత్యసాయి కళాకారులచే "బాలసత్యసాయి" సంగీత నృత్యరూపకము ప్రదర్శించబడుతుంది. ఈ రూపకానికి నాట్య విశారద శ్రీ చింతా అదినారాయణ శర్మ నృత్య దర్శకత్వం వహిస్తున్నారు."సత్యసాయి కళాక్షేత్ర" సాంస్కృతిక సంస్థ ఆశయాలు వివరిస్తూ సంస్థ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ పాతనగరంలోని సత్యసాయి భక్తులు ఈ సంస్థను నెలకొల్పారని, ప్రస్తుత సమాజములో ఆధ్యాత్మిక సాంఘిక, నైతిక విలువలు, సర్వమత సామరస్యాన్ని సంగీత, నృత్య కళల ద్వారా పె

విశ్వదర్శన

చైనా-రష్యా ఎక్స్‌ప్రెస్!

చైనాలోని క్విన్ జియాంగ్ రాష్ట్రంనుంచి సోవియెట్ మధ్య ఆసియావరకు యిప్పుడు రైలుమార్గం ఏర్పడింది. ఇది చైనా నుంచి ఐరోపాకు అతి దగ్గరి దారి అని అంటున్నారు. ఈ రైలుమార్గం పొడవు రెండువేల కిలోమీటర్లు! ఇది చైనాలోని ఉరుంజే నగరంలో ప్రారంభమయి రష్యాలోని కజఖ్ రిపబ్లిక్, సైబీరియాలోని నోవో సిబిర్స్క్ ప్రాంతాలగుండా వెడుతుంది. ఈ కొత్త రైలుమార్గంవల్ల క్విన్‌జియాంగ్ రాష్ట్రం వాణిజ్యపరంగా అభివృద్ధి చెందగలదని చైనా ఆశిస్తోంది.

రోటర్ డామ్ వరకు పొడిగించనున్న ఈ రైలుమార్గం ఈ వైపు కొనకు లియాన్ యుంగాంగ్ రేవుకు కలపాలని



అనుకుంటున్నారు. ఈ రేవు షాంఘై నగరానికి 425 కిలోమీటర్ల దూరంలో వుంది.

మంచుగుహలో అయిదు రోజులు!

టోక్యోలో ఒక హోటల్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్న ఇవామా జోజీకి మంచుకొండలు ఎక్కడం నరదా! మొన్న ఆగస్టు నెలలో అతడు న్యూజిలెండ్‌లోని ఉత్తర ప్రాంతంలో వున్న 2797 మీటర్ల ఎత్తయిన ర్యూపేహూ శిఖరాన్ని అధిరోహించడానికి నడుంకట్టాడు. ప్రయాణం ప్రారంభమయిన రోజు రాత్రి అకస్మికంగా మంచు తుఫాన్ విరుచుకుపడింది! ఎటు చూసినా తెల్లటి మంచు దిట్టంగా, అమితవేగంగా దూసుకువస్తోంది. ఆ తుఫాన్‌లో ఆ ప్రాంతంలోవున్న సైనికులలో అర్గురు దుర్మరణం పాలయినారు.

జోజీ కూడా ప్రాణాలుమీద ఆశలు వదులుకున్నాడు. ఆఖరి ప్రయత్నంగా మంచుతో గుహలాగా చేసుకుని గుహలో వలికివెళ్లి గుహ ద్వారాన్ని మళ్లీ మంచుతో కప్పి దానిలో కూర్చున్నాడు. అతని దగ్గర అదృష్టవశాత్తు రేడియో ఉంది. ఆ రేడియోలో వున్నట్టుండి జోజీకి తన యజమాని క్రిస్ ఎమర్సన్ మాటలు వినిపించాయి. "జోజీ శక్తియుక్తులవట్ల తనకు, అతని మిత్రులకు అపారమయిన విశ్వాసం వుందని, అతడు సురక్షితంగా బయటపడగలడని తాము గట్టిగా నమ్ముతున్నామని క్రిస్ రేడియో ఇంటర్వ్యూలో చెప్పడం జోజీ విన్నాడు. జోజీ ఆ మంచు గుహలో అయిదు రోజులపాటు అలాగే వుండిపోయాడు. మంచు తుఫాను తగ్గిన తరువాత ఆరో రోజున అతడు బయటకు వచ్చాడు. అతడికోసం జపాన్‌కు చెందిన వాంగనూయీ సహాయక బృందం అప్పటికే అన్వేషణ ప్రారంభించింది. జోజీ కొద్ది పాటి గాయాలతో పర్వతం దిగివచ్చాడు. ఇవామా జోజీ మొన్నీమధ్యనే స్వదేశానికి తిరిగి వచ్చి తనను కాపాడడానికి ప్రయత్నించిన వాంగ్‌నూయీ బృందానికి 3260 డాలర్లు నిరాణాన్ని అందజేశాడు. ఆ సొమ్ముతో సహాయక పరికరాలను కొనుగోలు చేస్తున్నారు.

స్విస్ మహిళలకు మరో గెలుపు!

స్విట్జర్లెండ్‌లో మహిళలకు మరో విజయం లభించింది. శతాబ్దాలుగా సాగుతున్న పురుషాధిక్యతపై వారు గట్టి దెబ్బతీయగలిగారు.

అపెంజెల్ రోడ్స్ అనే చిన్న రాష్ట్రంలో స్త్రీలు ఓటింగ్‌లో పాల్గొనడం, రాజకీయాలలో పాల్గొనడం యింత వరకు నిషేధం! దీనిపై కొందరు మహిళలు సుప్రీమ్ కోర్టుకు విన్నవించుకున్నారు. స్త్రీలను కూడా రాజకీయాలలో పాల్గొనివ్వాలంటూ సుప్రీంకోర్టు ఈ మధ్యనే తీర్పు యిచ్చి, యింత వరకూ వున్న నిషేధాన్ని కొట్టివేసింది. రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో మహిళలు పాల్గొరాదంటూ ఆ రాష్ట్రం చేసిన నిర్ణయం స్విస్ ప్రభుత్వం శాసనాలకు విరుద్ధమని సుప్రీంకోర్టు పేర్కొన్నది. అసెంబ్లీ ఎన్నికలలోను, స్థానిక సంస్థల ఎన్నికలలోను మహిళలకు ఓటు హక్కు తక్షణమే కల్పించాలని కోర్టు ఆదేశించింది. అపెంజెల్ రోడ్స్ రాష్ట్రంలో కాథోలిక్కులు అధిక సంఖ్యలో వున్నారు. అక్కడ పురుషులే ఇంతవరకు పెత్తనం చెలాయిస్తున్నారు.

జాతీయ స్థాయిలో రెండు దశాబ్దాల క్రితమే స్విస్ మహిళలు ఓటు హక్కును సంపాదించుకోగలిగారు. యిప్పుడు రాష్ట్రస్థాయిలో కూడా సంపాదించుకున్నారు.

బెనజీర్ ప్రవాసం?

పాకిస్తాన్ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో అమెరికాలో ప్రవాస జీవితం గడపాలనుకుంటున్నారట! మొన్న అక్టోబర్‌లో జరిగిన ఎన్నికలలో పాకిస్తాన్ ప్రజలు తనకు అన్యాయం చేశారని, అంతేకాకుండా ఆ ఎన్నికలలో రిగ్గింగ్ బాగా జరిగిందని, అందుచేత ఇరాన్‌కు చెందిన ఆయాతుల్లా ఖొమేనీ, ఎల్‌సాల్వాడార్‌కు చెందిన జోస్ నెప్లియాన్ దువార్తేల మాదిరిగా కొంతకాలం పాటు ప్రవాస జీవితం గడపాలని బెనజీర్ నిర్ణయించుకున్నట్లు "అమెరికన్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్" పత్రిక వెల్లడించింది. బెనజీర్ భుట్టో కుటుంబం పాకిస్తాన్ నుంచి వెళ్ళిపోవడం బెనజీర్ ప్రత్యర్థులకు (యిప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వారికి) అంత యిష్టం వుండకపోవచ్చునని కూడా ఆ పత్రిక పేర్కొన్నది. అయితే బెనజీర్ తన భర్త సంగతి ఏం చేస్తుంది? ఆమె భర్త ఆసిఫ్ అలీ జర్దారీ మీద విచారణ జరగనలసి వుంది. జర్దారీ కూడా తనతో పాటు ప్రవాసంలోకి వెళ్ళాలని బెనజీర్ భావిస్తోందట! ఎన్నికలలో రిగ్గింగ్‌కి పాల్పడిన రాజకీయ నాయకులే తన భర్త మీద దొంగ కేసు బనాయించి, శిక్ష వేయించడానికి ప్రయత్నిస్తున్నారని బెనజీర్ ఆరోపిస్తోంది!

-ఏఆర్

సర్వజన మనోరంజకం సత్యసాయి రూపం

యలమంచిలి, డిశంబరు 5: (నవవార్త): మానవాతీత శక్తులతో భక్తిని - ప్రశాంతతను క్రమశిక్షణను ప్రసుటం చేయుగల శ్రీ సత్యసాయిబాబా దేశ - విదేశీయుల హృదయాంతరాలలో ఒక ప్రత్యేకమైన భావాన్ని ఆంతరంగిక ఆనందంతో నిండివున్నారన్న సంగతి గత నెలలో జరిగిన జన్మదిన వేడుక ద్వారా వెల్లడవుతుంది.

గత నెల 19 నుండి 24 వరకు జరిగిన శ్రీ సత్యసాయి ప్రశాంతినిలయానికి 15 లక్షలకు పైబడి దేశ - విదేశీయులు బాబా అనుగ్రహానికి అరుదెంచారని, ఈశ్వరమ్మ హైస్కూలు, సుబ్బమ్మ నగర్, బ్రాహ్మణపల్లి ప్రాంతాల్లో భక్తుల సేదకు 1500 పైగా టెంట్స్ అమర్చినా, శ్రీ సత్యసాయిని అతి దగ్గరలో చూడాలన్న తనతో ప్రశాంతినిలయం చేరువనగల చెట్ల మధ్య బాబాకోసం నిరీక్షణ చేశారేతప్ప, టెంట్‌లోనికి వెళ్లేందుకు తక్కువ సంఖ్య కనబడిందని బాలికోన్నత పాఠశాల ప్రధానోధ్యాయిని శ్రీమతి ఫీల్కానా కామేశ్వరి తెలిపారు.

గత నెల 16న విశాఖజిల్లా యలమంచిలి నుండి బయలుదేరిన 30మంది సత్యసాయి భక్తులు, సింహాద్రి ట్రైన్‌లో బయలుదేరి, గుంటూరుకు చేరేసరికి అక్కడ శ్రీ సత్యసాయి సేవాభక్తులు మారబోయే ట్రైన్, ఇతర వాహనాలకోసం ప్రయాణీకులకు అసౌకర్యం కల్గించక, లగేజీలు, స్త్రీ, బాల, వృద్ధులను మానవతా దృక్పథంతో ఆదుకున్నారని సత్యసాయి సేవాసమితి అమరావతి, గుంతకల్లులో ఆహారం, నీరు సదుపాయం భక్తుల యూవన్నంధికి అందించగలిగారని, తొక్కిసలాట, అవాంఛనీయ పరిస్థితులకు తావులేదని, భక్తులలో ఒకరైన శ్రీ దంతుర్తి శ్రీరామమూర్తి చెప్పారు.

ధర్మవరం స్టేషన్‌లో ఆర్టీసి సేవలు అనంతంగా కన్పించగా, సేవా సమితివారు పెరుగుతో అన్నం, పులిహోర వంటి ఆహారపదార్థాలు, సత్యసాయి దర్శనంకోసం వెళ్తున్న లక్షలాది భక్తులకు సంతృప్తికరంగా అందించారని, ఈ సేవలన్నీ ఉచితంగా నిర్వహించారని శ్రీ ఫీల్కానా అప్పారావు మాష్టారు విశదీకరించారు.

6రోజులు సుమారు 16 లక్షల దేశ - విదేశీయులకు ఉదయం కాఫీ - టిఫిన్, 11 గంటలకు వసాతితో భోజనం, మధ్యాహ్నం 3గంటలకు కాఫీ, సాయంత్రం 6గంటలకు భోజనం వసతి ఉచితంగా జరిగిందని, మగవారికి 50 కౌంటర్లు, స్త్రీలకు 75 కౌంటర్లు ఏర్పాటుచేశారని, ఏయే ప్రాంతీయులు ఎటువంటి ఆహారం తీసుకొనగలరో గ్రహించి, ఆయా ప్రాంతాలవారిగా ఆహారం నిముషాలపై సప్లై చేయబడిందని యలమంచిలి సీతాచిత్రమందిర్ సినిమాహాలు మేనేజర్ శ్రీ కల్పటపు కోదండరామయ్య చెప్పారు.

యూనివర్శిటీఎడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ (విద్యాగిరి) పక్కనగల మ్యూజియం భక్తులను తన్మయుల్నిచేసిందని, చరిత్రలో అటువంటి మ్యూజియంగాని, మానవనిర్మిత, కృత్రిమ జలపాతం, శివుడు, కొండపైనుండి 65 అడుగుల ఎత్తుగల ఆంజనేయస్వామి విగ్రహం, చరిత్రపుటల్లో యిప్పటివరకు ఎక్కడా కానరాదని మహిళాభక్తురాండ్రు తెలిపారు.

ఈ వేడుకలలో 96 దేశాల నుండి భక్తులు విచ్చేశారని, భారతీయులతో సమానంగా విదేశీయులు అన్ని పనులలో పాల్గొని పరిశుభ్రతలో తమవంతు కర్తవ్యం నిర్వహించారని, శ్రీ సత్యసాయి జన్మదినవేడుక సందర్భంగా చుట్టూ సుమారు వంద టి.వి.లు అమర్చబడ్డాయని, హిల్‌వ్యూ స్టేడియంలో సమావేశం 15 లక్షల మందికిపైగా భక్తులతో ఏర్పాటయిందని, ఈ ఓపెన్ స్టేడియం చుట్టూ కొండలున్నాయని ఒక పాత్రికేయుడు తెలిపారు.

గత నెల 23న శ్రీ సత్యసాయి పూర్తి దర్శనంకోసం, పదపద్మాల తాకిడి కోసం ఉదయం 6 గంటలనుండే భక్తులు ఓపెన్ స్టేడియంకు వచ్చారని ఆయన తెలిపారు.

ముందుగా విద్యార్థులు వాయిద్యాలు, తర్వాత సాయిగీత, తదనంతరం పెండిరథంపై తెల్లని బట్టలు ధరించి బాలభానునివన్నె ప్రకాశిస్తూ విచ్చేసిన శ్రీ సత్యసాయి, భక్తులకు ఆశీస్సులందిస్తూ ప్రవేశించారని, మండుటెండలో నాగురించి భక్తులున్నారని, అతి ప్రయాసలకోర్చి వచ్చారని, వారివారి గృహసంబంధ విషయాలు మరచి వచ్చారని, ప్రకృతే వారిని రక్షించాలనగానే మండే ఎండ మటుమాయమై చల్లని వాతావరణం సమావేశం అయినంతవరకు ఏర్పడి, తర్వాత మరల ఎండ పేడి భక్తులకు విస్మయం కలిగించిందని భక్తులు తెలిపారు. 22న వర్షంపడే సూచనలుగా భయభ్రాంతుల్నిచేసిన ఆ వర్షం అలాగే రాకుండా నిలిచిపోయిందని తెలిపారు.

కొన్ని లక్షలమందికి లక్షలు మించిన ఖర్చుతో వస్త్రదానం స్త్రీ, బాలవృద్ధులకు జరిగిందని, నటరాజరామకృష్ణ శిష్యుడు కళాకృష్ణకు శ్రీ సత్యసాయి ఆశీస్సులందిస్తూ నవరత్నం ఉంగరం బహూకరించినట్లు తెలిపారు.

శ్రీ సత్యసాయి 65వ జన్మదినోత్సవానికి ఒక సంవత్సరం నుండి విపరీత కృషిచేసి నెల దినములనుండి నిద్రాహారాలు మరచి, శ్రమించిన 82 సంవత్సరాల కర్నల్ జోగారావుని, కర్మయోగి జోగారావుగా వర్ణించి, సెంట్రల్ ట్రస్ట్ తరపున ఆయనకు స్వామి గండపెండేరాలు అలంకరించినట్లు భక్తులు చెప్పారు.

శ్రీ సత్యసాయి ఉపన్యాసం తెలుగులో వుంటుందని దాన్ని విదేశీయులకు ఇంగ్లీషులో ట్రాన్స్‌లేషన్ చేస్తారని, అయితే ఏ దేశస్థుల భాష ప్రకారం, ఆ భాషలో శ్రీ సత్యసాయి సందేశం తర్జుమాచేసే ఇయర్‌ఫోన్‌లు విదేశీయులు అమర్చుకొనుట, అందులో ఆయా దేశాల భాష విన్పించడం ఆశ్చర్యచకితుల్నిచేసింది.

శ్రీ సత్యసాయి పాదపద్మములు తాకడమేగాక, సంపూర్ణంగా అతిదగ్గరలో దర్శనంచేసుకొనే అనంతరం తిరిగొస్తానన్న ఓ భక్తుడు మధ్యలో శ్రీశైలం జీపులో వస్తుండగా, ఆ జీపుకి బ్రేకులు ఫెయిలయ్యాయి. ఆ భక్తునితోపాటు నల్గురు క్రిందకు దూకలేకపోయారు. మిగతావారు దూకేశారు. ఆ నల్గురు శ్రీ సత్యసాయిపై భారంవేసి, జీపు లోపుండగా, బ్రేకులు ఫెయిలయిన ఆ జీపు కుడివైపు లోయలో పడకుండా, యాంత్రికంగా ఎడమవైపు తిరిగి, చిన్న కొండకు ఢీకొని ఆగింది. అందులో భక్తులకు, జీపుకు, డ్రైవర్‌కు ఎటువంటి ప్రమాదం జరగలేదని యలమంచిలి విచ్చేసిన భక్తులలో ఒకరు తెలిపారు.

కోట్లాది రూపాయల వ్యయంతో ఉచితవైద్యసేవ లందించేందుకు ప్లాస్టిక్ సర్జరీ, ఓపెన్‌హార్ట్‌సర్జరీ, కిడ్నీస్ మార్పిడికి నెలకొల్పుతున్న హాస్పటల్ నిర్మాణం ఎందరెందరో అభిమానుల హృదయాల్లో ఆనందాన్ని నింపింది.

క్రమశిక్షణకు, ప్రశాంతానికి, మానసిక వికాసానికి, మానవాభ్యుదయ మంచి మార్గాన్వేషణకు మానవ సేవాతత్పరతకు, సర్వమానవ కల్యాణంకోసం పాటుపడుతున్న శ్రీ సత్యసాయి భగవాన్ సేవ దొరుకుటే పరమావధిగా తలిచారు భక్తజనకోటి. ఆ భక్తుల హృదయాల్లో అనిర్వచనీయమైన సంతృప్తి, భక్తితత్పరత ప్రసుటమైంది.

గుంటూరులో ట్రాఫిక్ రద్దీ క్రమబద్ధం ఎన్నడు?

గుంటూరు, డిశంబరు 5: (నవవార్త): గుంటూరు పట్టణంలో రోజు రోజుకి ట్రాఫిక్ రద్దీ పెరిగిపోతున్నది. అయితే దీన్ని క్రమబద్ధం చేసే నాధుడే కరువైనాడు. ఏ వీధిలో చూసినా ట్రాఫిక్ రద్దీ కనిపిస్తున్నది. ఇక ప్రధానమైన వీధుల సంగతి చెప్పనవసరం లేదు. విశాలమైన రోడ్లుగా పేరుగాంచిన గుంటూరు మున్సిపాల్టీ మున్సిపల్ అధికారుల, పోలీసుల నిర్లక్ష్యం, అవినీతి వలన కూడా రోడ్ల కిరువైపులా ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. దాంతో వచ్చేపోయే రెండు వాహనాలు ఒక్కసారిగా ఏ రోడ్డుపైన వెళ్ళలేకపోతున్నాయి.

ట్రాఫిక్ రద్దీవలన ఇటీవల కాలంలో ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఎందరో

గుంటూరు శంకర్‌విలాస్ సెంటర్ ఎప్పుడూ ట్రాఫిక్ రద్దీ ఇలాగేఉంటుంది.

వాహనాల చక్రాలక్రింద నలిగి ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా శంకర్ విలాస్ సెంటర్‌లోని ఓవర్ బ్రిడ్జి ఎల్లవేళలా రద్దీగా కనిపిస్తున్నది. దీనికితోడు సిటీ బస్సులు దూసుకెళ్లటంతో ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఓవర్ బ్రిడ్జి వెడల్పు పెంచటం లేదా ప్రక్కన మరో వంతెన నిర్మించటమో జరగాలి.

పెరుగుతున్న రద్దీకి తగ్గట్లుగా ట్రాఫిక్ లైట్లలోనూడా మార్పులు అవసరం.

ఉదాహరణకు శంకర్‌విలాస్ సెంటర్‌లోని ట్రాఫిక్ లైట్లు ఎక్కువసేపు వెలుగుతుండటంతో ఓవర్ బ్రిడ్జి వరకు వాహనాలు నిల్చి రాకపోకలు స్తంభించిపోతున్నాయి. ఓవర్ బ్రిడ్జిపైపు ఎక్కువసేపు లైట్లు వెలిగేలుబట్లు చూడాలి.

తక్షణం పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు అవసరం. ఎలాంటి అధికారాలు లేనివిధంగా ఆర్. ఎస్. ఐ.లు ఇద్దరిని ట్రాఫిక్ క్రమబద్ధం చేసేందుకు నియమించారు. ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్‌కున్న అధికారాలు కూడా లేవంటున్నారు. కనీసం ఐదుగురు ట్రాఫిక్ ఎస్. ఐ.లు ఒక సి. ఐ. నియామకం అవసరం. ట్రాఫిక్ రూల్స్‌ను కట్టుదిట్టంగా అమలుచేసి, ఆక్రమణలు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎన్. పి. బంగళాలో వెయిటింగ్ రూమ్ అవసరం

జిల్లా సూపరింటెండెంట్ పోలీస్ (ఎన్. పి.) బంగళాలో ఒక విస్తృత వెయిటింగ్ రూమ్‌కూడా లేకపోవటంతో విజిటర్స్ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్. పి. గది తలుపు ప్రక్కగల నాలుగు కుర్చీలలో మాత్రమే కూర్చోవల్సివస్తున్నది. ఎండ వాన వచ్చినా కూర్చోనే నల్గురికికూడా ఎలాంటి రక్షణ లేదు. నల్గురు కన్న ఎక్కువమంది వస్తే ఆరు బయట, పోలీస్ వాహనాల ప్రక్క సెంట్రీలులాగా గంటల తరబడి నిలబడాల్సివస్తున్నది.

కొద్దిరోజుల క్రితం ఎన్. పి. దగ్గరకెళ్లిన మాజీ మంత్రులు శ్రీ దగ్గుబాటి, మాజీ హోం మంత్రి శ్రీ మాధవరెడ్డి తదితరులు బైట నిలబడలేక గదిలోకి చొచ్చుకొని వెళ్లి కూర్చీలలో కూర్చున్నారు. ఆ సమయంలో ఎస్. పి. లేరు. ఇంతలో ఒక గార్డు వచ్చి దొరగారు వైన ఉన్నారు బైట కూర్చోమని అనటంతో వారికి ఆగ్రహం కల్గి తమ స్టేటస్‌కు భంగం కల్గిందంటూ ఆ తర్వాత వచ్చిన ఎస్. పి. అందచేసిన టీ త్రాగేందుకు కొంతసేపు నిరాకరించారు. దీనికంతటికి కారణం సరైన వెయిటింగ్ రూమ్ లేకపోవటమే.

మిమిక్రీకళాకారుని గోడు

మణుగూరు, డిశంబరు 5 (నవవార్త): ప్రముఖ మిమిక్రీ కళాకారుడు శ్రీ ఉద్రా శీను, మిమిక్రీ కళను, ప్రజలలో ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో, పారిశ్రామిక కేంద్రం అయిన మణుగూరులో తన ప్రదర్శనలు యిస్తున్నారు. శ్రీ ఉద్రా శీన్‌కు తోడుగా, మేజిక్ కళను, మాయలు మంత్రాలు కావని, కేవలం హస్తలాఘవమని చెప్తూ, శ్రీ కె. యతిరాజ్, మేజిక్ ప్రదర్శనలు యిస్తున్నారు. వీరిద్దరూ యిస్తూన్న ప్రదర్శనలు మణుగూరు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

శ్రీ ఉద్రా శీన్, నవవార్తతో ముచ్చటిస్తూ రాష్ట్రస్థాయిలో, ఈ విద్యలో తాను మొదటి బహుమతి సాధించానని, అనాటి గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్‌జోషి తనకు బహుమతి యిచ్చారని, ఇతర రాష్ట్రాలలో కూడా తను ప్రదర్శనల ద్వారా ప్రజలను మెప్పించగలిగానని, అయితే మెకానికల్ ఇంజనీరింగ్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడైన తనకు ఈరోజుకు ఉద్యోగ అవకాశాలు రాలేదని ఆయన వాపోయారు.

ప్రభుత్వం నుండి తనకు ఎటువంటి సహాయ సహకారాలు లభించలేదని, ఇటువంటి కళలను, ప్రభుత్వం గుర్తించి, ఆదరించవలసిన అవసరం ఎంతయినా వుందని, తనవంటి కళాకారులకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహం ఎంతయినా అవసరం వుందని అన్నారు.

కావలి, డిశంబరు 5 (నవవార్త): ఉన్నత విద్యాశాఖ మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి ఇంటిముందు శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని కావలి పి.డి.యస్.యు. (విజృంభణ) జనరల్ సెక్రటరీ ఎం. వీరయ్య తీవ్రంగా ఖండించారు.

సినిమా

అర్జున్ - శాంతి.

డిసెంబరు21న "అగ్నిసాక్షి"

వినూతన దర్శకులు ఎం. ఏ. అజీజ్ దర్శకత్వంలో శ్రీ సరోజినీ చిత్రాలయ అందిస్తున్న ప్రేమైక ప్రయోగాత్మక చిత్రం "అగ్నిసాక్షి". ఈ చిత్రం నిర్మాణ కార్యక్రమాలన్నిటినీ పూర్తిచేసుకుంది. ఈ చిత్రాన్ని డిసెంబరు 21న విడుదల చేసేందుకు నిర్ణయించినట్లు నిర్మాత చెప్పారు.

"మానవత్వం మనిషిని దేవుడ్ని చేయాలికాని, మతం పేరుతో, కులం పేరుతో మనిషిని రాక్షసుడ్ని చేయకూడదు అన్నది ఈ చిత్రం అందిస్తున్న సందేశం" అన్నారు దర్శకులు అజీజ్.

మహాభారత్ అర్జున్ హీరోగా నటించే ఈ చిత్రంలో ప్రధానపాత్రలను శాంతిలత, దగ్గుబాటి రాజా చలపతిరావు, నర్రా, త్యాగరాజు, సంజీవి, కె. కె. శర్మ, మంజు, చంద్రిక, వాహిని, జయశీల, నూతన విలన్ బాబు నటించారు.

కథ: డా. ఏ.వి.కె. రెడ్డి, మాటలు - పాటలు: ఓంకార్, సంగీతం: రాజ్-కోటి, కెమెరా: మహీధర్, కళ: కృష్ణ, కూర్పు: వేమూరి రవి, నృత్యాలు: శివ- సుబ్రహ్మణ్యం, ప్రొడక్షన్: జయబాబు, మనోహర్, కో-డైరెక్టర్: సురేష్‌కుమార్.

స్క్రీన్‌ప్లే - నిర్మాత - దర్శకత్వం: ఎం. ఏ. అజీజ్.

-కె. ఉమామహేశ్వరరావు

విశాల భారతం

పంజాబ్ ప్రభుత్వ ఏమరపాటు

పంజాబ్‌లో ఇటీవల కొద్దిరోజులుగా ఉగ్రవాదుల కార్యకలాపాలు చెచ్చరిల్లి పోయాయి. ఇంతకుముందు ఒక అంకెకు దాటని మృతులసంఖ్య దాదాపు ఇప్పుడు ప్రతి రోజూ రెండంకెలకు చేరుకొంటోంది. ముఖ్యంగా గమనించవలసింది ఏమిటంటే ఒక వర్గానికి చెందినవారే ఎక్కువగా ఉగ్రవాదుల వాతపడటం. ఉగ్రవాదుల వ్యూహం ఏమిటో దీనిబట్టి స్పష్టంగా తెలిసిపోతోంది. ఒక మతానికి చెందిన వారిని తమ బుల్లెట్లకు రక్తతర్పణం చేస్తూ ఆ వర్గం వారిని కవ్వించి ఎలాగైనా మత విద్వేషాలను సృష్టించి ప్రజలలో అశాంతిని ప్రోదిచేయడం వారి ధ్యేయంగా కనిపిస్తోంది. ఉగ్రవాదులు ఇన్నేళ్ళుగా దాదాపు ఇదే పద్ధతిని (ఏవో కొన్ని ప్రత్యేక సందర్భాలు మినహాయిస్తే) పాటిస్తున్నారు. అయితే అదృష్టవశాత్తు పంజాబ్ రాష్ట్రంలో ఉగ్రవాదుల చర్యల ఫలితంగా ఎటువంటి మతకలహాలు జరుగలేదు. ప్రజలమధ్య మతపరంగా ఎటువంటి చీలిక రాలేదు. అయినా ప్రస్తుతం పరిస్థితులు మారినదృష్ట్యా తమ వ్యూహం సత్ఫలితాల నిస్తుందని వారు భావిస్తున్నారు. అయోధ్యవివాదం పుణ్యమా అని హిందువుల, ముస్లింల మధ్య కొంతవరకు మనోబేధాలు ఏర్పడ్డాయి. అక్కడ కూడా ఇవి మతకలహాలకు దారితీసాయి. అయోధ్య వేడి ఇంకా చల్లారకుండా కొనసాగించేందుకు ఒక రాజకీయ పార్టీ ప్రయత్నిస్తుండగా ఆ వివాదంపేరుతో ఓట్లు గుంజాలని మరో పార్టీ ప్రయత్నిస్తోంది. మారిన పరిస్థితుల దృష్ట్యా తమ వ్యూహం ఈసారైనా పారగలదని ఉగ్రవాదులు ఆశిస్తున్నారు.

ఉగ్రవాదులు తమ హత్యాకాండను ముఖ్యంగా ఒక మతం వారిపై తమ దాడులను అధికం చేయగలరని గూఢచారి సంస్థలు ముందుగానే సమాచారం సేకరించి ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చాయి. అయితే పరిస్థితి చేజారిపోయే వరకు మీనామేషాలు లెక్కించే ప్రభుత్వం ఈసారి కూడా గూఢచారి సంస్థల హెచ్చరికలను ఖాతరు చేయలేదు. ఉగ్రవాదుల ఎత్తులకు ప్రతి వ్యూహాన్ని అమలు చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైంది. తత్ఫలితంగా ఉగ్రవాదుల ఆగడాలు యదేచ్ఛగా కొనసాగిపోతున్నాయి.

పంజాబ్ ఉగ్రవాదుల చేతుల్లో ఇంతకుముందు కొందరు సిక్కుమతస్థులు కూడా మృతి చెందేవారు. అయితే సిక్కు మతస్థులను అంతం చేయడం మానివేసి హిందువులపై దాడులను పెంచని క్షణంలో తాము సరఫరా చేస్తున్న ఆయుధాలు, ఇతర సహాయాన్ని తక్షణం ఆపివేయగలమని కొన్ని పాకిస్తాన్ సంస్థలు సిక్కు ఉగ్రవాదులను హెచ్చరించినట్లు తెలిసింది. ఉగ్రవాదులు సిక్కులను కూడా హతమారుస్తూ ఉండటంతో ప్రజలలో వారికి ఆదరణ, విశ్వాసం సన్నగిల్లిపోతోందని పాక్ ఏజెన్సీలు భావిస్తున్నాయి.

కేంద్రంలో ఇటీవల వచ్చిన కొన్ని రాజకీయ పరిణామాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం బలహీనమైపోయి నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితిలో ఉందని పంజాబ్ రాష్ట్రానికి చెందిన కొందరు అధికారులు అంటున్నారు. మాల్దీవుల రాజధాని మాలేలో జరిగిన సార్క్ సమావేశానికి పోడరై ప్రధాని శ్రీ చంద్రశేఖర్ తిరిగి వచ్చేంతవరకూ కేంద్రంలో అసలు పరిపాలన అంటూ ఒకటిలేదు. పంజాబ్ సమస్యపై శ్రీ చంద్రశేఖర్ తమ దృష్టిని ఇంతవరకూ సారించిన దాఖలాకూడా తక్కువగా కనపడుతోంది.

ఇక పాకిస్తాన్ కొత్త ప్రధాని శ్రీ నవాజ్‌షరీఫ్ పంజాబ్ ముఖ్యమంత్రిగా ఉండగా ఉగ్రవాదులకు ఎక్కువగా సహాయాన్ని అందించిన వారిగా ఘనతను సంపాదించుకున్నారు. సిక్కు తీవ్రవాదులకు సహాయం చేసే తన కార్యక్రమాన్ని పాకిస్తాన్ ఇటీవల కాలంలో ముమ్మరం చేసింది. తమ దేశంలో శిక్షణ పొందిన ఉగ్రవాదులు తమ సరిహద్దుదాటి భారత సరిహద్దులోకి ప్రవేశిస్తున్న సమయంలో మన భద్రతదళాల దృష్టిమరల్చేందుకుగాను పాక్ రేంజర్లు వెనుకనుండి వారికి రక్షణగా కాల్పులు జరపడం పునః ప్రారంభించారు. ఇటువంటి 27 సంఘటనలు ఇటీవల కాలంలో సమోదయ్యాయి.

విదేశీ పెట్టుబడులపై కోత

శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వ పారిశ్రామిక విధానం నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక విధానానికి పూర్తి విభిన్నంగా వుండేలా వుంది. నూతన ప్రభుత్వ పారిశ్రామిక విధానం ప్రకారం విదేశీ పెట్టుబడులను తగ్గించవచ్చునని, చిన్న తరహా పరిశ్రమల రంగానికి కనీస పెట్టుబడుల పరిమితిని కూడా తగ్గించవచ్చునని భావిస్తున్నారు. పరిశ్రమల శాఖ ఉపమంత్రిగా శ్రీ దేశాయ్ చౌధురి ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఈ విషయాన్ని సూచనప్రాయంగా తెలిపారు. నూతన ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని పరిశ్రమల మంత్రిగా వున్న ప్రధాని శ్రీ చంద్రశేఖర్ రూపొందించగలరని శ్రీ దేశాయ్ వివరించారు. నూతన పారిశ్రామిక విధానం పట్ల పరిశ్రమలకు లైసెన్సింగ్ విధానం మరింత సరళీకృతం కాగలదన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాన్ని అభివృద్ధి పరచేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని కూడా శ్రీ దేశాయ్ తెలిపారు.

విదేశీ పెట్టుబడులపై శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వం దృఢమైన వైఖరిని అవలంబించనున్నది. దేశంలోకి బహుళజాతి సంస్థల ప్రవేశాన్ని నిషేధించగలమని శ్రీ దేశాయ్ చౌధురి వివరించారు. ప్రత్యేక పరిస్థితుల్లోనే వాటిని అనుమతిస్తారు. తాము కొత్త పారిశ్రామిక విధానానికి రూపకల్పన చేసి అమలుపరచి తీరుతామని ఆయన అన్నారు. అయితే ఏవిధంగా అమలు చేసేది మంత్రి వివరించలేదు. ఉదాహరణకు చిన్న పరిశ్రమల రంగం పెట్టుబడుల పరిమితిని మార్చేందుకు చాలా కాలం పడుతుంది. చిన్న తరహా పరిశ్రమల రంగానికి సంబంధించి విధానాన్ని మార్పు చేయాలంటే రెండు పార్లమెంటు సమావేశాల్లో ప్రతిపాదించవలసి వుంటుంది. ఈ కారణంగా కొద్ది వారాల వ్యవధిలోనే విధానాన్ని రూపొందించినప్పటికీ అమలుకు కనీసం నాలుగు నెలలు పడుతుంది.

నూతన పారిశ్రామిక విధాన రూపకల్పనలో పాలు పంచుకునేందుకే శ్రీ చంద్రశేఖర్ పరిశ్రమల శాఖను తన వద్దనే వుంచుకున్నారని ఉపమంత్రి స్పష్టం చేశారు.

బాపులమండలం రద్దుకు ప్రజల వ్యతిరేక

ఉరుకేయని యెనరించిన నరవర యుద్రీయము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయుటనికి పరాయణము సమస్త ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

బంగ్లా ప్రజా విజయం

నియంతలందరికీ పట్టినగతే బంగ్లాదేశ్ అధ్యక్షుడు జనరల్ ఎర్షాద్‌కు నైతం పట్టింది. ఉవ్వెత్తున లేచిన జననిరసన కెరటాలకు, మహోత్తుంగ ప్రజా ప్రతిఘటనా తరంగాలకు ఎర్షాద్ ప్రభుత్వం కుప్పకూలిపోయింది

జూలుదులిపి తిరగబడిన వీరవిద్యార్థి, యువకిశోరాల ధాటికి ఎనిమిదేళ్ల ఎర్షాద్ పాలన పతనమైపోయింది.

అపూర్వమైన ప్రతిపక్ష ఐక్యత, దాని వెంట నిలిచిన విద్యార్థి, యువకుల సంఘటిత సైన్యం ప్రపంచ చరిత్రలో మరొక మహత్తరమైన ప్రజాస్వామిక విప్లవవిజయగాథను రక్తాక్షరాలతో లిఖించాయి.

ఎర్షాద్ మిగతా నియంతల మాదిరిగా మొరటువాడు కాదు. రాజకీయ పాచికలాట తెలిసిన మెత్తని కత్తి. ప్రతిపక్షంలోని అనైక్యతను ఉపయోగించుకొని ఎనిమిది సుదీర్ఘ సంవత్సరాలపాటు ప్రజా విప్లవాన్ని నిరోధించగలిగాడు. అప్రతిహతంగా దేశాన్ని పరిపాలించగలిగాడు. తానుగా బంగ్లా జాతీయ పార్టీ అనే ఒక పార్టీని నెలకొల్పి బూటకపు ప్రజాస్వామ్య నాటకాన్ని పరమ రసవత్తరంగా నడిపించగలిగాడు.

ఎంత అనైక్యత ఉన్నప్పటికీ బంగ్లాదేశ్ ప్రతిపక్షాలకు నైతం ఘనచరిత్ర ఉన్నది. ఇద్దరు మహిళలు- ఒకరు సైనిక తిరుగుబాటులో నెత్తుడిమడుగై నకుటుంబంగా నేలకొరిగిన జాతిపిత ముజిబుర్ రెహమాన్ కుమార్తె షేక్ హసీనా వాజెద్, ఇంకొకరు- పాతుడైన మరో మాజీ అధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ జియా ఉర్ రెహ్మాన్ భార్య బేగమ్ ఖలీదాజియా- ఈ ఇద్దరు మహిళల ధీరోదాత్త నేతృత్వంలో బంగ్లాదేశ్ ప్రతిపక్షం ఇన్నేళ్ల ఉద్యమ పథంలో అలసటలేని అతికష్టమైన ప్రయాణంచేసి చివరికి విజయగమ్యం చేరుకొన్నది. హసీనావాజెద్ నాయకత్వంలోని ఎనిమిది పార్టీల అవామీలీగ్‌ను, ఖలీదా జియా నాయకత్వంలోని ఏడు పార్టీల బంగ్లా నేషనల్ పార్టీ (బి.ఎన్.పి.)ని ఒక్క త్రాటిమీదికి తీసుకువచ్చి రెండు కూటముల మధ్య వారధిగా పనిచేసిన ఐదు పార్టీల వామపక్ష సంఘటన పాత్ర కూడా ప్రశంసనీయమైనది. ఈ మూడు ప్రతిపక్ష కూటములకు వాటి విద్యార్థి, యువజన విభాగాలు వర్ణించనలవికాని చైతన్య స్ఫూర్తిగా నిలిచాయి.

అవామీలీగ్, బి.ఎన్.పి.లకు చెందిన విద్యార్థి విభాగాలన్నీ కలిసి అఖిలపక్ష విద్యార్థి ఐక్యతా వేదికం కింద ఏకమై ఇప్పటి ఈ మహత్తర ప్రజాస్వామిక విప్లవానికి ఊపిరులయ్యాయి.

గత అక్టోబర్ 10వ తేదీనాడు ఢాకాలో ప్రతిపక్షాలు జరిపిన ప్రదర్శనలు ఎర్షాద్ ప్రభుత్వ మరణగీతానికి పల్లవి ఆలపించాయి. ఆరోజు భద్రతా దళాలను ఎదిరించి ప్రదర్శకులు సచివాలయాన్ని చుట్టుముట్టారు. భద్రతా దళాలతో జరిగిన ఘర్షణలలో ఐదుగురు ప్రదర్శకులు మరణించారు. మరి 200 మంది గాయపడ్డారు. ఎర్షాద్ నియంతృత్వాన్ని ఎదిరించి మట్టిగరిపించవలసిందని తాపిచ్చిన పిలుపు ప్రజలలో అనూహ్యమైన స్పందన కలిగించడం ప్రతిపక్ష నాయకత్వాలకు చెప్పవలసికాని ఉత్సాహాన్ని ఇచ్చింది. దానితో ప్రతిపక్షం ఆందోళనా కార్యక్రమాన్ని ఉధృతం చేసింది. యువశక్తిని ఉద్యమానికి దూరం చేసే ప్రయత్నంలో ఎర్షాద్ ఢాకా విశ్వవిద్యాలయాన్ని ఇతర విద్యా సంస్థలను మూసివేశాడు. అయినా ఫలితం లేకపోయింది. రోజు రోజుకూ ఉధృతమౌతున్న ఆందోళనలో తన మరణశాసనాన్ని దర్శించిన ఎర్షాద్ చివరికి ప్రతిపక్షాల డిమాండ్లను ఒప్పుకోవడానికి సిద్ధపడ్డాడు. తటస్థంగా వ్యవహరించే ఒక ఉపాధ్యక్షుడికి అధికారం బదలాయిస్తానని, ఎన్నికలు ప్రకటిస్తానని నామినేషన్ల తేదీకి నక్షం రోజుల ముందు రాజీనామా సమర్పిస్తానని ఇత్యాది వరాలను ఇవ్వజూపాడు. ఆందోళన విరమించుకోవలసిందనీ తనపై అవనమ్మకం విడనాడుకోవలసిందని ప్రతిపక్షానికి చేతులు జోడించి విన్నవించుకొన్నాడు.

ఎర్షాద్ మోసాలకు అలవాటుపడిపోయిన ప్రతిపక్షం ఈసారి ఆయన తీపికబుర్లకు లొంగదలచుకోలేదు. ఎప్పుడో కాదు, ఇప్పుడే ఈ క్షణంలోనే అధికారం నుంచి తప్పుకొంటేనే ఆందోళన విరమిస్తామని, లేనిపక్షంలో తీవ్రతరం చేస్తామని ప్రతిపక్షం తుది హెచ్చరిక చేసింది. దానితో ఎర్షాద్ తోకముడిచి తప్పుకున్నాడు. ఇంతకు ముందు అనేక సందర్భాలలో ప్రతిపక్ష ఉద్యమాలను ఖాతరు చేయని ఎర్షాద్ ఈసారి తలవంచాడంటే మారిన అంతర్జాతీయ పరిస్థితులతోపాటు, ఇరుగుపొరుగు దేశాలలో ప్రజల్లో మైన ప్రజాస్వామిక వ్యవస్థల ప్రభావంతోబాటు బంగ్లా ప్రజలు మున్నెన్నడూ లేనంత పట్టుదలతో ఎటువంటి త్యాగాలకైనా సిద్ధపడి వీధుల్లోకి రావడం కూడా కారణమని చెప్పాలి.

ప్రజా విప్లవ జ్వాలల్లో నుంచి బంగ్లాదేశ్‌లో అవతరిస్తున్న ప్రజాస్వామిక వ్యవస్థ ప్రవర్ధమానమై పటిష్ఠమౌతుందని ఆశించవచ్చు. అయితే సుదీర్ఘ నియంతృత్వంలో దేశం అనేకరంగాలలో అతలాకుతలమై ఉంది. గల్ఫ్ సంక్షోభం ప్రపంచ దేశాలన్నింటి కంటే అధికంగా బంగ్లాదేశ్‌ను దెబ్బతీసింది. ఈ దుస్థితి నుంచి దేశాన్ని బయటకు తీసుకురావడానికి, దేశప్రజలకు భవ్యమైన మనుగడను ప్రసాదించడానికి భావి ప్రజాస్వామిక పాలకులు ఎంతో శ్రమించవలసి ఉంటుంది. ముఖ్యంగా, విప్లవ పథంలో కలిసిమెలిసి ప్రయాణం చేసిన మూడు ప్రతిపక్ష కూటాలు ముందు ముందు మరింత ఐక్యతతో, అప్రమత్తంగా మెలిగినప్పుడే ఈ ప్రజాస్వామ్య శిశువు బతికి బట్టకట్టగలుతుంది.

విశ్వహిందూ సాచినది స్నేహ హస్తమే

రామాలయము విషయములో 'ఆవేశాలని వదలి ఆలోచించాలి' అను శీర్షిక క్రింద ఆంధ్రపత్రికలో శ్రీ రాజి గారు ఒక వ్యాసమును వ్రాసిరి. అందలి విషయములు తప్పక సమాధానము లభిలషించునట్టివి.

వ్యాసము చివరలో ఇట్లు వ్రాయబడినది. "రామ జన్మభూమి విషయములో రాజీపడటం పాపంగాదు. భక్తిలోపాన్ని సూచించదు" ఏ విధముగా రామాలయ నిర్మాణ విషయములో ప్రభుత్వముతో గాని మహమ్మదీయులతోగాని రాజీపడవలెనో శ్రీ రాజిగారు సూచింపలేదు.

నా అభిప్రాయములో రామాలయ నిర్మాణము పాప పుణ్యములకు, భక్తి ప్రపత్తులకు సంబంధించిన సమస్యగాదు. హిందువుల ఆత్మగౌరవమునకు సంబంధించినది. రామాలయము మీద నిర్మించిన బాబ్రీమసీదు హిందువుల బానిస చిహ్నము. ప్రపంచములోని స్వాతంత్ర్య ప్రియులందరు కోరునట్లే స్వతంత్ర భారతదేశములో హిందువులు తమ బానిస చిహ్నములను తొలగించుకొని తల ఎత్తుకొని గౌరవముతో బ్రతుకగోరుచున్నారు. అందులకే భారతీయ జనతా పార్టీ వారు, విశ్వహిందూ పరిషత్తు వారు ప్రాణములు తెగించియైనను రామాలయ నిర్మాణమునకు పూనుకొనిరి.

ఈ రచయిత చేసిన మూడు ప్రశ్నలిది:

బాబర్ నిజంగానే రామాలయాన్ని పడగొట్టినాడా?

ఆ స్థలంలో మసీదు నిర్మించాడా?

ఆ మసీదులో నిజంగానే యాభై ఏళ్లకైపైగా ప్రార్థనలు జరగటం లేదా?

బాబరు రామాలయమును పడగొట్టి ఆ స్థలములో మసీదు నిర్మించినాడు. అక్కడ ఏబది ఏండ్ల నుండి మహమ్మదీయులు ప్రార్థన చేయుట లేదు అనునవి సత్యములుగా దేశ వ్యాప్తముగా అంగీకరింపబడినవి.

శ్రీ రాజిగారింకను ఇట్లనుచున్నారు "మళ్లీ మహాత్మాగాంధి లాంటి మహా పురుషుడు ఒకరు జన్మించి ఆవేశాలని చల్లార్చాలి." పునర్జన్మలేని యోగి పుంగవుడు మహాత్మాగాంధీ రామాలయ నిర్మాణములో పిరికి హిందువులకు బోధ చేయుటకు జన్మించనక్కరలేదు. ఆయన తన జీవిత కాలములోనే చాల పరకు భారతీయుల సమస్యలనూహించి వాటికి పరిష్కార మార్గములను తన పత్రికలలో బోధించినారు. గాంధీగారు రామజన్మభూమికి చేసిన యోగ్యమైన సూచన 10-10-90 నాటి ఆంధ్రపత్రిక జనహోషలో ప్రకటింపబడినది. 1937 సంవత్సరం జూలై 17వ తారీఖు నాటి జనపత్రికలో మహాత్ముడిట్లు వ్రాసినాడు.

"ఇతరుల ఆరాధనా స్థానాలను ఆక్రమించడం పెద్ద పాపం. ముస్లింల పాలనలో మొగలు పాలకులు మతమౌఢ్యంతో హిందువుల ఆరాధనా ప్రదేశాలను ఆక్రమించారు, కొల్లగొట్టారు, భగ్నం చేశారు. అలాంటి అనేక ప్రదేశాలకు మసీదుల రూపం యిచ్చారు.

మందిరంగాని మసీదుగాని ఏదైనా సరే ఆ పరాత్పరుని ఆరాధనా ప్రదేశమే. అయినా హిందువులకు, ముస్లింలకు వేర్వేరు ఆరాధనా విధానాలు ఉన్నాయి. రామ, కృష్ణ, శివ, విష్ణు దేవులు ఆరాధింపబడే స్థానాలను భగ్నం చేసి అక్కడ మసీదులు కట్టరాదు. అలా జరిగిన చోట్లు బానిసత్వానికి గుర్తులు. అట్టి ప్రదేశాలను నిజమైన యజమానులకు అప్పగించాలి. అలాంటి హిందువుల ప్రదేశాలు ముస్లింల చేతులలో ఉంటే వానిని సంతోషంగా తిరిగి అప్పగించాలి. అలాగే హిందువుల అధీనంలో ముస్లింలవి ఉంటే వానిని అలాగే చేయాలి. హిందువులు-ముస్లింల మధ్య వైమనస్యాలను ఇలా తొలగించుకొని ఐక్యత సాధించుకోవాలి. భారతదేశం వంటి మత ప్రాముఖ్యము గల దేశానికి ఇది శుభదాయకం."

హిందువులకు, మహమ్మదీయులకు మహాత్మాగాంధీ చెప్పిన హితోక్తులకు శ్రీ రాజిగారు ఏమంటారు? మహాత్మా గాంధీ మరల జన్మించినను ఈ మాటలనే చెప్పుదురు కాని ఆయన మాటలు వినెడి హిందువులుగాని మహమ్మదీయులుగాని లేరు.

మన రాజ్యాంగము సెక్యులరిజము మీద నిర్మింపబడినదని ప్రతి రాజకీయవాది చెప్పెడివాడే. సెక్యులరిజమనగా అల్ప సంఖ్యాకులను తృప్తిపరచుటకై అధిక సంఖ్యాకుల మతభావములకు బాధ కలిగింపరాదు.

ఇంకొక విషయము వినండి. మహమ్మదీయ యజమానుల ఆనతిని హిందువులే హైందవ పవిత్ర స్థలములను నాశనము చేయుటకు వెనుకాడలేదని శ్రీ రాజిగారుదాహారణ పూర్వకముగా తమ వ్యాసములో వ్రాసిరి. అదేమియు ఆశ్చర్యమును కలిగించే విషయమునాదు. హిందువుల స్వభావమే యట్టిది. రాజపుత్రులు అధికారము కొరకు రాజపుత్ర స్త్రీలను మొగలు పాదుషాలకు భార్యలుగా ఇచ్చినారని చరిత్ర చెప్పుచున్నదందురు. మొదటి నుండియు హిందువులు తమ స్వార్థమునకై మహమ్మదీయులకు తోడ్పడి హిందువులకు అపకారము చేయుటలు జరుగుచున్నదియే. దానిని శ్రీ రాజిగారు ఎత్తి చూపనక్కరలేదు.

శ్రీ రాజిగారు తమ వ్యాసములో మరి యొక భయంకర విషయమును గూర్చి చెప్పినారు. బొట్టులను గానుగలలో నూరివేయుట జరిగినదట. కాని వారు దానికి చారిత్రికాధారములను జూపలేదు. వ్యక్తిగతముగా నేను దానిని నమ్మను. హిందూమత ద్వేషులు కల్పించిన పుక్కిటి పురాణములని నేను భావింతును. ఎంతటి కఠినులైనను, ఎంతటి హిందూ ద్వేషులైనను మహమ్మదీయులే హిందువులను గానుగలో వేసి త్రిప్పలేదు. అట్టిచో హిందువులట్లు చేసిరని నమ్ముటకు వీలులేదు. నాటి హిందువులు నిజముగానంత క్రూరకర్ములైనచో 1200 సంవత్సరములు మహమ్మదీయుల క్రింద ఆంగ్లేయుల క్రింద బానిసలుగా బాధలు పడెడివారు గాదు.

చారిత్రిక కాలములో హిందువులకు మహమ్మదీయులు కావించిన అకృత్యములు ఇన్ని అన్ని కావు. సమకాలిక వాఙ్మయము, శాసనములు నాటి అరాజక పరిస్థితిని వర్ణించినవి. విలసత్తామ్ర శాసనమును, గంగాదేవి రచించిన మధురా విజయమును చదవండి. ఒక్క మాటలో చెప్పవలెననిన "ఆ మహోపద్రవాలమున ధనము, భార్య మొదలగునేని యందును స్వాయత్తతాభావము పోయినది. మహమ్మదీయుల హింసలకు లోనయిన స్త్రీ, పురుషులను ప్రతికింపమనుటలు లేదు. నేటికిని నిలిచియున్న హిందువుల బానిసత్వ చిహ్నములను తొలగింపడని మహమ్మదీయులను హిందువులు సోదరభావముతో గౌరవించారు. హిందువులు గౌరవముతో బ్రదుకుచు మహమ్మదీయులతో స్నేహముగా నుండ గోరుచున్నారు. మహాత్మాగాంధీ చెప్పినట్లు హిందూ దేవాలయ శిథిలముల మీదనున్న మసీదులను నేలకొల్చి తరలించి హిందూ దేవాలయములను హిందువులకిమ్మని మహమ్మదీయ సోదరులను హిందువులు గోరుచున్నారు. హిందువులు సాచిన స్నేహ హస్తమును మహమ్మదీయులు స్వార్థపరులైన రాజకీయ అవకాశవాదుల మాటలు విని త్రోసిపుచ్చరాదు."

-విన్నకోట సుబ్బారాయుడు

'జూనియర్ క్వెస్ట్'

కచ్చే జనవరి (1991) నుండి 'చందమామ' ప్రచురణలు' సంస్థ 'జూనియర్ క్వెస్ట్' అనే కొత్త ప్రచురణను ఆరంభిస్తున్నది. ఇది పూర్తిగా కొత్తదికాదు. సోవియట్ సమాచారశాఖ ప్రకటిస్తున్న 'స్పుత్నిక్ జూనియర్' యీ కొత్త పత్రికలో విలీనమవుతుంది. భారతీయ బాలలకు పక్కని వినోద, విజ్ఞానాలనందించగల యీ పత్రిక ఇంగ్లీషు భాషలో ప్రవేశంగల సోవియట్ బాలలకు కూడా ఉపయోగకరంగా ఉండే రీతిలో తీర్చిదిద్దబడుతున్నది. ఈ సంయుక్త ప్రచురణకు సంబంధించి సోవియట్ పబ్లిషింగ్-చందమామ ప్రచురణల మధ్య ఒప్పందం జరిగింది. ప్రారంభంలో 'జూనియర్ క్వెస్ట్' 10,000 కాపీలతో ఆరంభమవుతున్నది. ఇదేశి పాఠకులకుద్దేశించిన ఈ పత్రిక తొలి సంచిక గతనెలలోనే విడుదల చేశారు. భారత్-సోవియట్ సంయుక్తరంగంలో ఇప్పటికే 'పాపులర్ సోవియట్' (హిందీ) 'దియోలాగ్' (రష్యన్) విడుదల అవుతున్నాయి. రెండూ చెరి 6 లక్షలకు పైగా కాపీలు అమ్ముడవుతున్నాయి.

విశ్వయాత్రలో వింత పుస్తకం

లోపల ఏమీలేని - చివరికి తెల్లకాగితాలేనా లేని - ఓ వింత పుస్తకం ఇప్పుడు పట్టణాలు, పల్లెలు, గ్రామాలు.... ఇలా తిరిగిన దోట తిరగకుండా విశ్వయాత్ర చేస్తున్నది. విన్నారా!

లోపల విషయం లేకపోతే మానె, తెల్లకాగితాలేనా లేకండా పుస్తకం ఏమిటి? ... అని ప్రశ్నించకండి. ప్రపంచవ్యాప్తంగా అక్షరాస్యతా ఉద్యమం ఇప్పుడు మహోధృతంగా సాగుతున్నది. ఈ ఉద్యమంలో భాగంగా దేశ దేశాలలోనూ కొత్తగా అక్షరాస్యులైన వారి సంతకాలను తెల్లకాగితాలమీద సేకరిస్తున్నారు. సంతకాలుగల ఈ పుస్తకాలన్నిటిని ప్రాంతాలవారీ, దేశాలవారీ, భాషలవారీ సంకలనం చేస్తారు. అలా అన్ని దేశాలనుండీ వచ్చి చేరిన విడిభాగాలను చేర్చి ఒక లిఖిత (సంతకాల) మహోద్గ్రంథాన్ని సంపుటీకరించి ప్రదర్శిస్తారు. అదే ఆ పుస్తకం కథ.

రాజకీయ రొంపిలో సెక్యులరిజం

నేడు సెక్యులరిజం అత్యంత చర్చనీయాంశమై ఆలోచింపచేస్తున్నది. మతతత్వ పార్టీ అని పిలువబడుతున్న బి.జె.పి., నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకున్నప్పటి నుండి ఈ అంశం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది.

మనం స్వాతంత్ర్య సమరం నుండి నేటి వరకు మనదేశ రాజకీయ వ్యవస్థపై మతం యొక్క ప్రభావాన్ని గూర్చి పరిశీలించాల్సిన అవసరం వుంది. మనదేశంలో విభిన్న భాషలు, మతాలు, కులాలు, తెగలు ఉన్నప్పటికి స్వాతంత్ర్య సముపార్జన కోసం మనమంతా ఒకే జాతి అన్న భావంతో ఐక్యంగా పోరాటం జరిపినాము. దురదృష్టవశాత్తు బ్రిటిషు వారి కుటిల నీతి పర్యవసానంగా దేశవిభజనతో మొట్ట మొదటి సారిగా హిందూ-ముస్లింల మధ్యన తీరని అగాధం ఏర్పడింది. దేశ విభజనను 99 శాతం హిందువులు వ్యతిరేకించగా 95 శాతం ముస్లింలు అబుల్‌కలమ్ ఆజాద్ మాటలను కూడా లెక్క చేయక దేశవిభజనకు సిద్ధపడ్డారు. ఈ దేశ విభజన ఫలితంగా వివిధ ప్రాంతాలలో మతకలహాలు జరిగినాయి. ఈ తరహా మతకలహాలే 43 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో తరచుగా జరుగుతూ వస్తున్నాయి.

42వ రాజ్యాంగ సవరణలో 'సెక్యులర్' అనే పదాన్ని మిసి రాజ్యాంగమైన "రాజ్యాంగ పీఠిక"లో చేర్చారు. సెక్యులరిజం అంటే రాజ్యం యొక్క వ్యవహారాలలో ఆధ్యాత్మిక లేదా మతాలకు స్థానం లేకపోవడమని అన్‌ఫర్డ్ డిక్షనరీ చెబుతుంటగా "పాలన వ్యవహారాలలో మతానికి స్థానం లేకపోవడం అని" కొల్లిన్స్‌జెమ్ డిక్షనరీ నిర్వచించింది. ఈ పదం చేర్చాక కూడా ఊహించిన ఫలితాలు రాలేదని చెప్పవచ్చును. ఎందుకంటే మైనారిటీల పరిరక్షణే సెక్యులరిజంగా భావించడం జరిగింది.

షాబానో కేసు హిందూ-ముస్లింల మధ్యన మరో మారు స్పర్థలకు దారితీసింది. భర్త నుండి విడాకులు పొందిన భార్యకు మనోవర్తి చెల్లించాలని చెప్పిన సుప్రీంకోర్టు తీర్పును అధికశాతం ముస్లింలు వ్యతిరేకించారు. ఆ తీర్పు ముస్లింల పర్సనల్ లాకు వ్యతిరేకమని ముస్లింలు ఎలాంటి మనోవర్తి చెల్లించకుండానే నల్గురిని పెళ్ళి చేసుకోవచ్చని వారి వాదన. వారి వాదనకు అనుకూలంగానే ఆ తర్వాత పార్లమెంటులో చట్టం చేయడంతో హిందువులు ఆందోళన చెందారు. రాజ్యాంగంలోని మతపరమైన అంశాలను గమనిస్తే వాస్తవంగానే ముస్లింలకు సమానావకరాల కంటే ఎక్కువ ప్రాధాన్యత నిచ్చినట్లు విశదమవుతుంది. ముస్లింలకు కావాల్సిన అవసరాల కంటే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని వీరి ఉద్దేశ్యం. రాజ్యాంగం ముందు కుల, మత ప్రాంత భాషా భేదాలు లేకుండా అందరూ సమానులన్నపుడు సుప్రీంకోర్టు తీర్పును ఖాతరు చేయకుండా ముస్లిం పర్సనల్ లాకు నాయకులు వంత పాడుతున్నారంటే దాని వెనుకయున్నది బహిరంగ రహస్యమే. ముస్లిం ఓట్లను రాబట్టుకోవడానికే ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో ఉద్దూను అధికార భాష చేశారు. ఈ మధ్య మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని జాతీయ సెలవు దినంగా ప్రకటించడం మొదలైన పనులు కూడా ఇట్లనే.

భారతీయ జనతా పార్టీ మతతత్వ పార్టీ అంటే అంగీకరించకపోయినప్పటికి ఆ పార్టీ మతం చట్ల మాటుతున్న శక్తులను, చేయదలుచున్న కార్యక్రమాలు హిందువులను అంటే హిందూ ఓట్లను ఆకర్షించేలా ఉంటున్నాయి. గత సంవత్సరం చేపట్టిన "శిలాన్యాస్" మరియు మొన్నటి "కార్‌సేవ" గురించి తెలియని వారుండరు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే రెండు సీట్లున్న పార్టీ ఇపుడు 86 సీట్లు సంపాదించుకోగల్గిందని కొందరి అభిప్రాయం. కేవలం హిందూ మతాభిమానం వల్లనే ఇన్ని సీట్లు సంపాదించారంటే నమ్మశక్యం కాదు. ఆ పార్టీ సిద్ధాంతాలపై ప్రజలమన్న అభిప్రాయం, ఆ పార్టీలోని ఐకమత్యం, అంతర్గత ప్రజాస్వామ్యం లాంటి అక్షరాలు చాలా వరకు కారణం కావచ్చు. ఏమైనప్పటికిని రామమందిర నిర్మాణం కోసం నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి తాను నమ్ముకున్న సిద్ధాంతాల కోసం మద్దతును ఉపసంహరించుకుని హిందూ మతాభిమానులకు మరింత చేరువయింది.

గాంధీజీ అన్నట్లు మతాన్ని రాజకీయాల నుండి వేరు చేయలేమేమో? బి.జె.పి.ని మతతత్వ పార్టీ అని అందరూ నిందించినప్పటికి దాదాపు అన్ని పార్టీలు మతాలను సమర్థించుకుంటూనే సెక్యులర్ విధానాల గూర్చి మాట్లాడుతారు. నిజానికి బి.జె.పి. కూడా సెక్యులర్ పార్టీయే అని చెప్పుకుంటుంది. ఏమైనా రాజకీయ పార్టీలన్ని మతంపై ఆధారపడి పని చేస్తున్నాయనేది నిర్వివాదాంశం. ఎన్నికల్లో ఒక ప్రాంతంలో ఏ మతం వారు అత్యధిక సంఖ్యలో ఉన్నారో సమసంధి ఆ మతానికిచెందిన అభ్యర్థిని ఆ ప్రాంతం నుండి ఆ పార్టీ తరఫున నిలబెట్టడం సర్వసాధారణమైంది. ఇలా జరగడం వల్ల ఒక పార్టీలో అనేక రకాల మతాల వారుండడానికి కూడా అవకాశం ఉంది. అలాంటి పరిస్థితుల్లో అన్ని మతాల వారికి సెక్యులర్ విధానాల ద్వారా న్యాయం చేకూరుస్తామని చెప్పడంలో ఉద్దేశ్యం ఏమిటంటే ఏ మత గ్రంథాలలో ఎలా ఉంటో, వారి జీవన విధానాలు కూడా అలానే అవలంబించుకోవడానికి ప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని, ఎలాంటి జోక్యం కలుగజేసుకోదని దీని ఉద్దేశ్యం. కాని దీనిని అమలు చేయడంలో చాలా చిక్కు ప్రశ్నలెదురవుతాయి. కృపాణం ధరించిన సిక్కులను పార్లమెంటులోకి అనుమతించాలా? ముస్లింలు ఎలాంటి మనోవర్తి చెల్లించకుండానే నాల్గు పెళ్ళిళ్లు చేసుకోవచ్చా? సరైన ఆధారాలు లేకుండానే ప్రస్తుతం ఉన్న బాబ్రీ మసీదును కూల్చి రామమందిర నిర్మాణానికి అవకాశం ఇవ్వవచ్చా? ఇలాంటి గడ్డు సమస్యలకు అందరికి ఆమోదయోగ్యమైన పరిష్కారాలు సాధించాలంటే ఉమ్మడి పౌర స్మృతి [Common Civil Code]ని అనుకరించక తప్పదు.

సెక్యులరిజం అంటే ఇప్పుడున్న అర్థంలో కాకుండా విస్తృతమైన అర్థంలో చూడాలి. అన్ని పార్టీలతో సహా అందరు కలిసి జాతీయ స్థాయిలో చర్చ జరిపి "సెక్యులరిజం" అంటే ఏమిటో నిర్వచించాలి. ఈ నిర్వచనం నుండి ఏ విషయం ఏ మతం కిందా మినహాయింపు పొందకూడదు. అన్ని మతాల సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక సమస్యల పరిష్కారాన్ని ఒకే రకమైన చట్టం, స్మృతి ఉండాలి. ఇలా ఉండాలని కూడా రాజ్యాంగం 44వ ఆర్టికల్ స్పష్టంగా చెబుతుంది. వి.హెచ్.పి., ఆర్.ఎస్.ఎస్. మొదలయిన సంస్థలను హిందువులకు, హిందూ మతానికి పర్యాయపదంగా వాడుతున్నారు. ముఖ్యంగా అభ్యుదయవాదులనబడే వారు ఈ సంస్థలను దుయ్యబడుతూ అభివృద్ధి నిరోధకాలని, సాంప్రదాయ చాందసవాదులని విమర్శిస్తున్నారు.

ఒకవేళ వాస్తవంగానే ఈ సంస్థలు హిందూమత కార్యకలాపాలలో పనిచేస్తున్నా సెక్యులర్ దేశంలో నివసిస్తున్న మనం విమర్శించనవసరం లేదు. ముస్లిం, సిక్కు మతాల వారు కూడా మతం పేరుతో రాజకీయ పార్టీలనే ఏర్పాటు చేసుకుని వాటి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఇది వరకు చెప్పినట్లుగా కేవలం వి.హెచ్.పి., ఆర్.ఎస్.ఎస్., బి.జె.పి.లే కాకుండా ముస్లింలీగ్, అకాలీదళ్ మొదలైన ముస్లిం మరియు సిక్కు మత పార్టీలే కాకుండా మనదేశంలో ఉన్న దిగితా అన్ని రాజకీయ పార్టీలు మతాన్ని అడ్డంపెట్టుకుని ఓట్లు సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి.

దేశాన్ని కుల, మత, భాష ప్రాంతీయ తత్వాలపైన మన నాయకులు అడ్డంగాను నిలువుగాను విభజించడానికే పూనుకున్నట్లు కనిపిస్తున్నది.

నిజానికి భారత ప్రజలు ఏ రకమైన విభజనకైనా, అగాదివేలకైనా వ్యతిరేకులని మన చరిత్ర చెబుతుంది. కేవలం ఓటు బ్యాంకు కోసమే మన నాయకులు మతపరమైన, కులపరమైన, భాష, ప్రాంతీయపరమైన అంశాలపై రాగద్వేషాలను ప్రజలకు నూరి పోస్తున్నారు.

మనం హింసాయుత నేర్పాటువాద ఉద్యమాల మధ్యన భయాందోళనలతో కాలం గడుపుతున్నాము. వీటికి తోడుగా మానవ సంబంధాలకు గొడ్డలిపెట్టుగా పరిణమించిన ఈ మతకల్లోలాలు ప్రజలను నిర్వీర్యం చేస్తున్నాయి. ఇది మానవతావాదంతో ప్రేమతో, స్నేహంతో ఉదారంగా పెద్ద మనసుతో సమస్యలను పరిష్కరించుకోవాల్సిన సమయం. విషయాన్ని సమస్యాదృక్పథంతో సామాజిక విలువల ఆధారంగా ఆలోచించగలగాలి. అప్పుడే నేడు దేశంలో హిందూ-ముస్లింలలో చోటు చేసుకున్న భద్రతా రాహిత్యాన్ని సామరస్య పూర్వకంగా తొలగించిన వాళ్ళమవుతాము.

సెక్యులరిజాన్ని ఓట్ల కోసం దిగజార్చకుండా దానికొక అత్యున్నత గౌరవాన్ని రాజకీయాలకు అతీతంగా ఉండడానికి ప్రయత్నం చేసినవాడే సెక్యులరిజం అర్థవంతం అవుతుంది. అప్పుడే హిందూ-ముస్లిం-సిక్కుల మధ్య సంఘీభావం నెలకొంటుంది.

-పుల్లూరి సంపత్‌రావు.

రానుందిలే మంచి మబ్బు

అమెరికాలోనే కాదు, ఈ భూమ్మీద పుట్టిన ఏ జీవి అయినా పరిశుభ్రమైన కలుషితం కాని గాలిని పీల్చాలని కోరుకొంటుంది. నిజానికి అదేం కొండమీద కోతేంకాదు. అందుచేతనే అమెరికన్‌లంతా కాలుష్య నివారణ కోసం ఎన్ని కోట్ల డాలర్లు ఖర్చైనా లెఖ్ఖ చెయ్యటంలేదు. వాతావరణాన్ని పరిశుద్ధంగావించేందుకై ఆర్థిక శాస్త్రవేత్తలు, విజ్ఞాన శాస్త్రవేత్తలు, కర్మాగారాధిపతులు, సంఘసేవకులంతా తమ వంతు కృషి తాము చేస్తున్నారు.

సంత్సరానికి 25 నుండి 35 బిలియన్ డాలర్లు ఖర్చుతో అమెరికన్లు వాతావరణాన్ని మెరుగుపరుస్తున్నారు. ఉత్పత్తిదారులు వాతావరణాన్ని కలుషితం గావించని విద్యుత్తూ, మిథనాల్, సహజవాయువులతో పని చేసే కార్లను కూడా త్వరలోనే ప్రవేశపెట్టబోతున్నారు. సవరించనున్న చట్టాల ప్రకారం ఆమ్లవర్షాలకు కారణమవుతున్న సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ వాయువులను ఫ్యాక్టరీలు, మోటారు వాహనాలు వాతావరణంలోకి విడిచిపెట్టకూడదు. ప్రెసిడెంట్ బుష్ ఆమోదముద్ర కోసం ఈ చట్టాలు పంపబడ్డాయి.

వాటి ప్రకారం అమెరికాలో 2 వేల సంవత్సరం నాటికి ఓజోన్‌పొరను దెబ్బతీసే సి.యఫ్.సి, క్లోరిన్, ఇతరవాయువులను వెలువడనివ్వబోరు. సంవత్సరానికి కోటి టన్నుల సల్ఫర్ డయాక్సైడ్, మిలియన్ టన్నుల నైట్రోజన్ ఆక్సైడ్‌లను నివారించి 1992 నాటికి వాతావరణాన్ని కలుషితం కానివ్వనీ బొగ్గును వాడాల్సి ఉంటుంది. 2003వ సంవత్సరానికి వాహనాలు 60 శాతం నైట్రోజన్ ఆక్సైడ్‌లు, 40 శాతం హైడ్రోకార్బన్లు తగ్గిస్తున్నారు. అప్పటికే పది లక్షలకు మించి మంచి ఇంధనాన్ని (మోటారు వాహనాల్లో) వాడాల్సి ఉంది. ఇంకా 90 శాతం విషపూరితమైన, కేన్సర్‌ను కల్గించే రసాయన పదార్థాలను వాతావరణంలోకి రానివ్వరు. యుద్ధాలకు చేసే వ్యయంతో వాతావరణకాలుష్యాన్ని అరికడితే భూమాత చల్లటి గాలిపీల్చుకొంటుంది కదా! - ఎ.యస్.యస్.

అంతర్జాతీయ మహిళ విజయలక్ష్మి పండిట్

సంపన్న కుటుంబములో జన్మించి ప్రజల శ్రేయస్సే తన శ్రేయస్సుగా భావించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు దేశభక్తురాలైన విజయలక్ష్మి పండిట్ 90వ యేట మొన్న పరమపదించడం విచారించతగిన విషయం.

భర్త రంజిత్ పండిట్ తో కలసి ఆమె అనేక మార్లు జైలునకు వెళ్లిరి. బెంగాలు కరువు సమయములో ప్రజలకు అనేక ఉదారకార్యక్రమములను

పాఠశాలభవన ప్రారంభోత్సవం

మహబూబ్‌నగర్, డిశంబరు 6: మహబూబ్‌నగర్ డివిజన్‌లోని వెనుగొండ గ్రామంలో 85 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ఉన్నత ప్రాథమిక పాఠశాల భవనాన్ని శాసనసభ్యులు శ్రీ జెన్నారెడ్డి జనార్దన్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ భవనాన్ని ఎన్.ఆర్.ఇ.పి రోజ్‌గార్ నిధులతో నిర్మించినట్లు గ్రామసర్పంచ్ శ్రీ ఎం. రాంరెడ్డి తెలిపారు.

40 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన పశువుల ఆస్పత్రి భవనాన్ని కూడా శాసనసభ్యులు శ్రీ జె.జనార్దన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. క్రాంతి పథకం క్రింద మంజూరు అయి అసంపూర్తిగా ఉండగా రోజ్‌గార్ నిధులతో పూర్తి చేశారని సర్పంచ్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవాలకు ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ జె.మన్ మోహన్ రెడ్డి, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ శశివర్ధన్ రెడ్డిలు హాజరయ్యారు.

ఇల్లుకట్టుకునేవారు అంబేద్కర్ సంఘానికి రు.2వేలు లంచం ఇవ్వాలా?

హైదరాబాద్, డిశంబరు 6: సరూర్‌నగర్‌లోని సర్వే నెం. 9/1, బొమ్మనిగండి భూమిలో పంపిణీ చేసిన పట్టాల స్థలాలను అక్రమంగా అమ్ముతూ దౌర్జన్యాలు సాగిస్తున్న వారిపై తగు చర్య తీసుకోవాలని కోరుతూ రంగారెడ్డి కలెక్టరుకు సరూర్‌నగరునివాసుల సంక్షేమ సంఘం ఒక మహజరు సమర్పించింది. అందులో ఇలా వివరించారు.

1984 సంవత్సరంలో సరూర్‌నగర్ ప్రజలకు సర్వే నెం.9/1 లో 362 పట్టాలను పంపిణీ చేశారు. ఈ పట్టాల పంపిణీలో ఎన్నో అవకతవకలు జరిగినందున సరూర్‌నగర్ ప్రజలు అప్పటి (1984) జిల్లాకలెక్టర్, ముఖ్యమంత్రి స్థానిక శాసనసభ్యులకు ఫిర్యాదు చేయటంతో ప్రభుత్వం వెంటనే 'స్టే' మంజూరుచేసి విచారణ జరిపించాలని ఆజ్ఞాపించింది. ఈ పట్టాల విషయంలో రెవిన్యూ అధికారులు అనేక అవకతవకలకు పాల్పడి విచారణ జరిపించడంలో తీవ్ర జాప్యం చేయడంతో ఒక ప్రయివేటు వ్యక్తి ఈ స్థలం తనదని కోర్టులో కేసు వేయడం జరిగింది. ప్రభుత్వానికి ప్రయివేటు వ్యక్తికి మధ్య కేసు నడుస్తుండగా ఈ పట్టాల పంపిణీలో అనేక అవకతవకలకు పాల్పడిన అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు శ్రీ డి. బాలయ్య, బి. ముత్యాలు, బి.కెగన్‌రావు, ఎం. కాళిదాసు, ఎ.శివశంకర్, ఐలయ్యలు కలిసి పట్టాస్థలాలలోని మట్టిని, రాళ్లను బాహాటంగా అమ్ముకొనుచున్నారు. ఈ విషయమై స్థానిక మండల రెవెన్యూ అధికారికి విన్నవించినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం లేదు. ప్రభుత్వం పంపిణీ చేసిన పట్టాపత్రాలను అసలు వ్యక్తులకు ఇవ్వకుండా వాటిని పది నుంచి పదిహేను వేల రూపాయల కొకపట్టాను బాహాటంగా అమ్ముకొనుచున్నారు. ఈ పట్టాస్థలాల ప్రక్కనే గల స్మశానవాటికను కూడా త్రవ్వి మట్టిని అమ్ముకొని ఆస్థలాన్ని ప్లాట్లుగా చేసి అమ్ముకోనడానికి చూస్తున్నారని ఎం.ఆర్.ఓ.కు ఫిర్యాదు చేసి ధర్నాచేయడంతో స్థలాన్ని సందర్శించి తగు చర్య తీసుకుంటానని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు గైకొనలేదు. కావున పేదప్రజలు భూములను (పట్టాలను) అక్రమంగా అమ్ముకొని వ్యాపారం చేస్తున్న వారిపై తక్షణమే తగు చర్యలు గైకొని పట్టాల లబ్దిదారులకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నాము.

గంజ్‌దుండ్‌వారలో కర్ఫ్యూ

లక్నో, డిశంబరు 6: మతపరమైన ఘర్షణలు, అల్లర్లు కారణంగా ఇటావా జిల్లాలోని గంజ్‌దుండ్‌వారా పట్టణంలో నిరవధిక కర్ఫ్యూ విధించారు.

బుధవారం జరిగిన దౌర్జన్య సంఘటనల కారణంగా 60 దుకాణాలు దగ్ధం అయ్యాయి. ఇరువురు వ్యక్తులు కాలిన గాయాలతో మరణించారు.

భారతీయ జనతాపార్టీ పార్లమెంట్ సభ్యురాలు ఉమాభారతి బహిరంగసభ సందర్భంగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడిందని అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఈ ఘర్షణల కారణంగా 40లక్షల రూపాయల విలువైన ఆస్తి దగ్ధమైందని ఆయన చెప్పారు.

ఘర్షణలతో సంబంధం ఉన్న 40మంది వ్యక్తుల్ని పోలీసులు అరెస్టుచేశారు. పోలీసు ఉన్నతాధికారులు పట్టణంలో మకాంపెట్టి పరిస్థితిని అదుపుచేస్తున్నారు.

తిరుపతిలోవిద్యార్థిసమాఖ్యమహాసభలు

హైదరాబాద్, డిశంబరు 6:: ఎ.ఐ.ఎస్.ఎఫ్. రాష్ట్ర సమితి సమావేశం నవంబర్ 21న రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రవీంద్రబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సి.పి.ఐ. కార్యదర్శి శ్రీ నల్లమల గిరిప్రసాద్ ఎ.ఐ.ఎస్.ఎఫ్ జాతీయసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ టి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

డిసెంబర్ 7, 8, 9 తేదీలలో తిరుపతిలో జరుగు సమాఖ్య 38వ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర సమితి అన్ని శాఖలకు పిలుపునిచ్చింది. మహాసభ సన్నాహాలను సమీక్షించింది. భవిష్యత్ కార్యక్రమాన్ని రాష్ట్రసమితి ప్రధానకార్యదర్శి శ్రీ వి.మదన్ ప్రవేశపెట్టారు. మహాసభ ప్రారంభసూచకంగా విద్యార్థులలో తిరుపతిలో మహాప్రదర్శన, బహిరంగసభ నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

దేశసమైక్యత, సమగ్రతలను కాపాడటానికి, మతోన్మాదులను ఎదుర్కొని, మతసామరస్యతను కాపాడే దానికి, వెనుకబడిన తరగతులకు కల్పించిన రిజర్వేషన్లు పరిరక్షించడానికి జరిగే పోరాటాలలో సమాఖ్య కార్యకర్తలు అగ్రభాగాన వుండాలని శ్రీ గిరిప్రసాద్ విజ్ఞప్తి చేశారు. జాతీయసమితి ప్రధానకార్యదర్శి శ్రీ టి.లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ విద్యార్థి యువజనులు అనేక సమస్యలవలయంలో కూరుకుపోయారని దీనికి పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలే కారణమని ఆరోపించారు. విద్యా, పనిహక్కులను రాజ్యాంగం ప్రాథమిక హక్కులలో చేర్చాలని ఆయన డిమాండ్‌చేశారు. వెనుకబడిన తరగతులవారికి 27శాతం రిజర్వేషన్ల పరిరక్షణకు పోరాటం సాగించాలని విద్యార్థిలోకానికి పిలుపునిచ్చారు. అదే సందర్భంలో ఈ దేశాన్ని పీల్చడానికి ప్రయత్నం చేస్తున్న మతోన్మాదుల ఆటలు కట్టించాలని విజ్ఞప్తిచేశారు. రాష్ట్రమహాసభల ప్రాధాన్యతను శ్రీ మదన్ వివరించారు.

ఆటోడ్రైవర్లకు యూనియన్ ధన్యవాదాలు

శ్రీ జంగయ్య హత్య జరిగిన సందర్భంగా ఆలియాబాద్ ఆటోడ్రైవర్స్ బి.ఎం.ఎస్. శాఖ నవంబర్ 27 సాయంత్రం నుంచి రాత్రివరకు బంద్ పాటించింది. బంద్ సందర్భంగా ఆలియాబాద్ ఆటోడ్రైవర్స్ యూనియన్ కార్యదర్శులు సి.అశోక్‌కుమార్, ఎన్.రమేష్, టి.ప్రకాశ్, ఎం.మధుసూదన్, కె.రాంచందర్ ఇంకా యూనియన్ మెంబర్లు బి.రవీందర్‌రెడ్డి, బి.ఎ వకుమార్, కె.శ్రీనివాసరెడ్డి మొదలగువారిని ఖంషేర్‌గంజ్ పోలీసుస్టేషన్ వారు అరెస్ట్‌చేసి చంద్రాయణగుట్ట పోలీసుస్టేషన్‌లో ఉంచారు. రెండుగంటలు తర్వాత తిరిగి విడుదల చేశారు. బంద్ సందర్భంగా యూనియన్ నాయకులను పోలీసులు అరెస్టు చేసినందుకు యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. ఈ బంద్‌ను జంటనగరాల ఆటోడ్రైవర్స్ అందరు జయప్రదం చేసినందుకు యూనియన్ తరపున డ్రైవర్లు అందరికీ ధన్యవాదములు తెలియజేసింది.

నగరానికి చైనీస్ ప్రతినిధివర్గంరాక

ఉన్నతస్థాయి చైనీస్ ప్రతినిధివర్గం శ్రీ కై-షి-జి నాయకత్వాన నగరానికి 4న వచ్చింది. వారు గ్రామీణాభివృద్ధి సంస్థను సందర్శించి పెకట్టీతోను, ఉన్నతాధికారులతోనుచర్చలు జరిపారు. శ్రీ ఎ.వి.ఎస్. రెడ్డి, శ్రీ బి.సి. ముత్తయ్య వారికి ఇన్‌స్టిట్యూట్ కార్యకలాపాలు వివరించారు.

లారీయజమానులతో ట్రాఫిక్ అధికారుల చర్చలు

పోలీసు కంట్రోలు కార్యాలయంలో ట్రాఫిక్ విభాగం అడి.డిప్యూటీకమిషనర్ నవంబర్ 30న లారీ యజమానులతో సమావేశం ఏర్పాటుచేశారు. సుమారు గంటసేపు చర్చలు జరిగాయి. ఎం.సి. హెచ్. కమిషనర్ శ్రీ రమణాచారి, లారీ యజమానుల సంఘం ప్రతినిధి మహమద్ ఇక్బాల్ హాస్పేస్, ఆటోడ్రైవర్లు, ప్రతినిధి అమానుల్లాఖాన్ ప్రభృతులు పాల్గొన్నారు.

స్థాండును ఆటోనగరుకు మార్చడానికి మోటారుయూనియన్ కార్యదర్శి శ్రీ మహమద్‌ఖాన్ అంగీకరించారు. ట్రిడ్జి ప్రాంతంలో కల్లు, సారాయి దుకాణాలనుమీపాన వాహనాలు నిలిపేస్థలం ఏర్పాటు చేయిస్తామని డిప్యూటీకమీషనర్ హామీ నిచ్చారు.

సిగ్నల్ ఇంజనీరింగు ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవం

సిగ్నల్ ఇంజనీరింగు టెలికమ్యూనికేషన్స్‌కు సంబంధించిన ఇండియన్ రైల్వేస్, ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవం నవంబర్ 30న జరిగింది. శ్రీ ఎస్.వెంకటేశన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగిస్తూ 33 ఏండ్ల క్రితం స్థాపించిన ఇన్‌స్టిట్యూట్ సిబ్బందికి, క్రొత్తగా రిక్రూట్ అయినవారికి చక్కని శిక్షణ నిస్తోందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి గుర్తింపు కూడా పొందినదన్నారు.

జనరల్ మేనేజరు శ్రీ మదన్ ఎం.ఎల్. శర్మ అధ్యక్షతవహిస్తూ సురక్షిత రైలు ప్రయాణంలో ఆధునిక మార్పులను పొర్షించారు.

శ్రీ ఎన్.పి.కమల్‌రాజ్ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ పి.జి.నారాయణన్‌కు సత్కారం జరిగింది. శ్రీ వి.శంకర్ ధన్యవాదాలర్పించారు.

సెకండరీటీచర్ల ఖండన

పార్ట్‌టైం లెక్చరర్లపై జరిగిన లాఠీఛార్జిని అ.భా. సెకండరీ టీచర్ల సమాఖ్య ఖండించింది. లెక్చరర్ల కోర్కెలను సానుభూతితో పరిశీలించాలని ప్రభుత్వానికి శ్రీ ఎ.శ్యాంసుందరరావు విజ్ఞప్తిచేశారు.

మొహంతి పదవీస్వీకారం

'హిడా'వైస్‌చైర్మన్‌గా శ్రీ పి.కె.మొహంతి యానాల 3న పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఆయన వైజాగ్ మునిసిపల్ కమీషనర్‌గా, గుంటూరుజిల్లా కలెక్టరుగా పనిచేశారు.

లఘుపరిశ్రమలఅభివృద్ధికి ద.మ.రైల్వేప్రోత్సాహం

కాజీపేటలోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో యానాల 13న ద.మ.రైల్వే కొనుగోలుదారు-అమ్మకందారు సమావేశాన్ని లఘుపరిశ్రమల సేవాసంస్థ నిర్వహించింది. రైల్వేలు వాడకం చేసే వివిధ రకాల సామాగ్రి, స్థానిక పారిశ్రామికులు తయారు చేసే సామాగ్రి ప్రదర్శించబడ్డాయి.

స్టోర్సు కంట్రోలర్ శ్రీ ఎన్.రామస్వామి ప్రారంభం చేశారు. శ్రీ కె.ప్రసాద్‌రావు అధ్యక్షత వహించారు. శ్రీ కమాలుద్దీన్ అహ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైల్వే స్టోర్సుకు మొత్తం రు.1500 కోట్ల విలువగల సామాగ్రి కావాలని అందులో ద.మ. రైల్వేకు రు.160 కోట్లు అవసరమని శ్రీ రామస్వామి చెప్పారు. స్థానిక పరిశ్రమలు రైల్వేలకు కావలసిన సామాగ్రిని ఎక్కువగా తయారు చేయాలని కోరారు.

'ధర్నా'కు హిందీప్రచారసభ విద్యార్థులనిర్ణయం

ద.భా.హిం. ప్రచారసభ విద్యార్థుల యూనియన్ తమ కోర్కెలసాధనకై తరగతులు బహిష్కరించాలని, ధర్నా సాగించాలని నిర్ణయించారు. కళాశాల ఛాన్సలరు, చైర్మన్ శ్రీ రాజీవ్‌గాంధీ కల్పించుకుని న్యాయం చేకూర్చాలని కోరారు. రిజిస్ట్రారు వేమూరి అంజనేయశర్మను, ఆయన యిద్దరు సోదరులను పదవులను తప్పించవలసిందిగా విన్నవించారు. పి.జి.కళాశాలను మరోచోటకు మార్చరాదని సూచించారు.

అంబేద్కర్ యువజన సంఘం ఎన్నికలు

రామగుండం, డిశంబరు 6: కరీంనగర్ జిల్లా గోదావరిఖనిలోని 5వ ఇంక్‌లైన్ ఏరియాలోని పాఠశాల అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అధ్యక్షులుగా శ్రీ ఎన్.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా శ్రీ పి.రవీందర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి.రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎ.శ్రీనివాస్ కోశాధికారిగా శ్రీ కె.భూమయ్య ఆర్గనైజర్‌గా శ్రీ కె.నర్సయ్యలు ఎన్నికయ్యారు.

తప్పుడుసమాచారంతో ఆపినకమ్యూనిటీహాల్ నిర్మాణం

వనపర్తి, డిశంబరు 6: మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని తప్పుడు సమాచారంతో జాయింట్ కలెక్టర్ ఆపడాన్ని కౌన్సిలర్స్ శ్రీ బి. రాములు, కె.జి. మూర్తి, బాలీరు ఖండించారు.

3వ వార్డులోని కమ్యూనిటీహాలు నిర్మాణాన్ని (మున్సిపల్ స్థలంలో) మున్సిపల్ చైర్మన్ శ్రీ బి.లక్ష్మయ్య శంకుస్థాపన చేశారని, కమీషనర్ దీనికి హాజరయ్యారని వారు తెలిపారు.

హరిజనవాడలోని ఈ కమ్యూనిటీ హాలు యు.బి.ఎన్ క్రింద నిధులు మంజూరయ్యాయని, దురుద్దేశంతో 5వ వార్డు కౌన్సిలర్ శ్రీ జి.కొండయ్య, ప్రక్కనే వున్న రైస్‌మిల్ యజమాని రంగస్వామి 'మతకలహాలు' అనే సాకుతో స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ జి.చిన్నారెడ్డికి సమాచారం అందించి జాయింట్ కలెక్టర్‌తో ఈనెల 5వ కట్టడాన్ని ఆపారని వారు తెలిపారు.

వాస్తవాలను పరిశీలించకుండా హరిజనవాడలోని నిర్మాణాలను ఆపడానికి ప్రయత్నం చేయడంలో వింతయేనని, అభివృద్ధి పనులకు పాటుపడకుండా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు.

జాయింట్ కలెక్టర్ స్పాటుకు విచ్చేసి, పరిశీలించి కమ్యూనిటీహాల్ నిర్మాణానికి తోడ్పడాలని, తప్పుడు సమాచారంతో చర్యలు తీసుకోకూడదని వారు విజ్ఞప్తి చేశారు. (కం)

యువతిపై అత్యాచారం

రాజంపేట, డిశంబరు 6: పుల్లంపేటమండలం దిగువరెడ్డిగారిపల్లె గ్రామంలో 16 సంవత్సరాల యువతిపై అదే గ్రామానికి చెందిన రమణ (30) అనే వ్యక్తి అత్యాచారం జరిపాడని పోలీసులకు ఫిర్యాదు అందింది.

యువతి తన ఇంటిలో వుండగా రమణ వచ్చి తన ఇంటిలో పని వుందని చెప్పి పిలుచుకు వెళ్ళాడని అతని మాటలు నమ్మి ఇంటికెళ్ళగానే తలుపులు బిగించి తనపై అత్యాచారం జరిపాడని పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దక్షిణ మధ్య రైల్వే

వేలంప్రకటన

నం.Y.T.P.71.F.2 తేది:3-12-1990

లోకోషెడ్, ఎల్‌జిడి వద్ద లభ్యమగు కాలినబొగ్గు దిగువ తెలిపిన విధంగా లోకోషెడ్, లాలాగూడావద్ద 27-12-90 ఉ. 11-00 గంటలకు సీనియర్ డి.ఎం.ఇ/ఎంజి/హైదరాబాద్‌వారిచే బహిరంగవేలం చేయబడును.

షెడ్	పరిమాణం	వస్తువు	వేలంతేది
లాలాగూడా	45.8టన్నులు	కాలినబొగ్గు	27-12-90

2. పాటదారు రు.100/-ల ధరావత్తుసొమ్మును లోకో ఫోర్‌మన్ /లాలాగూడా వారికి నగదులో చెల్లించి రసీదు పొందవలెను. పాటదార్లందరికి ధరావత్తుసొమ్ము తిరిగి యివ్వబడును. కాని అధికమొత్తం పాటపాడినను ధరావత్తుసొమ్ము మిగిలిన సొమ్ము చెల్లించు సమయంలో సర్దుబాటు చేయబడును.
3. ప్రతి పాటదారు సంస్థ మొ. వాటి తరపున వేలంలో పాల్గొనేపుడు సదరు సంస్థ నుంచి తగిన పవర్ ఆఫ్ అటార్నీ కలిగి ఉండవలెను.
4. విజయం పొందిన పాటదారు పాట సొమ్ములో 25 శాతం డిపాజిట్‌ను తక్షణమే చెల్లించవలెను. మరియు మిగతాసొమ్ము మరియు 6.5 శాతం ఏపిజివన్‌టిని ఉత్తర్వు అందుకున్న 2 రోజులలోగా చెల్లించవలెను. ఒకవేళ మిగతా సొమ్ము 2 రోజులలోగా చెల్లించని పక్షంలో చెల్లించని మిగతా సొమ్ముపై రోజుకు 20.365 చొప్పున వడ్డీ వసూలు చేయబడును.
5. విజయం పొందిన పాటదారు కాలినబొగ్గును మిగతాసొమ్మును చెల్లించిన తరువాత 30 రోజులలోగా తీసుకొనిపోవలసి యుండును. లేనిపక్షంలో రోజు 1/2% చొప్పున స్థలం బాడుగ వసూలు చేయబడును.
6. పాటదారు మెట్రిక్ టన్నునకు మాత్రమే వేలం పాటకు అనుమతించబడును.
7. కాలినబొగ్గును లోకోషెడ్, ఎల్‌జిడి వద్దనున్న స్థలం నుండి వర్క్‌షాపు గేటు వద్ద నున్న అన్‌లోడింగ్ స్థలం వరకు తీసికొనిపోవుటకు రవాణా చార్జీలు రు. 2446-00లు ఉండును. సదరు సొమ్మును విజయం పొందిన పాటదారుడు పాటసొమ్ముతో పాటు చెల్లించవలెను.

కారణములు తెలుపకుండా ఏ పాటనైనా తిరస్కరించుహక్కు రైల్వేలవారు కలిగియున్నారు.

(సం)సీనియర్ డి.ఎం.ఇ/ఎంజి/, హైదరాబాద్/సికింద్రాబాద్.

PUB 579/90-91.

దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసు

నం.CW.148WV4562 తేది:28-11-1990

భాజీపేట-బెజవాడ మరియు డోర్నకల్-భద్రాచలం సెక్షన్‌పైన ఈ క్రింది పనులకుగాను రేటు పద్ధతిపైన ఓపెన్ టెండర్లు క్రింది సంతకందారునిచే 8-1-91నాడు మ.1-00 గం. వరకు కోరబడుచున్నవి.

వ. సం.	పనివివరణ	అంచనా విలువ రూ.	జమచేయ వేయవలసిన దరావత్తు సొమ్ము రూ.
1.	Kazipet-Vijayawada conversion of SWP to LWR carrying out ancillary works in connection with welding between chintalapalliand Intekanne	4,02,400/-	10,000/-
2.	Dornakal .Bhadrachallam road. Through sleeper renewals with CST9 plate/sleepers (M+4) density in Rudrampur siding (Assisted) from Km. 0/0 to 8/9	10,06,324/-	20,000/-
3.	Deep screening of ballast in Rudrampur Assisted siding from 0/0 t0 8/9	3,02,442/-	7,561/-
4.	Supplying, stacking and leading of stone ballast 50mm guage in Rudrampur assisted siding from Km 0/0 to 8/9	12,09,576/-	20,000/-

గమనిక:

పనియొక్క ప్రతి ఐటం దేనికదే ఒక విడి టెండరు. టెండర్లు పారం ఒక్కంటికి రు.250/- (రూపాయలు రెండువందలు మరియు యాభై మాత్రమే) మరియు ఏపిజివన్‌టి క్రింద రు.15-15 (రూపాయలు పదిహేను మరియు పైసలు పదిహేను మాత్రమే) నిమిత్తం 265.15లను 4-1-91నాడు సా.5-30 గం.ల వరకు స్వయంగా డివిజనల్ క్యాషియర్/చీఫ్‌క్యాషియర్/ఎన్‌సిఆర్/సికింద్రాబాద్, గుంతకల్, విజయవాడ, హుబ్లీ లేదా దక్షిణ మధ్య రైల్వేకి చెందిన ఏ స్టేషన్ మాస్టరుకైనా చెల్లించి ఆ మీదట పొందిన రసీదును టెండరుఫారం జారీకై పంపు అభ్యర్థనకు జతచేసి పంపి క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీతఫారములందే ఉండవలెను. ఈ కార్యాలయంనందు నేరుగా చేయబడు చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు. ధరావత్తుసొమ్మును 8-1-91 నాడు 3 గం.లు లేదా అంతకుముందుగా జమచేయవలెను.

2. ధరావత్తుసొమ్ము జతచేయని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.
3. టెండర్లు క్రింది సంతకందారుని కార్యాలయంలో 8-1-91నాడు మ.3-00 గంటలకు తెరువబడును. టెండర్లు తెరుచు సమయంలో ఏ టెండరుదారుడైనా హాజరుకాగోరినచో హాజరుకావచ్చును.

ఒకవేళ 8-1-91 ఏకారణం చేతనైనా సెలవు దినమైన పక్షంలో టెండర్లు మరునటి పనిదినమున తెరువబడును.

(సం)డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్/బిజి, (ద.మ.రైల్వే, సికింద్రాబాద్-500371.

PUB 576/90-91.



దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆసుపత్రి సిల్వర్‌జూబ్లీ సమావేశంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి.

సంఘీకార్మికులపైకాల్పులకు ఖండన

హైదరాబాద్, డిశంబరు 6: సంఘీ ఇండస్ట్రీస్ కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరించి, బహిరంగసభ జరుపుకోబోతున్న సమయంలో యాజమాన్యం కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పారిశ్రామిక కార్మికుల యూనియన్ ఒక ప్రకటన చేసింది.

కార్మికులకు చెందాల్సిన కనీస హక్కులనుకూడా పాటించకుండా యాజమాన్యం మొండివైఖరినవలంబిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నదని తమ సమస్యలను సాధించుకోవడానికి కార్మికులందరూ సంఘటితమై యూనియన్ ఏర్పాటు చేసుకోవడం మేనేజ్‌మెంట్‌కు కంటగింపై, ఇక తమ దోపిడీ కొనసాగదని భావించి, కార్మికుల మధ్య ఘర్షణలు, చీలికలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నదని తెలిపింది. జెండా ఆవిష్కరిస్తున్న కార్మికులపై స్వయంగా సంఘీ ఇండస్ట్రీస్ యజమాని గిరీష్ సంఘీ పిస్టల్‌తో కాల్పివేస్తానని బెదిరించాడని పేర్కొన్నది.

కార్మికులపై పోలీసులతో దాడులు చేయిస్తున్నారని చుట్టుప్రక్కల గ్రామస్థులపై కార్మికుల ఇళ్ళపై దాడులు చేస్తూ ప్రజలను, కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని యూనియన్ ఆరోపించింది.

సంఘీ ఇండస్ట్రీస్ కార్మికులపై జరిగిన కాల్పులపై న్యాయవిచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, న్యాయమైన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పోలీసుల దాడులను ఆపివేయాలని ఐ.ఎఫ్.టి.యు.సిటీ కమిటీ ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తున్నాయి. సంఘీ కార్మికుల పోరాటానికి పూర్తి మద్దతును తెలియజేశాయి.

అర్హతాపరీక్ష

డిగ్రీకళాశాలల అధ్యాపకులకు మౌఖిక పరీక్ష పూర్తికాగానే,అర్హతాపరీక్ష నిర్వహించే కార్యక్రమం చేపట్టగలమని ఎ.పి. కాలేజి సర్వీస్‌కమీషన్ చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు.

బీహార్‌లోకేంద్రజోక్యానికి ప్రతిఘటన:లల్లూ

న్యూఢిల్లీ, డిశంబరు 6:: బీహార్‌లో రాష్ట్రపతి పాలన విధించేందుకు చంద్రశేఖర్ ప్రభుత్వం ప్రయత్నించే పక్షంలో తీవ్ర పర్యవసానాలు ఏర్పడగలవని ముఖ్యమంత్రి శ్రీ లల్లూ ప్రసాద్ యాదవ్ హెచ్చరించారు.

కాంగ్రెస్(ఐ)తో చేతులు కలిపి అరాచక పరిస్థితుల సృష్టించేందుకు చంద్రశేఖర్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని పత్రికాగోష్ఠిలో కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీయాదవ్ ఆరోపించారు. తన ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాల్జేసేందుకు రాష్ట్రపరిపాలన విఫలంచేందుకు కేంద్ర ప్రభుత్వం సకల ప్రయత్నాలు చేస్తున్నదని చెప్పారు. ఈ ప్రయత్నాలను ప్రజలు గట్టిగా ప్రతిఘటించగలరని అన్నారు. గత నెలలో చంద్రశేఖర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీహార్‌నుండి కేంద్ర రిజర్వు పోలీసులను సరిహద్దు భద్రత దళాలను ఉపసంహరించారని, ప్రభుత్వం యొక్క ఉద్దేశాలను ఇది తెలియచేస్తున్నదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో సంప్రదించకుండ ఈ విధంగా కేంద్ర దళాలను ఉపసంహరించుకోవటంపై తాను నిరసన తెలియచేశానన్నారు.

జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు చేయాలనే డిమాండ్‌పై నిర్ణయం తీసుకోవలసింది కేంద్ర ప్రభుత్వమేనని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. కోరినమేరకు ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను తెలియచేశామని శ్రీ యాదవ్ పేర్కొన్నారు. కేంద్రం ఈ విషయమై నిర్ణయం తీసుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించగలదని చెప్పారు.

పారిశ్రామిక ప్రగతితో పోటీపడుతున్న వాతావరణ కాలుష్యం

ఉప్పల్, డిశంబరు 6: సాంకేతికపరంగా యంత్రాలద్వారా ఇతరత్ర సాధనాల ద్వారా మానవుడు ఎంతో ప్రగతి సాధిస్తున్నా మరో విధంగా నష్టపోతున్నాడని, నష్టపోవడానికి కారణం వాతావరణంలో కాలుష్యమేర్పడడమేనని ఎన్.ఎఫ్.సి. ఇంజినీరు శ్రీ ఎస్.ఆర్. కుల్‌కర్ణి రామంతాపూర్ పబ్లిక్‌స్కూల్‌లో ఆదివారం నాడు జరిగిన ఒక సమావేశంలో తెలియపరిచారు.

వాతావరణ కాలుష్యం వాహనాలువదిలే బొగ్గుపులుసు గాలి వలన, పెద్ద పెద్ద సిమెంటు, ధర్మల్, కెమికల్ ఇండస్ట్రీస్ వదిలిన గాలుల వలన ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

మానవుడు ఒక సారి గాలిపీల్చితే 40,000 నుండి 70,000 ల దూలికణాలను పీల్చుతున్నాడని అందులో కొన్ని శరీరానికి ఉపయోగపడేవి, కొన్ని ఉపయోగపడనివి కూడా వున్నాయని అయితే మనం రోజుకు 22,000 సార్లు కొన్నిలక్షల ధూళి కణాలను పీల్చి వదులుతున్నామని ఆయన పేర్కొన్నారు.

కొన్ని లక్షల దూళికణాలను మన పట్టణ పరిధిలోనే కాక ఇతరప్రదేశాలలో కల ఖార్ఖానాలు, ఫ్యాక్టరీలు మొదలుగు పారిశ్రామిక సంస్థలు వదిలే, బొగ్గుపులుసు గాలులు, రసాయనిక మిశ్రితవాయువులు, ఫ్లోరైటులు, సల్ఫైడులు, ఇథెలిన్, ఓజోనువాయువులు పీల్చినప్పుడు అవి నేరుగా ఊపిరితిత్తులపై ప్రభావితమై మనిషికి పోని కల్గిస్తుందని తద్వారా ఆస్తమా, లంగ్ క్యాన్సర్, క్రానిక్, బ్రాంకిట్‌రోగాలు ప్రబలే ప్రమాదం వుంది అని ఆయన వివరించారు.

పారిశ్రామిక యజమానులు ఫ్యాక్టరీలలో పొల్యూషన్‌బోర్డును సంప్రదించకుండా వారి ఇష్టప్రకారంగా ఫర్నేస్ పొగ గొట్టాలను తక్కువ ఎత్తులో నిర్మించి కాలుష్యానికి కారణభుతులౌతున్నారని ఆయన విచారం వ్యక్తపరిచారు.

కాలుష్య నివారణకు నేడు ఎన్నో ఆధునిక పద్ధతులు, పరికరాలు ఉన్నాయని అవి డ్రైఫిల్టర్లు, సబ్స్‌క్రైబర్లు, ఎలక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్లు అని తెలుపుతూ వీటి ద్వారా కాలుష్యాన్ని తొంభై-శాతం నివారించవచ్చునని ఆయన తెలిపారు.

చెట్లు పెంచడం వలన కూడా కాలుష్యాన్ని నివారించవచ్చుని చెట్లు బొగ్గుపులుసు గాలులను పీల్చి ఒకసారికి 1,20,000 ఆక్సీజన్ కణాలను వదులుతాయని ఆయన వివరించారు.

కాలుష్యనివారణ బోర్డు సంస్థలను పారిశ్రామికవేత్తలు సంప్రదించి వారి వారి ఫ్యాక్టరీల

లఘుపరిశ్రమలకు ఆశారేఖ



ఎ.పి.ఐ.ఐ.సి చైర్మన్ శ్రీ పురుషోత్తమరావు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, డిశంబరు 6.

చిన్నపరిశ్రమలు, కుటీరపరిశ్రమలకు, మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా అల్పాదాయవర్గాలవారికై ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఎపిఐఐసి) దృష్టి కేంద్రీకరిస్తుందని ఆ సంస్థ చైర్మన్ శ్రీ టి. పురుషోత్తమరావు అన్నారు

'ఆంధ్రపత్రిక'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ సంస్థ ఇక్కడ "పరిశ్రమలను పెట్టుకునేవారికి రోడ్లు, షెడ్లు, నీటి వసతి మొదలైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం" అని ఆయన చెప్పారు. ఇందుకుగాను కార్పొరేషన్ పరిశ్రమలు పెట్టడానికి అనువైన ప్రదేశాలను గుర్తించి అక్కడి భూమిని సేకరిస్తుంది. ఆ తర్వాత పారిశ్రామిక ఉత్పత్తి, నిర్వహణలకుగాను షెడ్లు నిర్మిస్తుంది. అక్కడకు కావలసిన రోడ్లు సౌకర్యాలు, నీటి సదుపాయాలు, విద్యుచ్ఛక్తి తదితర సదుపాయాలను సంబంధిత సంస్థలను సంప్రదించి ఏర్పాటు చేస్తుంది. క్లుప్తంగా చెప్పాలంటే రెడిమేడ్ షెడ్లు, రోడ్లు....పరిశ్రమలు పెట్టేవారికి అందించడమే కార్పొరేషన్ పని. అయితే తామిచ్చేది పరిశ్రమల స్థాపనకు అనుమతి కాదని, పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమయ్యే వనరులను ఏర్పాటు చేయడం వరకే తమ బాధ్యత అని శ్రీ పురుషోత్తమరావు పేర్కొన్నారు.

ఇప్పటివరకు పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (పడిసి)గానీ, ఎస్.ఎఫ్.సి.గానీ బడాబడా పారిశ్రామికవేత్తలకే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి గానీ, సామాన్యులకు అందుబాటులోకి రావడంలేదనే విమర్శ ఉంది. అయితే మీ కార్పొరేషన్‌కూడా బడా పారిశ్రామికవేత్తలకే ప్రాధాన్యత ఇస్తుందా అని అడుగగా ఆయన "సామాన్యులకు కార్పొరేషన్ సేవలు అందాలనేదే మా సంకల్పం. గత 16 ఏళ్ళలోని పరిణామాలు, అభివృద్ధి రేటు గమనించి ఒక సమగ్రమైన అవగాహనతో ముందుకడుగేస్తున్నాం. అల్పాదాయవర్గాలవారికి చేయూతనిచ్చేలా గ్రామీణ పారిశ్రామికవృత్తులను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో కార్యక్రమాలను రూపొందిస్తున్నాం. ఇందుకు ప్రారంభం వరంగల్ జిల్లాలో చేస్తున్నాం" అని ఆయన తెలిపారు. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేటలో చేనేత పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. నవహారా సంఘాలకు ఉపయోగపడే ఈ కార్యక్రమం బడుగువర్గాలకు మేలు చేస్తుంది. నగరాలలో మాదిరిగా విస్తారమైన యాంత్రిక జీవితం కాకుండా "ప్రతి ఇంటిలో పరిశ్రమ, ప్రతిపరిశ్రమలో ఇంటి వాతావరణం, హ్యూమన్ రిలేషన్‌షిప్స్ (మానవ అనుబంధాలు) ఉండాలి. పరిశ్రమలలో కేవలం వస్తువుల ఉత్పత్తేకాక మానవ వికాసానికి అనువైన వాతావరణం ఏర్పడాలి. పరిశ్రమ కుటుంబంలో భాగం కావాలి. కుటుంబం పరిశ్రమలో భాగం కావాలి. ఆ ఉద్దేశ్యంతోనే గ్రామీణ పారిశ్రామికవృత్తుల (ఏలేక్ ఇండస్ట్రియల్ సెంటర్స్) ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాం" అని ఆయన చెప్పారు.

ఇంకా నగరాల శివార్లలో కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఆటోనగర్‌లు సామాన్యులకోసమేనని, అయన చెప్పారు. పీటీవల్ల లారీలు, కార్లు రిపేర్లు, సర్వీసింగ్‌లకోసం నగరాలలోకి ప్రవేశించే శ్రమ తప్పుతుంది. దీనివల్ల నగరాలలో వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. రిపేరింగ్, సర్వీసింగ్ సెంటర్స్‌ను పెట్టుకునేవారు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఆటోనగర్‌లలో ఎన్నో సౌకర్యాలను పొందుతున్నారు. మున్సిపాలిటీ అధికారుల అనుమతికూడా వారికి ఆటోనగర్‌వల్ల సులభంగా దొరుకుతుంది. హైద్రాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతోపాటు విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, వరంగల్, నిజామాబాద్‌లలో ఈ ఆటోనగర్‌లు ఉన్నాయని ఎపిఐఐసి చైర్మన్ చెప్పారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేసిన పారిశ్రామికవాడల, (ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ల)లో పరిశ్రమలు పెట్టుకోడానికి దరఖాస్తుచేసే పద్ధతిని వివరిస్తూ శ్రీ పురుషోత్తమరావు "ఎపిఐఐసి పేర ఎర్నెస్ట్‌మనీ డిపాజిట్ (ఇఎండి) కట్టాలి. ప్లాటయితే ఎకరానికి 2,500 రూపాయలు, షెడ్డయితే 8 వేల రూపాయలు(ఒక్కొక్కదానికి) కట్టాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారీదు 50 రూపాయలు. దరఖాస్తుతోపాటు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నుండి ఎస్.ఎస్.ఐ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ డూప్లికేట్ జతచేయాలి. ఇంకా ప్రాజెక్టు రిపోర్టు, భాగస్వామ్యపత్రాలు, మెమోరాండం అఫ్ అసోసియేషన్ మొదలైన పత్రాలు జతపరచాలి. పూర్తి చేసిన దరఖాస్తులను సంబంధిత జిల్లాల సీనియర్ రీజినల్ మేనేజర్‌కు ఇవ్వాలి. రాష్ట్రంలో 15 మంది సీనియర్ రీజినల్ మేనేజర్లు ఉన్నారు. నానల్‌నగర్, జీడిమెట్ల, మౌలాలి, చందూలాల్ బారాదరి, పటాన్‌చెరు, వరంగల్, నిజామాబాద్, విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, నెల్లూరు, కర్నూలు, రేణిగుంటలలో సీనియర్ రీజినల్ మేనేజర్లు ఉన్నారు".

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలవారికి ఇఎండి, దరఖాస్తు విలువలో పూర్తి మినహాయింపు ఉంటుంది. అలాట్‌మెంట్‌లో ప్రాధాన్యతకూడా ఇస్తారు. షెడ్లు,

(మిగతా 8వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్‌గా శ్రీ టి.పురుషోత్తమరావు 1990 అక్టోబర్ 19న పదవీబాధ్యతలు స్వీకరించారు. 1967 నుండి 78 వరకు రెండుసార్లు ఆయన శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన వరంగల్ శాసనసభా స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పి.సి.సి. ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కో-ఆర్డినేటర్‌గా, పార్టీ శిక్షణా కార్యక్రమం ఇన్-చార్జ్‌గా.....ఇంకా ఎన్నో పదవులలో ఆయనకు అనుభవం ఉంది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మజ్దూర్ యూనియన్ చైర్మన్‌గాకూడా ఆయన ఉన్నారు. అనంతకాలం గ్రంథాలు చదివిన ఆయన తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో మంచివక్త కూడా. అట్టడుగు వర్గాల ప్రజలతో సన్నిహితంగా మెలిగే ఆయన అనేకవిధులతోకూడా ఆత్మీయంగా మాట్లాడడం, వారి సమస్యలు పరిశీలించి, పరిష్కరించడం ఎపిఐఐసి ఛాంబర్‌లో కనిపించింది. ఆధ్యాత్మిక, తాత్విక చింతనలు, పాలనాదక్షత ఒకే వ్యక్తిలో ఉండటం అరుదు. అది ఆయన సాధించారు. నగరాలకు, సంపన్నవర్గాలకు పరిమితమయ్యే పరిశ్రమలు నేడు ఆయన నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాలను శోభితం చేస్తాయని ఆశించవచ్చు.

ఆయనకున్న విస్తృత అనుభవం కారణంగానే రాష్ట్రప్రభుత్వం కేబినెట్ రాంక్‌గల చైర్మన్ పదవిని ఆయనకు ఇచ్చి అదరించింది.

సరయిన అవగాహన, సమగ్రమయిన ఆలోచన, కార్యదక్షతగల ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారి పాలనలో కార్పొరేషన్‌ను శక్తివంతంగా, స్వయంప్రతిపత్తిగల సంస్థగా తీర్చిదిద్దగలనే ఆశాభావాన్ని శ్రీ టి.పురుషోత్తమరావు వ్యక్తం చేశారు.

నగరంలోని గోషామహల్ స్టేడియంలో హోంగార్డుల పెరేడ్ తిలకిస్తున్న డి.జి.పి శ్రీ ఆర్.ప్రభాకరరావు, నగర పోలీస్‌కమీషనర్ శ్రీ భాస్కరరావు, డి.ఐ.జి శ్రీ అప్పారావు.

ఇరిగేషన్ పనులకాంట్రాక్టుల్లోఅక్రమాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 6:

శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడికాలువ రెండవదశ నిర్మాణం పనుల కాంట్రాక్టులను అప్పగించడంలో నిబంధనలను అతిక్రమించి పెద్దయెత్తున అవకతవకలు జరిగిన దృష్ట్యా ఈ అక్రమాలను ప్రజల దృష్టికి తెచ్చేందుకుగాను కోర్టులో కేసు వేయబోతున్నట్లు ఎం.సి.పి.ఐ. రాష్ట్ర కమిటీ కార్యదర్శి, శాసనసభ్యులు శ్రీ ఎం.ఓంకార్ ప్రకటించారు.

నేడిక్కడ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్సులో జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ఇరిగేషన్ పనుల్లో అనుభవమేలేని శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ కంపెనికి 5 కోట్ల రూపాయల విలువగల ఒక పనిని చేపట్టి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి చేయని శ్రీరామ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెన్నా ప్రభుత్వం కోట్ల రూపాయల కాంట్రాక్టులను అప్పజెప్పిందని శ్రీ ఓంకార్ ఆరోపించారు.

అలాగే సదరన్ ఇంజనీరింగ్ కంపెనీ, ప్రసాద్ రాజ్ ఇంజనీరింగ్ కంపెనీ నిజానికి ఒక్క కంపెనీయే అయినప్పటికీ రెండు కంపెనీలుగా గుర్తించి నిబంధనలను గాలికి వదిలి కాంట్రాక్టులను అప్పగించారని ఆయన విమర్శించారు.

అనుభవం వున్నవారిని తొలగించి, కనీస అర్హతలే లేనివారికి 'అర్హత'లు కలిగించి కాంట్రాక్టుల సమారాధన జరిపించారని చెబుతూ గతంలో భారీ కాంట్రాక్టులను పొందడానికై 30 శాతం తక్కువ మొత్తాలకు అంగీకరించి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చేవారని ప్రస్తుతం మాత్రం 40 శాతం ఎక్కువ ఖర్చు చూపిస్తూ కాంట్రాక్టులు సంపాదించుకుంటున్నారని శ్రీ ఓంకార్ వివరించారు. ఈ లెక్కన 70 శాతం నష్టం వస్తున్నదని అన్నారెడ్డి ఈ మురాలతో మిలాఖత్ అయ్యారని ఆయన ఆరోపించారు.

కాకతీయ రైలు దుర్ఘటనకు బాధ్యులెవరో తెలిసినప్పటికీ ఎవరూ ఏమీ చేయలేకపోయారని, జిల్లాల్లో పోలీసు అధికారులు నక్సలైట్లకు సలాములు చేస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో బస్సులు తిరగడంలేదని సర్వత్రా భయాందళనలు నిండివున్నాయని శ్రీ ఓంకార్ వివరించారు.

నర్మెట్ట సంఘటనకు చెన్నారే బాధ్యతని చెబుతూ రాష్ట్రంలో నక్సలైట్లదే రాజ్యంగా మారిందని శ్రీ ఓంకార్ విమర్శించారు.

ఆ తర్వాత రామజన్మభూమి వివాదం గురించి మాట్లాడుతూ వివాదస్థలాన్ని పురావస్తుశాఖకు అప్పగించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ పార్టి వివాదాలను పరిష్కరించకుండా మురగబెట్టి వాటి ద్వారా రాజకీయలబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని ప్రస్తుత పరిస్థితుల్లో మతసామరస్యాన్ని పరిరక్షించేందుకై రామపక్షాలు పూనిక తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో మండల వ్యవస్థను రద్దు చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు శ్రీ ఓంకార్ పేర్కొన్నారు.

కోర్టులోకేసు:ఓంకార్ ప్రకటన

ప్రస్తుత కాంట్రాక్టులో 160 కోట్ల రూపాయల స్థానే 60 కోట్ల రూపాయల పని మాత్రమే జరుగుతుందని ఈ విధంగా ప్రజాధనం వ్యర్థమైపోతూ దుర్వినియోగమవుతోందని శ్రీ ఓంకార్ వెల్లడించారు.

ఈ భారీ కాంట్రాక్టుల్లో 6 శాతం ముడుపులు కొందరు పెద్దలకు ముడుతున్నాయని ఇవన్నీ ప్రజల ముందు వుంచడానికే తాను కోర్టుకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు.

భూస్వాములకొమ్ము కాస్తున్ననక్సల్స్

నక్సలైట్లు పాసిట్టు గ్యాంగులుగా తయారై భూస్వాములకు కొమ్ము గాస్తున్నారని హత్యలు చేయడం వారికి వినోదంగా మారిందని గ్రామాల్లో తమ పార్టీ కార్యకర్తలు నక్సల్స్ బెదిరింపులకు భీతి చెంది పార్టికి రాజీనామాలు ఇవ్వాలని ఆలోచించే పరిస్థితి ఏర్పడిందని శ్రీ ఓంకార్ పేర్కొన్నారు.

శ్రీ పాశ్వాన్, శ్రీ జార్జి ఫెర్నాండెజ్ వంటి నాయకులు నక్సలైట్లను కీర్తిస్తున్నారని చెబుతూ రాష్ట్రంలో డా.పి

సి.పి.ఐ. కార్యకర్తలచే హత్యచేయబడిన సి.పి.ఎం.కార్యకర్త బొమ్మెనశ్రీనివాసు

సి.పి.ఎం.కార్యకర్తహత్య

హన్మకొండ, డిసెంబర్ 6:

వరంగల్ జిల్లా కురవిమండలం తొట్టుపల్లి గ్రామానికి చెందిన సి.పి.ఎం కార్యకర్త బొమ్మెన శ్రీనివాసు (25)ను సి.పి.ఐ. కార్యకర్తలు ఈ నెల 3 రాత్రి 9-30 నిమిషాలకు అతిదారుణంగా హత్య చేశారు.

ఆరోజు రాత్రి సి.పి.ఐ. పార్టికి చెందిన జిన్న పుల్లయ్య అగ్రామ సర్పంచ్ షేక్‌మీర, బంటుయాకయ్య, బంటు పుల్లయ్య, దొంతు వెంకట నారాయణ దొంతు బిక్షమయ్య, గిరిన వెంకన్న, కొత్త వీరన్న, కొత్త కృష్ణ, సంకూరి వీరన్న, సంకూరి లక్ష్మయ్య, జిన్న పుల్లయ్య, తాళ్ల యాకయ్య, తాళ్ల పక్కీరయ్యలు ఆగ్రామములో కొందరు పైచేటు వ్యక్తులు 16 యం.యం. సినిమా ప్రదర్శిస్తుండగా విద్యుత్‌ను నిలిపివేసి పాతదు శ్రీనివాసును బయటకు ఏదో పనిపై పిలిచి కత్తులు, గొడ్డళ్లు బరిశెలు తదితర మారణాయుధాలతో అకస్మిక దాడి చేసి అతి దారుణంగా హత్య చేసినట్లు తెలిసింది. హతుడు గత సంవత్సరమే సి.పి.ఐ. పార్టికి రాజీనామా చేసి సి.పి.ఎం. లో చేరి ఆపార్టికి బలం తెగా 8 నెలల క్రితం వారి కార్యకర్తలపై సి.పి.ఐ. దాడి చేయగా దానికి ప్రతికారంగా అగ్రామ సి.పి.ఐ. కార్యకర్త మోటపోతుల సాయిలుపై హత్యా ప్రయత్నం చేసి గాయపరిచిన వారిలో హతుడు నిందితుడు. కాగా గ్రామములో వివిధ సి.పి.ఐ., సి.పి.ఎం పార్టీల వారి ఘర్షణలు చిలికి చిలికి గాలివానల తయారై ఈ హత్యకు దారి తీసినట్లు గ్రామస్తులు భావిస్తున్నారు. హతుడికి గ్రామ సర్పంచ్ షేక్‌మీరాకు మధ్యతలెత్తిన వివాదాల కారణంగా ఒక మారు హతుడు కొందరి యువకులతో కలసి రైఫిల్, బాంబులు వగైరా మారణాయుధాలతో సర్పంచ్‌ను హత్య చేయుటకు కుట్రపన్ని రెండు మార్లు విఫలమై పోలీసులకు చిక్కినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని శరీరంపై 8 కత్తిపోట్లు,1 బరిసెపేటు, 5 గొడ్డలితో నరికినపేట్లులు కనిపించాయి. తీవ్ర గాయాలతో ఉన్న శ్రీనివాసును ఆర్.టి.సి. బస్ డ్రైవరును బెదిరించి బలవంతంగా మహబూబాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు గ్రామానికి వెళ్లి పరిస్థితి సమీక్షించారు. గ్రామములో భయాందోళనలు ఉద్రిక్తత ఉన్నందున పోలీసులు బందోబస్తు చేశారు.

బాపిరాజుపై ఖరి విచారకరం:సుధీర్

(ఆంధ్రపత్రికా ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 6:

ప్రభుత్వ వార్షికోత్సవం సందర్భంగా మలక్‌పేట నియోజకవర్గంలోని, సరూర్‌నగర్, హాయత్‌నగర్ మండలాలలో రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్న శ్రీ కె.బాపిరాజు తమకు తెలియకుండా ప్రారంభోత్సవ కార్యక్రమాలను తలపెట్టడం వల్ల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, శాసనసభ్యుడు శ్రీ పి. సుధీర్ కుమార్ తీవ్రంగా ధ్వజమెత్తారు.

మంత్రి తనను సంప్రదించకుండా రేపు తన నియోజకవర్గంలో కార్యక్రమాలను పెట్టారని ఆయనను సంప్రదిద్దామని ప్రయత్నిస్తే ఈ రోజు వరకు దొరకలేదని శ్రీ సుధీర్ నేడు విలేఖరులకు చెప్పారు. సంవత్సరంపాటు ఆయా అభివృద్ధి పథకాలను ప్రారంభించేందుకు ఎం.ఎల్.ఎ.లు కృషిచేసి నిధులు సేకరిస్తే చివరికి వారికే చెప్పకుండా మంత్రులు వాటిని ప్రారంభించడం ఏమి న్యాయమని ఆయన ప్రశ్నించారు.

గత ఏడేళ్లుగా పార్టీలేనే వారు ముఖ్యమంత్రి అయితే పార్టీ కోసం ఏమీ పని చేయని వారు మంత్రులైతే ఇలాగే ప్రవర్తిస్తారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. మంత్రుల ఈ వైఖరికి నిరసనగా స్థానిక ఎం.ఎల్.ఎ.లతో చెప్పకుండా కార్యక్రమాలను పెడితే వాటిని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా బహిష్కరిస్తారని ఆయన చెప్పారు.

శ్రీ బాపిరాజు వైఖరికి నిరసనగా రేపటి తన నియోజకవర్గంలోని కార్యక్రమాలను తమతోపాటు ఎం.పి. శ్రీ వకిలం శ్రీనివాసరావు కూడా బహిష్కరిస్తారని ఆయన చెప్పారు.

తాను అసమ్మతివర్గానికి చెందడం మలక్‌పేట నియోజకవర్గంలోని శ్రీ బాపిరాజు మామ ఫ్యాక్టరీ అయిన సిరీస్ కంపెనిని ఎత్తివేయాలని తాను కోరుచుండడం మంత్రి ఈ ప్రవర్తనకు కారణాలుగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. సిరీస్ కంపెనీవల్ల తన నియోజకవర్గంలోని ప్రజలు తీవ్ర కాలుష్య సమస్యపై బాధపడుచున్నారని దానిని ఎత్తివేయాలని గత 75 రోజులుగా రిలే నిరాహారదీక్షలు జరుగుతున్నాయని ఆయన వివరించారు.

మంత్రి ధోరణికి నిరసనగా ఆయనను మైసాబ్ చేయాలనుకొన్నామని అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి పరిపాలకులం ఉండే అవకాశం కేవలం కొద్దిరోజుల్లో అ ఆలోచనను విరమించుకున్నామని చెప్పారు. శ్రీ చెన్నారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే నిస్వార్థంగా అన్ని వర్గాలవారిని కలుపుకొని పనిచేస్తాడని అనుకున్నామని అయితే ఆయన దోరణిలో మార్పురాలేదని అన్నారు. అందువల్ల శ్రీ చెన్నారెడ్డిని తప్పించే అవసరం ఉందని ఆయనను త్వరలో తొలగించడం తప్పదని శ్రీ సుధీర్ చెప్పారు.

లెక్చరర్లపై కేసులు ఎత్తివేయాలి

హైదరాబాద్, డిసెంబర్ 6:

ఆంధ్రప్రదేశ్‌లో డిగ్రీ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న పార్ట్‌టైం లెక్చరర్ల సెక్రటేరియట్ ముందు పికెటింగ్ చేస్తూ విద్యామంత్రిని కలవాలని వెళ్ళిన సందర్భంలో పోలీసులు అమానుషంగా లాఠీ ఛార్జీ చేసి, తప్పుడు కేసులు పెట్టడంపట్ల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మార్పు బాలకృష్ణమ్మ తీవ్రంగా ఖండించారు.

పేనల్ టీచర్ల సమస్యను పరిష్కరించినవిధంగానే దాదాపు మూడు వేల మంది పార్ట్ టైం లెక్చరర్లను ఫుల్ టైం లెక్చరర్లుగా గుర్తించి వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డికి, ఉన్నత విద్యాశాఖ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డికి శ్రీ బాలకృష్ణమ్మ విజ్ఞప్తి చేశారు.

అమానుషంగా లాఠీ ఛార్జీచేసిన పోలీసు డిపార్ట్‌మెంటుపై తక్షణ చర్య తీసుకోవలసినదిగాను, పదిమంది పార్ట్‌టైం లెక్చరర్లపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయటకు ముఖ్యమంత్రి చొరవతీసుకొని ప్రశాంత పరిస్థితులు కల్పించి వారి సమస్య పరిష్కరించవలసినదిగాను శ్రీ బాలకృష్ణమ్మ కోరారు.

'క్రమశిక్షణ'పేరిట ఘనాలో పెద్దల నిర్వాకం

కన్నబిడ్డలను కాల్చుకుతినే కసాయితండ్రులు

అక్రా, డిసెంబర్ 6:

ఒక తండ్రి తన ముద్దుల కొడుకు 'కోఫి'ని వీపు నుంచి రక్తం కారే దాకా చితకబాదాడు. చేతులు కట్టేసి మరి కొట్టాడు. తిండి కూడా పెట్టలేదు. ఇంతకూ ఆ బాలుడు చేసిన మహాపరాధం ఏమిటంటే తండ్రిగారి స్నేహితుని వల్ల కలువునా ప్రవర్తించడమే.

మరో మాతృమూర్తి తన గారాబుకూతురు 'అడ్వోవా' చేతి వ్రేళ్లను రెండింటిని నరికివేసింది.

మనాలో బాలలపై యింతటి దారుణాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు ప్రజలలో విస్తృత ప్రచారం జరుగుతున్నది.

పిల్లలను బానిసలుగా చిత్రవధలకు గురి చేయడం, వాళ్ల ఇర్మానికి వాళ్లను రోడ్లకు వదిలేసి పోవడం, అమ్మడం, తెగనుర్తులు ముద్రించడం, వికలాంగులను చేయడం జరుగుతోందని బాలల గురించిన జాతీయస్థాయి కమీషన్ తెలిపింది.

పిల్లలకు తిండి, బట్ట, ఆశ్రయం నిరాకరించడం కూడా బాధ్యతలను విస్మరించడమే అవుతుందని 'అక్రా' విశ్వవిద్యాలయ సైకాలజీ అధ్యాపకులు శ్రీ అప్రిపా చెప్పారు.

క్రమశిక్షణ పేరుతోగాని నడవడి సరిదిద్దడం పేరుతోగాని యిలా చేస్తున్నారు. నైతికంగా ఇది సమర్థించదగినదేనని పెద్దల కథనం, అన్నారు. శ్రీ అప్రిపా. పిల్లలను బాదడం, తన్నడం, గోడకేసి కొట్టడం జరుగుతోందని ఆయన చెప్పారు. ఇలా మితిమీరి శిక్షించడం వలన పిల్లలు బాగుపడతారని అనుకోకూడదని కమీషన్ అభిప్రాయపడింది.

దారిద్ర్యం, నిరుద్యోగం,సౌకర్యాలలేమి, జనాభా పెరుగుదల యివన్నీ యిలాంటి దారుణాలకు కారణంగా చెప్తున్నారు.

150కిలోల గంజాయిపట్టివేత

విజయనగరం, డిసెంబర్ 6:

పోలీసులు బుధవారం రు. 2.5 లక్షల విలువచేసే 150 కిలోల గంజాయిని వర లక్ష్మి అనే మహిళ వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నం జిల్లా దేవరపల్లి నుంచి గంజాయితో నింపివున్న 4 గన్నీబాగ్‌లను, 12 పాలిథిన్ పాకెట్లను తీసుకుని కారులో వస్తుండగా ఆమెను ఇక్కడికి 35 కిలోమీటర్ల దూరంలోగల గిరివిడి వద్ద పోలీసులు పట్టుకున్నారు. వరలక్ష్మిని పోలీసులు అరెస్టు చేయగా కారు డ్రైవర్ మాత్రం తప్పించుకున్నాడు.

పూరిగుడిసెకు నిప్పంటుకుని ఇద్దరు పిల్లల మృతి

షిమోగా, డిసెంబర్ 6:

ఇక్కడికి సమీపంలోని మిల్లెఘట్టవద్ద ఒక అగ్ని ప్రమాదంలో 6, 4 సంవత్సరాల వయస్సుగల ఇద్దరు పిల్లలు మరణించగా, అరుగురు గాయపడ్డారు. వంటచేసే స్టవ్ పేలి పూరిల్లుకు నిప్పంటుకోవడంతో ఈ దుర్ఘటన సంభవించింది. పూరి గుడిసె పూర్తిగా దగ్ధమయిందని, గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్పించాలని పోలీసులు తెలిపారు.

"శ్రీహరిహత్య అమానుషం"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 6.

ఈ నెల 3వ తేదీ రాత్రి హనుమకొండలో అవహరించుకు వెళ్ళిన పాసెంజరు శ్రీ వి. శ్రీహరిని తీవ్రవాదులు హత మార్చడం అమానుషమని 'ఆంధ్రప్రదేశ్ అటవీక్షేత్రాధికారుల సంఘం' హైదరాబాదు శాఖ కార్యదర్శి శ్రీ పి. కనకరత్నం, ఉపకార్యదర్శి శ్రీ కె. బాల్ రెడ్డి నేడొక ప్రకటనలో ఖండించారు.

సైద్ధాంతిక పోరాటం చేస్తున్నామని చెప్పుకునే తీవ్రవాదులు ఇలాంటి చర్యలకు పాల్పడడం శోచనీయమని వారు తమ నిరసనను వ్యక్తం చేశారు.

తీవ్రవాదపంథాను చెందిన అరుణాక్క మరణానికి శ్రీ వి. శ్రీహరి కారణమని భావించి తీవ్రవాదులు ఈ హత్య చేసినట్లు తెలిసిందని అయితే అది అసత్యమని వారు వెల్లడించారు.

గతంలో కూడా ఇలాగే ఆదిలాబాద్ జిల్లా కరీంనగర్‌లో శ్రీ ఎ. కొండలరావు అనే ఫారెస్ట్‌రేంజ్ అధికారిని నిజామాబాదు జిల్లాలో శ్రీ అబ్దుల్ అలీ అనే ఫారెస్టర్‌ను ఏడి పర్యటనలో వున్నప్పుడు కాల్చిచంపడ జరిగిందని

ఇలా ప్రభుత్వోద్యోగులను పొట్టనపెట్టుకోవడాన్ని తాము తీవ్రంగా గర్హిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

అటవీశాఖ సిబ్బంది తమ విధినిర్వహణలో అడవులలో మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తూ తరచు తీవ్రవాదుల దుశ్చర్యలకు బలికావడం, గురికావడం జరుగుతోందని అధికారులను అపహరించుకుపోవడం, కాల్చి చంపడం వంటి చర్యలు సిబ్బంది మనో స్థైర్యాన్ని దెబ్బ తీస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వం పరిస్థితి తీవ్రతను గుర్తించి అటవీశాఖ ఉద్యోగులందరికీ తగు భద్రత కల్పించాలని అలాగే మృతుని కుటుంబానికి ఇతర సౌకర్యాలతోపాటు రెండు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను వెంటనే చెల్లించాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

ప్రభుత్వ నియమనిబంధనలకు లోబడి తమ తమ విధులను నిర్వహించే సిబ్బందికి ఏ ఒక్క వ్యక్తిపైగాని సంస్థపైగాని ద్వేషమేది లేనందున ముప్పుండు తీవ్రవాదులు ఇలాంటి చర్యలకు పాల్పడడాన్ని వారు విజ్ఞప్తి చేశారు.

రామజన్మభూమిల్ రాజకీయాలొద్దు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 6:

పరస్పర చర్చల ద్వారా గాని లేక కోర్టు తీర్పు ద్వారా గాని మాత్రమే రామజన్మభూమి-బాబ్రీమసీదు సమస్యను పరిష్కరించాలని, మత రాజకీయాలను అందులో చొప్పించడం ప్రమాదకరమని విదేశాంగశాఖ మాజీ మంత్రి శ్రీ ఐ.కె.గుజ్రాల్ అన్నారు.

కొన్నిపార్టీలు ఈ సమస్యను మతపరమైనదిగా మార్చడంవల్ల అనేకమంది అమాయకులు బలైపోయారని ఇప్పటికైనా వారికి విజ్ఞత రావాలని నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు. దేశం ప్రస్తుతం లోపలా వెలుపలా అనేక ప్రమాదాలను ఎదుర్కొంటున్న తరుణంలో ప్రజలను విభజించే రాజకీయాలు దండరాదని పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో చేర్పాటువాదులు విచ్చలవిడుతున్నారని పాకిస్తాన్ టెర్రరిస్టులకు శిక్షణ ఇచ్చి కాశ్మీర్‌లోకి పంపిస్తున్నారని అన్నారు. గల్ఫ్‌లో సద్దాంహుసేన్ తీవ్ర ఆర్థిక సంక్షోభం వైపు నెట్టిందని ఇప్పటివరకు బిలియన్ డాలర్ల అదనపు భారం పడిందని చెప్పారు. గల్ఫ్ యుద్ధం జరిగితే పరిస్థితి ఊహించతరం కాదని అన్నారు. ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ ఇండో-శ్రీలంక ఒప్పందంలో విచ్ఛేదాల పరిష్కారానికి అనేక అవకాశాలున్నాయని అయితే శ్రీలంకలో రెండువర్గాలవారు సంపూర్ణ అపాధాన్ని ఎన్నుకోవడం విచారకరమని చెప్పారు. పాకిస్తాన్‌లో జరిగిన ఎన్నికలు, బంగ్లాదేశ్ పరిణామాలపట్ల కూడా ఆయన హర్షం వ్యక్తం చేశారు. మన దేశం చుట్టుపక్కల దేశాలు ప్రజాస్వామ్య వ్యవస్థను అనుసరిస్తే మనకున్న ఉద్రిక్తతలు త

దేవదాసుకనకాల అందిస్తున్న టీవీసీరియల్ రాజశేఖరచరిత్ర

తెలుగులో తొలినవల, కందుకూరి వీరేశలింగం రచించిన 'రాజశేఖరచరిత్ర'ను దూరదర్శన్ ఈనెల 17నుండి ప్రతి సోమవారం సాయంత్రం 7గంటలకు ప్రసారం చేయబోతోంది. దూరదర్శన్ నమర్పణలో చిత్రరంగంలో అనుభజ్ఞులైన దేవదాసుకన కాల ఈ సీరియల్‌కు దర్శకత్వం వహించి నిర్మించారు.

రమణమూర్తి, వరలక్ష్మి, రాజ్యవల్లి, వంకాయల, సాక్షిరంగారావు, పొట్టిప్రసాద్ వంటి సినిప్రముఖులతోపాటు గౌతంరాజు, ఐ.వి.ఎస్.రాజు, భాస్కరరెడ్డి, సాంబశివ రావు, లక్ష్మీదేవి, లలిత, అరుణ, రూప, అన్నపూర్ణ, ఉమ ఈ సీరియల్‌లో ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సీరియల్‌కు స్క్రీన్‌ప్లే సంభాషణలు:సి.ఎస్.రావు, ఫోటో గ్రఫీ: ఆర్.కె.వర్మ, సంగీతం:పాలగుమ్మి విశ్వనాథం, కూర్పు-నిర్మాణ నిర్వహణ-అసోసియేట్ డైరెక్షన్: రమణారెడ్డి, మేకప్:రాజారాం, కాస్ట్యూమ్స్:ఇ.వి.ఎస్., కళ: శ్రీమతి లక్ష్మీదేవి కనకాల, యూనిట్:శ్రీలక్ష్మీ అవుట్‌డోర్ యూనిట్, 7ఛానెల్, అసోసియేట్స్: ఇ.ఎల్.నరసింహారావు, కె.వి.కె.మూర్తి, నిర్మాత-దర్శకత్వం:దేవదాసు కనకాల.

ఈ సీరియల్ డా.సి.నారాయణరెడ్డి వ్యాఖ్యానంతో ప్రసారమవుతుంది. ఎల్.-బాబురావు

భావి ఉపాధ్యాయులకు భలేమంచి పరీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 6:

'ఆంధ్రరాష్ట్రం' ఏర్పడిన రోజు 1953 అక్టోబర్ 1వ తేది అనుకుంటే మనం పప్పులో కాలువేసినట్లే! బి.ఇడి ప్రవేశపరీక్షను నిర్వహించిన ఉన్నత విద్యా శాఖ 'మేధావులు' ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది 1963 అక్టోబర్ 2న కాని, 1953 నవంబర్ 3నగాని, 1963 అక్టోబర్ 4వ తేదీగాని, 1953 అక్టోబర్ 2వ తేదీగాని అడుగుపుంటుందని అభిప్రాయపడుతున్నారు. అలాగే మొదటి పంచవర్షప్రణాళికను ప్రారంభించింది 1951లో మాత్రంతాడని వారు అనుకుంటున్నారు.

1990-91 సంవత్సరానికిగాను నిర్వహించిన బి.ఇడి ప్రవేశపరీక్ష ప్రశ్నాపత్రంలో వారు సదరు అడుగుల్యమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు: నిజానికి ఈ పరీక్షాపత్రంలో తప్పులెంచడంకన్నా గొంగట్లో వెంట్రుకలేరడమే బెటర్!

ఈ ప్రశ్నాపత్రంలోని సోషల్ సైన్సెస్ విభాగంలో 71వ ప్రశ్నగా 'ఆంధ్ర రాష్ట్రం' ఏర్పడిన లోకేదని ప్రశ్నించారు. క్రింద ఇచ్చిన నాలుగు సమాధానాల్లోనూ సరైనదేదీలేకపోవడం ఆశ్చర్యకరం! అలాగే 133వ ప్రశ్నల్లో మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైన సంవత్సరాన్ని గుర్తించమని అడిగారు. అయితే సమాధానాల్లో 'షరా మామూలు'గానే సరైన జవాబులేదు!

ఇంతటితో ఆగక 'జనరల్ నాలెడ్జ్' విభాగంలోని 27 ప్రశ్నల్లో కొన్ని పేర్లు ఇచ్చి ఈ క్రింది వానిలో ప్రపంచంలోని ఏడు అద్భుతాల్లో కానిదేదని మనకు పరీక్షపెట్టారు.

"రోడ్స్ నగరపు ఓడరేవు ముందున్న పెద్ద విగ్రహం, బేబిలాన్ నవ్వులతోట (బాబిలోన్ అని మనమే అర్థం చేసుకోవాలి) తాజ్‌మహల్, రంజన్ పిరమిడ్‌లు" సమాధానాలుగా ఇచ్చడం ఆదేశం. అయితే ఈ సమాధానాల్లో ప్రపంచ అద్భుతాల్లో గణించబడని రెండు కనిపిస్తున్నాయి. ఒకటి తాజ్‌మహల్ కాగా రెండు 'బేబిలాన్' నవ్వులతోట (బహుశా ఇది బ్రేలాడే తోట కావచ్చు). ఈరెండు సమాధానాల్లో బాబిలోన్ హాంగింగ్ గార్డన్స్ ప్రపంచ ఏడు అద్భుతాల్లోకి వస్తుంది. నవ్వులతోటే అనుకుందామా అంటే 'తాజ్‌మహల్' కూడా అద్భుతాలలోపలోకి రాబడుతదా!

ఈ లెక్కన 27 ప్రశ్నకు సమాధానంగా మనం తెల్లమొగమే పెయాల్సి వుంటుంది.

సోషల్ సైన్సెస్ విభాగంలోని 52వ ప్రశ్న 'హిమాలయ నదులు దీనికొరకు అధిక శక్తిమును సమకూర్చును' అని వుండి క్రింద నాలుగు సమాధానాలు కూడా వున్నాయి. అయితే మూడవ సమాధానం ఇంగ్లీష్ వర్షన్ 'థర్మల్ పవర్' అని వుండి దాని క్రిందే అనువాదంగా 'హైడ్రో విద్యుత్ శక్తి' అని ఇచ్చారు. అలాగే రెండవ సమాధానంలో 'హైడ్రో ఎలక్ట్రిక్ పవర్' అని వుండి దానిక్రింద తిరిగి 'హైడ్రో విద్యుత్ శక్తి' అని ప్రచురితమైంది.

ఇక్కడ ఫూర్తిగా ఇంగ్లీషులోని విద్యార్థి కేవలం తెలుగు వర్షన్‌పైనే ఆధారపడే విద్యార్థి ఆ ప్రశ్నకు సమాధానమేమంటే 'థర్మల్ పవర్' 'క్రింద వున్న' 'హైడ్రో విద్యుత్ శక్తి' అన్న జవాబునే గుర్తిస్తే దానికి బాధ్యులెవరు!? నిజానికి ఈ ప్రశ్నకు హైడ్రో విద్యుత్ శక్తి అన్నదే సరైన సమాధానం. కాని అదే మూడవ సమాధానాన్ని గుర్తిస్తే నష్టపోయేది కేవలం విద్యార్థి మాత్రమే!

102వ ప్రశ్నలో పారిశ్రామిక విప్లవం మొదటగా ఇచట జరిగింది అని ఇచ్చి క్రింద ఇంగ్లీషువర్షన్‌లో ప్రచురించిన జవాబుల్లో సరైన సమాధానమేలేదు. పైగా ఇక్కడ 'ఇంగ్లాండ్' అని కేవలం తెలుగు లిపిలోనే ప్రచురించారు.

ఇక్కడ తెలుగే రానివాడికి మాత్రం సమాధానాన్ని గుర్తించడం అసాధ్యం! పైగా 'ఇంగ్లాండ్' అని తెలుగు లిపిలో వున్నదోట పై 'ది టర్క్స్' అని ఇంగ్లీషులో ప్రచురించారు. అంటే 'టర్క్స్' అంటే 'ఇంగ్లాండ్' అని కాబోలు సదరు 'మేధావుల' భావన!

125వ ప్రశ్నగా ఇచ్చిన 'భారత రాష్ట్రపతి' ఎవరికి సంబంధించిన ప్రశ్నలో సరైన సమాధానం పేరుకు మాత్రమే కార్యనిర్వహణాధికారి అన్న జవాబు రెండవదిగా దానిపైన 'నామినల్ ఎగ్జిక్యూటివ్' అని ఇంగ్లీషులో ప్రచురించారు. తిరిగి నాల్గవ సమాధానంగా ఇదే 'నామినల్ ఎగ్జిక్యూటివ్' అని తిరిగి ప్రచురించడం జరిగింది. ఈ నాలుగవ జవాబుక్రింద మాత్రం తెలుగులో వక్రంగా 'తాత్కాలిక కార్యనిర్వహణాధికారి' అని వ్రాశారు. అయితే ఈ ఇచ్చిన నామినల్ ఎగ్జిక్యూటివ్ అన్న ఇంగ్లీషు వర్షన్ వారి అనువాద పాండిత్యాన్ని ఎరుకపరుస్తుంది. ఈ సమాధానానికి సంబంధించి తెలుగురాని విద్యార్థి ఇర్మతాలి తన దృష్టిలో నిజానికి సరైనదే అయినా నాల్గవ సమాధానాన్ని గుర్తిస్తే ఒక మార్కుకు నీళ్ళాదులుకోవాల్సిందే!

ఇప్పటివరకూ ఉటంకించిన ఆరు ప్రశ్నలకు సరైన సమాధానాలుగా వేటిని గుర్తించాలో బి.ఇడి ఎంట్రన్స్ నిర్వహించిన పెద్దలే సెలవియ్యాలి.

'ప్రశ్నాపత్రం' తయారయిన తరువాత ఒక నిపుణులసంఘం దానిని పరిశీలించి నిగ్గుతేల్చి వివరకు నిర్ణయిస్తుంది. అయితే ఈ ప్రశ్నాపత్రాన్ని తయారుచేసిన విధానం ఎలాంటి దోషాని ప్రశ్నలో తప్పులతడకలుగా ఉండడమే గాకుండా 'పేపర్'సిండా అద్భుత ప్రశ్నలే! ఇంత లోపభూయిష్టంగా వున్న ప్రశ్నాపత్రాన్ని ఎలా నిర్లక్ష్యంచాలో నిపుణులసంఘం పెద్దలే చెప్పాలి.

ఒక్కో విద్యార్థి సగటుమీద 'అప్లికేషన్‌ఫారం'కోసం 10 రూపాయలు, దరఖాస్తు చేసుకోవడానికై మరో 60 రూపాయలు ముక్కు పిండి మరీ వసూలు చేశారు.

ఇంత డబ్బూ యేడువుతున్నట్లు!? కనీసం ప్రశ్నాపత్రాన్నైనా సరిగ్గా ముద్రించలేని పరిస్థితులు వున్నాయంటే దాని కంటే అజ్ఞాభరితమైన సంగతి మరొకటుండదు!

మెరిట్ కార్డు వచ్చిన తరువాత దరఖాస్తు చేసుకోవడానికి తిరిగి మరో 30 రూపాయలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చు చేసుకుని తప్పుల తడకగా వున్న ప్రశ్నాపత్రాలను 'సింపే' కేవలం విద్యార్థులు-తమ 'అదృష్టం'పై ఆధారపడుతున్నారు.

బి.ఇడి ప్రవేశపరీక్ష నిర్వహణలో గత సంవత్సరం కూడా లెక్కలేనన్ని అవకతవకలు జరిగాయి. అప్పట్లో మొదట ఒక జాబితా విడుదల చేసి అందులోని అవకతవకలపై విద్యార్థులు పెద్దఎత్తున గొడవ చేయగానే దాన్ని తొలగించి మరో 'లిస్ట్' తయారు చేయడం జరిగింది. ఈ గొడవలమధ్య 'ఆకడమిక్ ఇయర్' ఆలస్యమై అంతా అస్తవ్యస్తంగా తయారయింది. బి.ఇడి ప్రవేశపరీక్ష నిర్వహణలో అవకతవకలు పరిపాటిగా మారాయని. 'ఉస్మానియా యూనివర్సిటీ'లో తమ కార్యాలయం వుంటే చిటికీ మాటికీ విద్యార్థులు గుంపులుగా వచ్చి తమను నిలదీస్తున్నారనే అధికారుల ఆందోళనతో అధికారులు గత సంవత్సరం నుంచి తమ కార్యాలయాన్ని కోఠిలోని 'ప్రభుత్వ వర్తక కాలేజీ'కి మార్చుకోవడం జరిగిందని వీసెల్ స్కాలర్ శ్రీ బి.వెంకటేశ్వర్‌రెడ్డి వివరించారు.

ఈమధ్యకాలంలో ఎప్పుడో ఆగస్టు నెలలోనే పూర్తికావలసిన అడ్మిషన్లు 'డిసెంబర్' నెలలో కూడా కొనసాగుతూనే వున్నాయని ఇది విద్యార్థుల పిలుపైన కాలంతో, వారి బ్రతుకులతో ఆటలాడుకోవడమేనని పలువురు విద్యార్థులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. 1990-91 బి.ఇడి ఎంట్రన్స్ ప్రశ్నాపత్రం ఖమ్మం, కరీంనగర్ పట్టణాల్లో 'అవుట్' అయిందని కూడా విద్యార్థులు ఆరోపించారు.

ప్రశ్నాపత్రంలో ఆరు ప్రశ్నలు తప్పులుగా ముద్రించారని. దీనివల్ల పేలవ ర్యాంకులు తల్లకిందులయ్యాయని ఈ దృష్ట్యా ప్రవేశపరీక్ష నిర్వహణాధికారులు సంతృప్తికరమైన వివరణ ఇవ్వాలని పలువురు విద్యార్థులు కోరుతున్నారు.

భావిపౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయవృత్తి విద్యాభ్యాసానికై అభ్యర్థులను ఎంపిక చేసుకునే తీరే ఇలా వుంటే ఇది మన ఉన్నత విద్యాసంస్థలు, అధికారుల అనుభవజ్ఞ కార్యనిర్వహణకు నిదర్శనంకాదా!? ఇకనైనా ఈ పరిస్థితి మారేనా!!

బి.ఇడి ఎంట్రన్స్ బాగోతాలు

లఘు పరిశ్రమలకు ఆశాకిరణం ఎ.పి.ఐ.ఐ.సి

(7వ పేజీ తరువాయి)

స్థాయిలు ఎలువలో 18 శాతం రాయితీ ఉంటుంది. భూమిని పొందిన సంవత్సరంలోగా ఉత్పత్తిని ప్రారంభిస్తే 10 శాతం రాయితీ ఇస్తామని చైర్మన్ శ్రీ పురుషోత్తమరావు తెలిపారు.

ఎపిఐఐసి అభివృద్ధి పరుస్తున్న గ్రోత్ సెంటర్ల గురించి వివరిస్తూ, "కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా 60 గ్రోత్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మన రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలోని వేంసూరు, అనంతపురం జిల్లాలోని హిందూపూర్, విజయనగరం జిల్లాలోని బొబ్బిలి, శ్రీకాళం జిల్లాలోని ఒంగోలులను గ్రోత్ సెంటర్లు అభివృద్ధి అవుతాయి, ఇందుకుగాను కార్పొరేషన్ ఇప్పటికే భూమిని సేకరించడం ప్రారంభించింది. ఒకటుంది, మరొకటి లేదు అని లేకుండా ఈ గ్రోత్ సెంటర్లలో అన్ని సౌకర్యాలు ఉంటాయి. ఒక్కొక్క ప్రాజెక్టు విలువ 30 కోట్ల రూపాయలు" అని ఆయన చెప్పారు.

ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ల పరివర ప్రాంతాలలో నివసించే ప్రజలకు పరిశ్రమలు వదిలే కలుష్యాలవల్ల జీవించడమే పెద్దసమస్యగా ఉందికదా! ఈ వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించగా కార్పొరేషన్ 'కామన్ ఎఫ్లూయంట్ ట్రీట్ ప్లాంట్'లను ఏర్పాటు చేస్తోంది అని ఆయన చెప్పారు. ఇందుకుగాను ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో కలసి ప్రాజెక్టు త్వరగా పూర్తయ్యేలా చేస్తున్నాము. జీడిమెట్ల ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియాలో ఏర్పాటు చేసిన ప్లాంట్ 1989 ఏప్రిల్ నుండి పనిచేస్తోంది. ఇంకా రసాయనికా పరిశ్రమలు ఎక్కువగా వున్న సనాన్‌చెరులో వివిధ పరిశ్రమలవారు కలిసి "ఎన్విరోటెక్" అనే లిమిటెడ్ కంపెనీ పెట్టుకున్నారు. పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు కాలుష్యం కలిగించకుండా చేసే ప్లాంట్ ఒక సంవత్సరంలో పని ప్రారంభించవచ్చు. "ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ 1973లో ఏర్పాటయింది. 15 ఏళ్ల క్రింద పరిశ్రమలను స్థాపించడంపైనే దృష్టి కేంద్రీకృతమై వుండేది. అప్పుడు ఈ ప్రాంతాలలో జనవాసంలేదు. కాబట్టి వాతావరణ కాలుష్యం సమస్య కాలేదు. పరిశ్రమలకు ప్రోత్సాహమివ్వాలని ఎక్కువగా అనుమతి ఇవ్వడం జరిగింది. అయితే జనాభా విపరీతంగా పెరగడంవల్ల వాతావరణ కాలుష్య సమస్య అయింది. అయినా ఇప్పుడు పరిశ్రమలు వదిలే వ్యర్థ పదార్థాల కొరకు కార్పొరేషన్ భూమిని నామమాత్రపు అద్దెకు ఇస్తోంది. వివిధ ఆర్థిక సంస్థలను సంప్రదిస్తోంది. అలాగే హైదరాబాద్ చుట్టు ప్రక్కలనున్న పటాన్‌చెరు, పాశమైలారం, మల్లాపూర్, విజయవాడలలోకూడా ఇటువంటి ప్లాంట్ అభివృద్ధి చేసింది. 3,400 ఫ్యాక్టరీ షెడ్లను కట్టించింది. సాంఘిక నదుపాయాలు క్రింద 4,503 ఇళ్లను కట్టింది. పారిశ్రామిక కార్మికులకు ఇచ్చింది. కార్పొరేషన్ ఇప్పటి వరకు 217 ఇండస్ట్రియల్ ఎస్టేట్లను అభివృద్ధి పరచింది. వాటిలో 23 మినీ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లు, ఇనికాక రామచంద్రాపురంలోని టిహెచ్ఐఎల్, కుషాయిగూడాలోని ఐసిఎల్, విశాఖపట్నంలోని హెచ్‌పిఎలకు అనుబంధంగా ఉండే పరిశ్రమలకు అనుబంధ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లను ఏర్పాటు చేసింది. వరంగల్ జిల్లాలోని వడ్డెపల్లిలో ప్రింటింగ్ ఇంక్, కెమికల్స్ సముదాయానికి, జనగామలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఏజెన్సీ (డిఆర్‌డిఎ) ప్రతిపాదన ఆమోదిస్తూ సీల్కుదారం ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు కావలసిన సన్నాహాలు జరుగుతున్నాయి. అలాగే సుడికొండ సమీపంలోని రాంపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను భారీస్థాయిలో నిర్మిస్తున్నాం.



పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసిన ఇండస్ట్రియల్ ఎస్టేట్.

కన్నయ్యలాల్ అరెస్టుకు ఖండన

హైదరాబాద్, డిశంబరు 6:

చార్మినార్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. కన్నయ్యలాల్ ని బుధవారం ఉదయం పోలీసులు అరెస్టుచేయడాన్ని మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్.పాండురంగారావు ఒక ప్రకటనలో ఖండించారు. 13 సంవత్సరాలుగా పార్టీకి సేవచేస్తున్న కన్నయ్యలాల్ ని అరెస్టుచేయడం అన్యాయమని ఆయన అన్నారు.

కరసేవ సందర్భంగా ముందు జాగ్రత్తగా అరెస్టు చేశామని పోలీసులు పేర్కొంటున్నారనీ, అయితే కన్నయ్యలాల్‌మీద ఒక్క కేసు కూడా లేదని శ్రీ పాండురంగారావు తెలిపారు. శాంతి సామరస్యాలకోసం కృషిచేసే వారిపై పోలీసులు వేధింపుచర్యలు జరిపితే తీవ్ర పరిణామాల్ని ఎదుర్కోవలసి వస్తుందని శ్రీ పాండురంగారావు తమ ప్రకటనలో హెచ్చరించారు.

అశనిపాతానికి 8 మంది బలి

అహమ్మదాబాద్, డిశంబరు 6:

అహమ్మదాబాద్ జిల్లా ఖేద గ్రామంలో మంగళవారం రాత్రి పిడుగుపడి ఒక మహిళతోసహా 8 మంది మరణించారు. అయితే పోలీసులు మాత్రం ముగ్గురే పోయినట్లు ధృవీకరించారు.

మంగళవారం కురిసిన అకాలవర్షాలు గుజరాత్‌లో సౌరాష్ట్ర తదితర ప్రాంతాలను అల్లకల్లోలం చేశాయి.

అంబేద్కర్ 34వ వర్ధంతి

పాండిచ్చేరి, డిసెంబర్ 6:

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 34వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ డి.రామచంద్రన్, ఆయన మంత్రి వర్గ సభ్యులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

మందకొడిగా సాగుతున్న మారుమూలప్రాంతాల అభివృద్ధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 6:

రాష్ట్రంలో నక్సలైట్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న తెలంగాణా ప్రాంతాల్లో ముఖ్యంగా యువతని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చేపట్టిన మారుమూల ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం సరియైన నిధులు లేక మందకోడిగా సాగుతున్నది. మెదక్ జిల్లాలో ఇటీవల పర్యటించిన పిలే ఖరులు ఆయా గ్రామాల్లో సాగుతున్న ప్రజోపయోగ కార్యక్రమాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమాల కోసం మొదటి విడతగా ప్రభుత్వంమెదక్ జిల్లాకుఒక కోటి రూపాయలను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ శ్రీమతి లతా కృష్ణారావు తెలిపారు. మరో విడతగా ఇంకో కోటి రూపాయలు వస్తాయని ఆమె తెలిపారు.ఈ నిధుల ద్వారా 58 రోడ్డు నిర్మాణాలు 65.050 లక్షలతో చేపట్టామనీ, 29.200 లక్షలతో 61 మంచినీటి పథకాలను చేపట్టామనీ శ్రీమతి లతా కృష్ణారావు తెలిపారు. 13.537 లక్షలతో 25 చిన్న తరహా నీటిపారుదల పథకాలనూ, 8 లక్షలతో 13 పాఠశాల భవనాలనూ, 20 లక్షలతో 35 విద్యుత్ పనులనూ చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఇంత వరకూ 90.876 లక్షలను వివిధ కార్యక్రమాల క్రింద ఖర్చు పెట్టినట్లు శ్రీమతి లతా కృష్ణారావు తెలిపారు.

జిల్లాలో నక్సలైట్ల కార్యక్రమాలు తగ్గుముఖం పట్టాయనీ, లొంగిపోయిన తీవ్రవాదులకు తగిన జీవనోపాధిని కల్పిస్తున్నామనీ, ప్రజాకోర్టులూ, వివిధ గ్రూపుల మధ్య పరస్పర కాల్పులూ తగ్గాయనీ, ఈ ఏడు సారా దుకాణాల వేలం ద్వారా ప్రభుత్వానికి 11 శాతం రెవెన్యూ లభించిందనీ ఆమె తెలిపారు.బీడీ,ఆకు ధరను కూడా పెంచడంవల్ల ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని ఆమె అన్నారు.

ఇందుప్రియాల

మెదక్‌జిల్లా దౌల్తాబాద్ మండలంలోని ఇందు ప్రియాల్ గ్రామం[illegible] మారుమూల ప్రాంతాల అభివృద్ధి పథకం క్రింద ఈ గ్రామం నుండి మండల కేంద్రమయిన దౌల్తాబాద్‌కి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ రోడ్డు నిర్మించక ముందు దౌల్తాబాద్ వెళ్ళాలంటే చుట్టు తిరిగి 45 కి.మీ దూరం వెళ్ళాల్సివచ్చేదనీ, ఈ రోడ్డువల్ల దౌల్తాబాద్ కేవలం 10 కి.మీ దూరమే అవుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణానికి 2 లక్షలు ఖర్చు అయిందని అధికారులు తెలిపారు.

దొమ్మాట నియోజకవర్గంలోని ఈ గ్రామంలో 4 వేల జనాభా ఉంటుంది. ఆరోగ్య కేంద్రంలేనందున గ్రామస్తులు గజ్వేల్ వెళ్ళాల్సి వస్తుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో మే నెల 1వ తేది నుండి 37 ఎకరాల మిగులు భూమి, 60 ఎకరాల బంజరు భూమి పంచారని అధికారులు తెలిపారు. పశువుల ఆస్పత్రి లేనందున గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు నష్టాలకూ గురౌతున్నట్లు తెలిసింది.

మర్పడ్గ

మెదక్‌జిల్లా కొండపాక మండలంలో గల మర్పడ్గగ్రామంలో ఎస్.సి. కార్పొరేషన్ వారు జవహర్ రోజ్‌గార్ యోజనలో భాగంగా సహాయక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ గ్రామంలో 140ఎకరాలని 86 మంది ఎస్.సి.లకు పంచారు. పండ్లతోటల పెంపకానికిగానూ 21 బావులు త్రవ్వడానికి ఎస్.సి. కార్పొరేషన్ మంజూరు చేసింది. వాటిలో 9 బావులు ప్రారంభమైనాయి. మొత్తం దొమ్మాట నియోజకవర్గంలో 857 ఎకరాల మిగులుభూమినీ, 850 ఎకరాల ప్రభుత్వభూమినీ పంచినట్లు శాసనసభ్యుడు శ్రీ ముత్యం రెడ్డి తెలిపారు.

నక్సలైట్లవల్ల తెలంగాణా గ్రామీణ యువత ఆకర్షింపబడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలని చేపట్టినప్పటికీ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిధుల కొరతవల్ల అనుకున్న లక్ష్యాలను సాధించలేక పోతున్నారని చెప్పవచ్చు. 'మాజిల్లా చాలా ప్రశాంతంగా ఉంది' అంటూ మెదక్‌జిల్లా కలెక్టర్ చెప్పిన నాలుగురోజుల క్రితమే నక్సలైట్లకూ, పోలీసులకు కాల్పులు జరిగాయి. మెదక్‌జిల్లాలో కట్టుదిట్ట తగ్గించడంలో నక్సలైట్లు ఘనవిజయం సాధించారు. కానీదీనివల్ల సత్వరితాలకు, బదులు, ప్రజలు కట్లు ఎక్కువతాగటం జరుగుతున్నది. జిల్లాలోని అనేక గ్రామాలు నక్సల్స్‌పట్టులోనే ఉన్నాయి. ఏడో మండలానికి 2 లక్షల చొప్పున మంజూరు చేసి, కొన్ని చిన్న చిన్న సమాయాలు చేసినంతమాత్రాన గ్రామీణ యువత నక్సల్స్ ఆకర్షణ నుండి బైటపడతారనుకోవడం మూర్ఖత్వం పైగా నక్సల్స్‌ను ఎదుర్కోలేని, అరికట్టలేని పోలీసు అధికారులు (ఎన్.పి.) విలేఖరులపై నుండిపడటం అనమంజసం.

భారత-సోవియట్ ప్రచురణ 'క్వెస్ట్'

మద్రాసు, డిశంబరు 6:

1991 జనవరి నుండి చందమామ ప్రచురణల వారిచే 'జూనియర్ క్వెస్ట్' ప్రచురింపబడుతుంది. ప్రస్తుతం సోవియట్ సమాచారశాఖవారు ప్రకటిస్తున్న 'స్పుత్నిక్ జూనియర్' యీ క్రొత్త పత్రికలో విలీనమవుతుంది. భారతీయ బాలలకు చక్కని వినోద, విజ్ఞానాలనందించగల యీ పత్రిక ఇంగ్లీషుభాషలో ప్రపంచంగల సోవియట్ బాలలకు కూడా ఉపయోగకరంగా ఉండేరీతిలో తీర్చిదిద్దబడుతుంది. ఈ సంయుక్త ప్రచురణకు సంబంధించిన ఒప్పందంపై నిన్న యిక్కడ సోవియట్ నొవోస్తి సమాచార ఏజెన్సీ తరపున శ్రీ మెర్కులోవ్, చందమామ ప్రచురణల తరపున శ్రీ బి.వెంకట్రామరెడ్డి సంతకాలు చేశారు. ప్రారంభంలో 'జూనియర్ క్వెస్ట్' 10,000 కాపీలతో ప్రచురణనారంభిస్తుంది.

విదేశీ పాఠకులకుద్దేశించిన 'జూనియర్ క్వెస్ట్' తాలి సంచికను తమిళనాడు రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం.ఎం.రాజేంద్రన్ విడుదలచేశారు. 'నానాటి బలవత్తరమవుతున్న భారత-సోవియట్ మైత్రిబంధాలను యీ ప్రచురణ మరింత పటుతరంగావించగలద'న్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. సోవియట్ ప్రజల జ్ఞానతృష్ణ ప్రశంసార్హమని ఆయన ఉగ్గడించారు.

ఈ సందర్భంగా నొవోస్తి సమాచార సంస్థకు చెందిన శ్రీ సిస్సేవ్ ప్రసంగిస్తూతాము సంయుక్తరంగంలో హిందీలో ప్రచురిస్తున్న 'హామారి గోష్ఠి, రష్యన్ భాషలో ప్రచురిస్తున్న 'దిమోలాగ్' 6లక్షలకు పైగా కాపీలు అమ్ముడవుతున్నాయని తెలిపారు.

సుప్రసిద్ధ భారత, సోవియట్ రచయితల, చిత్రకారుల సహకారంతో 'జూనియర్ క్వెస్ట్' మన రెండుదేశాల బాలల విజ్ఞాన, వినోదాల అభివృద్ధికి దోహదపడగలదని సిస్సేవ్ అన్నారు. అంతర్జాతీయ సదవగాహనాభివృద్ధికి కూడా యీ పత్రిక తోడ్పడగలదన్న ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు. ఈ పత్రిక భారత- సోవియట్ బాలబాలికలను మరింత సన్నిహితమొనర్చగలదని మద్రాసులోని సోవియట్ కాన్సుల్-జనరల్ శ్రీ వి.ఎల్.సాకలోవ్ చెప్పారు. 'జూనియర్ క్వెస్ట్' మేనేజింగ్ ఎడిటర్ శ్రీ బి.విశ్వనాథరెడ్డి అతిథులకు స్వాగతం పలికారు. రెండేళ్ల తర్వాత యీ పత్రిక రష్యన్ భాషలో ప్రచురించబడగలదని ఆయన చెప్పారు. 'పంచతంత్ర'కథను కామిక్స్‌రూపంలో త్వరలో రష్యన్‌భాషలో ప్రచురిస్తామని కూడా ఆయన తెలిపారు. సోవియట్ సమాచారశాఖాధిపతి శ్రీ ఎన్.జి.దిచేవ్ వందనసమర్పణ చేశారు.

కనుమరుగవుతున్న తెలుగుదేశం

మహబూబ్‌నగర్, డిశంబరు 6: (నవవార్త) రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తరువాత జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో పెద్దఎత్తున నిరాశ నిస్పృహలు హోలు చేసుకున్నాయి. కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏతనం కావడంతో ఈ నిరాశ నిస్పృహలు మరింతగా బలపడ్డాయి.

రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్(ఐ) మండల వ్యవస్థ రద్దు చేసి తాలూకాలు ఏర్పాటు చేయాలని, గ్రామాధికార్ల వ్యవస్థ రద్దు, నక్సలైట్ల కార్యకలాపాలపై ఉదాసీన వైఖరి తదితర అంశాలపై ప్రజలలో వ్యక్తమవుతున్న నిరసన వెల్లువపై ప్రజా ఉద్యమాలు, ఆందోళనలు జరుపడంతో జిల్లా 'దేశం' పార్టీ ఘోరంగా విఫలమైంది.

జిల్లా వ్యాప్తంగా ప్రజలు తమ తమ రంగాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రధాన ప్రతిపక్షం నిర్వహించాల్సిన పాత్రను సైతం తెలుగుదేశం నాయకులు విస్మరించడం అత్యంత శోచనీయం. రైతుల రుణాల మాఫీ అంశంపై జిల్లాలో భారతీయ జనతాపార్టీ నిర్వహించిన్న ప్రజా రైతు ఉద్యమాలను కూడా తెలుగుదేశం నిర్వహించలేకపోయింది.

తీవ్రస్థాయిలోవున్న నిరుద్యోగసమస్యపై కాని, అడ్డు, అదుపులేకుండా పెచ్చరిలిడిగా ప్రభుత్వ కార్యాలయాలలో రాజ్యమేలుతున్న అవినీతి, అంచనగొడితనం, పైగాని ప్రజా ఉద్యమాలు చేపట్టాలన్న ఆలోచన స్థానిక నాయకులలో కొరవడింది.

• ప్రతినెలకు ఒకసారి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గం రంచనుగా సమావేశమైనప్పటికీ ఈ సమావేశాలలో ప్రజాసమస్యలు పరిష్కరించే తీర్మానాలేవీ చేయకపోవడంవల్ల ఆ సమావేశాలు జరుగుచున్నట్టే ఉండేవి కావు.

అశ్వత్థామ

జర్మనీ సీసలహాదారు రాజీనామా

బాన్, డిసెంబర్ 6:

జర్మనీ ఛాన్సలర్ హెల్మెట్‌కోల్‌కు విదేశాంగ విధానంలో ప్రముఖ సలహాదారుగా ఉన్న హార్స్ టెల్ట్‌స్చిక్ (50) తన పదవికి రాజీనామా చేశారు. ఆయన ఒక ప్రైవేటు సంస్థను నడిపేందుకు నిర్ణయించుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

ఆదివారం పార్లమెంట్ కోల్ రీ-ఎలక్షన్ తరువాత ఇద్దరు ఉన్నతస్థాయి మంత్రులు రాజీనామా చేశారు. సోమవారం ఎకనామిక్స్ మినిస్టర్ హెల్మెట్ హావ్‌మన్ రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలవ